ఆంధ్ర సచిత్ర వారపత్రిక



7-8-81
125 పైసలు


పత్తేదారుగారి గేదె!

ప్రపంచాన్ని ఉద్ధరించేద్దామని కంకణం కట్టుకుని పత్తేదారుగా వకాల్త్ పుచ్చుకుని రంగంలోకి దూకాడా నవయువ వీరకిశోరం. మరుక్షణం మరెక్కడోగాక అతని ఇంట్లోనే ఓ గేదె మాయమయింది! ఆ 'ఛాలెంజీ'ని అతనెలా ఎదుర్కొన్నాడు?

'విపుల' ఆగస్టు సంచికలో శ్రీ గుంటక సాంబిరెడ్డి తెలుగు కథ నవ్విస్తూ, సస్పెన్స్‌లో ముంచి తేలుస్తూ చెపుతుంది ఈ ప్రశ్నకు జవాబు.

ఈ కథతో పాటు మరెన్నో ఇతర భాషల అపూర్వమైన కథలను, ఆకర్షణీయమైన చిత్రాలతో అందజేస్తుంది విపుల.

అదనంగా కార్టూన్లు, జోకులు,
విచిత్ర విశ్వ విశేషాలు ఎన్నెన్నో
ఆకర్షణల కూడలి 'విపుల'



విశ్వకథా విపంచి

విపుల

132 పేజీలు : రెండు రూపాయలే

ప్రతినెలా 1వ తేదీకి వెలువడే విశ్వకథా వేదిక విపుల

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938 1972]

శుక్రవారం : 7 8 '81
దుర్మతి నామ సం. శ్రావణ శు. సప్తమి
సంపుటము 74 సంచిక 47

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

పోస్ట్‌లో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడి ప్రతి వెల రు. 1-25 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

టెన్నిస్

3.7.81 సంచికలో ప్రచురించిన శ్రీ ఆలీ అక్బర్‌గారి వ్యాసం టెన్నిస్ వీరులకు మధుర స్వప్నం ఎంతో ఆసక్తిదాయకంగా ఉంది. సచిత్రంగ ప్రచురించి టెన్నిస్ ఆట గురించి పుట్టుపూర్వోత్తరాలు సవివరంగా అందించినారు. రచయిత చాలా శ్రమకోర్చి 1870 సం. నుంచి ఎన్నో విషయములు, ఫుట్టములు, సంగ్రహించి పాఠకులకు అందించారు.

పి. శ్రీనివాస్ [అనంతపురం]

ధర్మపథం

రాజ్యలక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన సంచికలో కథలు బాగున్నవి. ముఖ్యంగా తప్పొ ఒప్పొ కథ ఉద్యోగం దొరక్క అలమటించే వారికి, కాలక్షేపానికి ఉద్యోగం కావాలనేవారు వాళ్లకి అడ్డం తగులుతారనే నానుడి, చాలా నచ్చింది. ధర్మపథంలో మూడు సంఖ్య యొక్క విశిష్టతను గూర్చి చాలా చక్కగా వివరించారు. ఈ పత్రికలో మంచి కథలు ప్రచురించిన మీకు, రచయితలకి నా ధన్యవాదాలు. రాగజ్వాల చాలా సాఫీగా సాగుతున్నది. ఇంటరెస్ట్‌గా వుంది.

కె. సోమశేఖర్ [అనంతపురం].

లోకం పోకడ

కల్పనాఅయ్యర్ ముఖచిత్రంతో వెలువడిన మీ [మా] పత్రిక ఆకర్షణీయంగా ఉంది. "పెను భూతం" కథ బాగానే వుంది. రచయిత నేటి డాక్టర్ల నిర్లక్ష్య వైఖరిని కథలో బాగా వివరించారు. మాస్టర్ పీస్ ఏమిటంటే "లోకం పోకడ" "ఉమెన్" గారికి నా ధన్యవాదాలు.

చెళ్లపిళ్ల గౌరీశంకర్, [అనకాపల్లి]

సీరియల్

మీ (మా) అభిమాన పత్రిక "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"లో "నర్సింగ్‌హోం" దేవుడు చూస్తూనే వున్నాడు" సీరియల్స్ ఎంతో బాగున్నాయి. రచయితలకు నా ధన్యవాదనలు.

వైదా శ్రీనివాస్ [శ్రీకాకుళం]


* * *

"నర్సింగ్‌హోమ్" సీరియల్ ఆదిలోనే మమ్మల్ని ఆకట్టుకుంది. ఇంకా ముందు ముందు ఆంధ్రపత్రికని మూడు ముళ్లు వేసి కట్టుకుంటాం. తద్వార పత్రికలోని విజ్ఞానాన్ని రాబట్టుకుంటాం.

ఎస్. శివానంద్ (బెల్లంపల్లి)

(65 వ పేజీ చూడండి)

లోకం పోకడ * ఉశిమెన్



ప్రేమ జబ్బు !

అన్ని రోగాలలోనూ ప్రేమ రోగం చాలా తీవ్ర రోగమనీ, యీ రోగానికి మందు లేనేలేదనీ రోగినిది దిగజార్చేస్తుందనీ విజ్ఞానులు అభిప్రాయ పడుతున్నారట. అలాగని ప్రేమలో పడనివారైనా ఆరోగ్యంగా వుంటారా అంటే వారికి శరీరరుగ్మత వుంటుందనీ, ఎన్నడూ ప్రేమ, లైంగిక కలయికల జోలికి పోనివారి ఆరోగ్యమే గాక వారిశరీరం కూడా పాంకంగా వుండదనీ ఆ విజ్ఞానులభిప్రాయబడ్డారట. లైంగిక కలయిక శరీర ఆరోగ్యానికి చాలా ముఖ్యమని న్యూయార్క్‌కు చెందిన డాక్టర్ కెంపర్ చెప్తూ రోజుకు మూడు సార్లన్నా కలిస్తే అదీ విపరీత అనర్థాలకు దారి తీస్తుందని అన్నారట. —ఏమిటో యీ గజిబిజి!

గురువుగారి కోపం !

అవేది జిల్లాకు చెందిన శవర్‌కుండ్ల అనే గ్రామంలో కబీర్‌పంత్ రాయ్ ప్రతాప్‌జీ మహరాజ అనే వో సన్యాసిగారివద్ద వున్నశిష్యులలో వసంత కుమార్ అనే అతను మంజుల అనే శిష్యురాలిని ప్రేమించాడుట. అలా ప్రేమించుకోడాలు ఆశ్రమ పద్ధతికి విరుద్ధమైనవనీ, కనుక వారిరువురూ వివాహం చేసుకోవలసినదనీ ఆదేశించారట. మొదట్లో ఒప్పుకున్న వసంతకుమార్ ఆనక ఎందుకో మంజులను చేస్కోనన్నాడట. దాంతో ప్రతాప్‌జి మహరాజాగారికి కోపం వచ్చి నువ్వు ఆమెను పెళ్లి చేసుకునే వరకు నేను ఆహారం ముట్టను అని నిరశన వ్రతం ఆరంభించారట. ఇది పోయినేడు జులై 10 వ తేదీన జరిగిందట. ఆయన మాట వసంత్‌కుమారు యీ నాటివరకు వినలేదట. ఆయన ఆహారం ముట్టి ఏడాది దాటిందట.— బాబ్రోయ్!!



పోలీసుని కరచిన పడతి !

పశ్చిమ వర్జీనియాకు చెందిన గ్లాడీ అనే ఆవిడ రిజిస్ట్రేషను కాలపరిమితి చెల్లిన కారును తోలుతుండటం చూసి విలియమ్స్ గెలినెరో అనే పోలీసు ఆమెను నిలేసి అడిగేసరికి గ్లాడి కోపంతో ఎగిరి గంతేసి అతని మీద పడి కొరికేసిందట. ఈ విషయం కోర్టులో న్యాయమూర్తి విచారించి అంత మాత్రానికి గ్లాడి పోలీసాయన మీదపడి యుద్ధేచ్చగా కొరకడం బాగులేదని, కనుక అయిదు వందల పౌనులు అపరాధం చెల్లించ వలెననీ అన్నారట.

అందాలు ఎర !

టోక్యోలో వో కాఫీ హోటలు సొంతదారిణిని పోలీసులు అరెస్టు చేశారట. అందులకు కారణమేమన ఆ హోటలులో పని చేసే ఆడవారు లోపల బట్టలు వేసుకోకుండా పల్చని చిన్ని చిన్ని గౌనులు వేసుకున్నారట. లాగూ, బాడీలు వేసుకోకుండా పుల్లిపారకూడా ముతకగా కనిపించేఅంతటి సన్నటి దుస్తులు ధరించారట ఆడ సప్లయరులు.

కారీ గ్రాంట్ రహస్య వివాహం !

డెబ్బయ్యయిదు ఏళ్ళ యువకుడు హాలీవుడ్ నటుడు కేరీ గ్రాంట్ వో ముప్పయ్యేళ్ళ పత్రికా విలేఖరిని రహస్యంగా వివాహం చేసుకున్నాడట. ఈతని కింత క్రితం అయిదు సార్లు పెళ్ళిఅయినదట. కారీగ్రాంట్ అయిదో భార్య బార్బరా హేరిస్‌కు ఆయన విడాకులివ్వనే లేదట.

దొంగచూపుల కర్మం ! ?

ఢిల్లీ విమానాశ్రయంలో విమానం దిగిన స్విట్జర్లాండ్ దేశ వనిత చోర్క్రహార్ మార్లి అనే ఆమె దొంగచూపులు చూడటం చూసిన ఎక్సయిజు అధికారులు ఆమెను సోదా చేసి ఏమీ దొరకలేదేమా అని విసుగుపోయి, మరింత సోదా చేసి కయ్యిబారి పోయారట. ఆ జాణ తన స్కర్ట్‌లో.. లోపలాగులో దాచిన వో కుటుంబ నియంత్రణ పరికరంలో 45 గ్రాముల గంజాయి దొరికిందట. — ఆహా ఏం తెలివేం తెలివి!

పాతబడని ప్రేమ !

చిలీదేశానికి సంబంధించిన 54 ఏళ్ళఆల్బినా అనే గర్భిణీ స్త్రీ తనకు పుట్టబోయేది 45 వ సంతానం అని ప్రకటించిందట. తన పంధొమ్మిదవ ఏట మొదటి పిల్ల పుట్టినట్లు, ఆమెకిపుడు 36 వ ఏడనీ, ఆ నాటి నుంచీ ప్రతీ పదినెలల నా తాను ఒకర్ని కంటున్నానని అన్నదటావిడ. అంతే గాక తాను ఏక పురుష వ్రతురాలిననీ తన భర్త 59 ఏళ్ళ గిరాడో ఆల్బినా తనను అధికంగా ప్రేమిస్తాడనీ, యీ నాటి తమ ప్రేమ 36 ఏళ్ళు పాతదికానే కాదనీ ఆమె అన్నదట.

అధికారి యింట్లో, బందిపోటు భార్య !


ఆగ్రా సెంట్రల్‌జైలు సూపరింటెండెంటు మిస్టర్ బెనీరాయ్ తన సొంతయింట్లోవోసరాయి ఆడదానితో అభ్యంతరమైన పోజులో వుండగా పోలీసులాయన్ని అరెస్టు చేశారట. ధనిరాయ్ అనే వో బందిపోటు దొంగ భార్యట. ఆ బందిపోటు వో పోలీసు కాల్పులో చనిపోయాడట. ఆనకా తని భార్యగా చెలామణి అవుతున్న యీమెను బెనీరాయ్ బెదిరించి లొంక్కుపోయాడట — వార్నీ!

నెక్ టై నిబట్టి గుర్తింపు !


ఇంగ్లండులో వేసెక్టమీ ఆపరేషను చేయించుకున్న మగవాడు తాము అంత పనీ చేయించుకున్నట్లు తెలీడానికి "వి" అనే యింగ్లీషు అక్షరం ఎంబ్రాయిడరీ చేసిన నెక్ టైలు కట్టుకుంటున్నారట. ఇది చూసిన సుందరిలు తాము ఇట్టుణ్ణే ఎన్నుకోడంలో అట్టే కష్టపడనక్కర్లేదనీ, వి అక్షరం టై గల వారివల్ల గర్భధారణ అపాయం వుండదనీ నిశ్చింతగా అట్టివారినే ఎన్నుకుంటున్నారట. ప్రపంచం చాలా ముందడుగు వేస్తోందండీ!

జనాభా పెరగటానికి అసలు కారణం !

జనాభాని అరికట్టాలంటే ఆడవారు పుట్టకూడదని, ఆడ పిల్లలు పుట్టకుండా చేస్తే ప్రపంచ జనాభా గబగబ తగ్గు ముఖం పడుతుందని ససెక్స్ విశ్వవిద్యాలయానికి చెందిన మైక్రో బయాలజీ ప్రొఫెసరు డాక్టర్ జాన్ పెస్టిగేట్ అన్నారట. సైన్సు సహాయంతోఆడ పిల్లలుపుట్టకుండా మగపిల్లలే పుట్టేటట్లు పిల్స్ కని పెట్ట వచ్చుననీ, ఆ పిల్స్ సహాయముతో వో రెండు దశాబ్దాలలో ప్రపంచంలో ఆడ పిల్లల పుట్టుకను అరికట్టవచ్చుననీ ఆయన అన్నారట.



FOR STRENGTH AND VIGOUR



Jeevantone Products,
17/1, Cambridge Road, Bangalore-560 008

అనారోగ్యులు అభాగ్యులు

మీకు విశాలమైన ఛాతి, దృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే 'జీవన్‌టోన్' ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ వాడినారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు! లేకుంటే... జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి 'జీవన్‌టోన్'. మీకు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.
కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలు చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు. స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద సీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరం లేదు. ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.) వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **20/-**) ★ సెల్‌బాయిల్ మరియు సెల్ఫో పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. **24-00** (ఉభయులకు) ★ స్కిన్ లిక్సు : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా వుంచును. వెల : రు. **20-00.** క్రిందిచోట్లయందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రిడియన్స్, ఎమ్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4—4—293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్, క్లాక్ టవర్ ఎదుట, విష్ణు మెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇఛ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : ఎ. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎన్. మూర్తి. పార్వతీపురం : ఏజెన్సీ మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలచెట్టు స్ట్రీట్. విజయనగరం : భట్నాల లింగప్రసాదరావ్ మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలం & కం., ఎ.వి. ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.వి. శాస్త్రి, సూర్యాబాగ్‌జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్‌సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కు రోడ్డు. అనకాపల్లి : కానుమంచి అప్పలరాజు. మదనపల్లె : హయగ్రీవ షాప్, 10/75 నెహ్రూస్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్‌సూర్య నివాస్— 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికింద్రాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. వరేక్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జామా మసీదు, శారదాస్టోర్స్, 3106 లక్ష్మణతిరోడ్డు. కావలి : డా. సర్వేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెస్సర్స్ సుగుణ ఆయుర్వేద ఆలయం. రేపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారిస్ట్రీట్, వోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : మునిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తిరిగొండ మెడికల్స్, 247—బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్‌కాలని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అనంతపురం : కో—ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిడ్., రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామ్ మెడికల్ స్టోర్స్, మెయిన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మెయిన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మెయిన్‌బజార్. ఆదోని : కమలాపుర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపుర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : నరేంద్రుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ పంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మెయిన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : కేడ వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మెయిన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందుపురం పోస్ట్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాప్టియన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజశెట్టి & సన్స్, మెయిన్ బజార్. సామిడి : ఎన్. సి. చిన్నప్పశెట్టి. కడప : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మునిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. ఆన్ని మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

అధికృత విక్రయందార్లు : మెస్సర్స్ : బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. కె. రవ రోడ్డు, బాలనగర్, హైదరాబాదు—37, ఫోన్ : 269490.

పై పేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రొడక్ట్స్, పోస్టుబాక్స్ నెం. 880, 17/1, కేంబ్రిడ్జి రోడ్డు, అలసూరు, బెంగుళూరు-*560 008*.

సీరియల్

నర్సింగ్‌హోం

శ్రీరంగం

(గత సంచిక తరువాయి)

డాక్టర్ విశ్వం అలారం పెట్టుకుని ఎనిమిది గంటలకు లేస్తాడు. అతని గదికి కిటికీలు మూసేసి, కర్టను వేస్తే అర్ధరాత్రిలా ఉంటుంది. అతను పడుకుంటే యింట్లో వాళ్ళు నిద్ర లేపరు. అతనికి నిద్ర ఎంత ముఖ్యమో, ఎంత అరుదో వాళ్ళకు తెలుసు సర్వసాధారణంగా అతను పేషంట్లు లేపకుండా ఆరుగంటలు పడుకుని ఎరుగడు పదిహేనేళ్ళనించి.

అతని గదిలో అలారం ఎనిమిది గంటలకు మ్రోగగానే కళ్ళు తెరచి, ప్రక్కమీదనించి లేచి కర్టెన్లు తొలగించి, గుమ్మంలోంచి బయటికి వస్తాడు. అప్పటికే కాలేజీకి వెళ్ళే పిల్లలు యిల్లు విడిచేందుకు తయారుగా ఉంటారు

విశ్వం భార్య అన్ని యింటి పనులూ సాధారణంగా ఆమే చేస్తూంటుంది. మీద పనులు చేసేందుకు వొక పనివాడు మాత్రం ఎప్పుడూ ఉంటాడు. రాత్రిళ్ళు అక్కడే పడుకుంటాడు కూడా.

విశ్వం భార్య ప్రొద్దున్న లేచినప్పటి నుండి తీరిక లేకుండా చాలా బిజీగా ఉంటుంది ప్రొద్దున్నే పిల్లలకు నీళ్ళు కాచటం, స్నానం చేసింతరువాత పిల్లలు వేసుకునే బట్టలు సిద్ధం చేయడం, వాళ్లను కాలేజీకి వెళ్ళే వేళకు టిఫిన్ తయార్‌గా వుంచడం యివన్ని విశ్వం లేచేలోపల పూర్తవుతాయి. అతను లేవగానే వెళుతున్నాం అంటూ చెప్పి వెళ్ళిపోతారు పిల్లలు.

విశ్వం ముఖం కడుక్కోగానే కాఫీ రెడీగా ఉంటుంది. అతను కాఫీ సిప్ చేస్తూ షేవ్ చేసుకుంటాడు. షేవ్ అవగానే బాత్‌రూంలో వేడినీళ్ళు సిద్ధం. అతను స్నానం చేసుకువచ్చి డ్రస్ వేసుకుంటాడు. రెండేళ్ళదాకా రోజూ మాట్ వేసేవాడు. తర్వాత అతనికి విసుగు అనిపించేదేమో యిప్పుడు ఎప్పుడూ ప్యాంటూ చొక్కామీదే కనిపిస్తాడు. డ్రస్సింగ్ పూర్తి అయి అతను గదిలోంచి బయటకి వచ్చేటప్పటికి టిఫిన్ రెడీగా వుంటుంది. అతని టిఫిన్ పిట్టలాగ కొంచెం– వొక్క యిడ్లీ, సగానికి తక్కువగా కాఫీ.

టిఫిన్ పూర్తి చేసేటప్పటికి తొమ్మిది. అతను లేచినప్పటినించీ టిఫిన్ తినేటప్పటికి కనీసం ఏ రెండు ఫోనుకాల్సయినా ఉంటాయి.

తర్వాత అతను నర్సింగ్‌హోంకు వెళ్ళిపోతాడు.

అతని భార్య అతని బట్టలు ఉతికి ఇస్త్రీ చేసి బీర్వాలో ఉంచుతుంది. అతనికి క్రిందటి రోజు ఏం బట్టలు వేసుకున్నాడో జ్ఞాపకం ఉండదు వేసుకున్న బట్టే తిరిగి తిరిగి వేసుకొనేస్తాడని, బట్టలు రెండు అరలలో ఉంచుతుంది. మీద అరలో అతను వేసుకోవలసిన బట్టలు జత జతగా ఉంచుతుంది క్రింద అరలో అతను విడిచిన బట్టల్ని ఉతికి ఉంచుతుంది. మీద అర బట్టలు అవగానే క్రింద అర బట్టలు మీద అరలో చేరుతాయి

ఈ పనులన్నీ వొంటిగంట అయ్యేదాకా చేస్తుంది తర్వాత పిల్లల గురించి భర్త గురించి వంట మొదలు పెడుతుంది.

విశ్వం భార్యతో నీకు ఎందుకు? బట్టలు ఉతకడం, ఇస్త్రీ చేయడం పనిమనిషినైనా పెట్టుకుందాం లేకపోతే డ్రైక్లీనర్స్‌కైనా వేద్దాం' అనేవాడు

ఆమె వొప్పుకొనేదికాదు పనికి యింటి నిండా మనుష్యుల్ని పెట్టుకుని చేయించుకుంటే తనకాలం గడిచేది ఎట్లా? కాలాన్ని చంపేందుకే వొకపని తర్వాత మరోపని కల్పించుకుంది

ఇదికాక ఇంట్లో వుండే ప్రతివస్తువూ శుభ్రంగా వారానికొకసారి దులిపి, విలుంటే కడగడం! యింట్లోని సామాను అంతా దులపాలంటే కనీసం రెండురోజులు అయినా అవుతుంది.

కారూ డ్రయివరూ అందుబాటులో ఉన్నా మార్కెట్టుకు కాలినడకనే వెళ్ళి యింటికి కావలసినవన్నీ కూలీవానితో మోయించుకు వస్తుంది. భర్త కారు యివ్వడనికాదు. అతను నర్సింగ్‌హోంలో కూర్చున్నప్పుడు – డ్రయివరూ కారు అలా బయట ఖాళీగా ఉంటాయి. పంపించండి అని మొదట చెప్పినా, లేకపోతే తర్వాత ఫోన్‌చేసినా కారు వస్తుంది భర్త వెంబడి ఉంటేతప్ప కారు ఎక్కదు తను.

విశ్వం ఎంబాసిడర్‌కారులో లేని ఎక్స్‌ట్రా ఫిటింగ్ అంటూలేదు. ఆ కారుకి మూడు వైపులా నల్లఅద్దాలు. డ్రయివర్ సీటుకి వెనకసీట్లకి మధ్య మరో అద్దం. మాట్లాడేది డ్రయివర్ వినొద్దు అనుకుంటే అద్దాన్ని ఎక్కిస్తే, ఎటువంటి రహస్యాలయినా మాట్లాడుకోవచ్చు. కారులో రెండు వైపులా చిన్న ఫ్యాన్స్, వెనుక సీటు వెనక రెండు స్టీరియో స్పీకర్సు, డ్రయివర్‌తో ఎక్కడేనా మధ్యలో కారు ఆపు అంటూ చెప్పక్కరలేదు. వొక బటన్ వొత్తితేచాలు డ్రయివర్ కారు ఆపుతాడు. డ్రయివర్ సీటుకి వెనుక సీటుకి మధ్య ఉన్న అద్దం ఎత్తినపుడు డ్రయివర్‌తో మాట్లాడా

జరిగినకథ – 3: డాక్టర్ రాజా ఎం. డి. లో గోల్డ్‌మెడల్ సంపాయించుకొంటాడు. ఇప్పుడు అతను తన కుటుంబాన్ని మోయవలసి వున్నది. రాజా, మంజుల ఇరువురూ ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకొంటారు. అతను ప్రాక్టీసు పెట్టి, కొంత ఆర్థికస్తోమత చిక్కిన తరువాత పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొంటారు. డా. విశ్వం సహాయంతో ప్రాక్టీస్ పెడతాడు రాజా. ఎం. బి. బి.యస్ పూర్తి కాకుండానే కొంతడబ్బు ఖర్చు పెట్టి ఆర్. ఎం. పి డిగ్రీ తీసుకొని డిస్పెన్సరీ తెరుస్తాడు డా. రాధాకృష్ణ. అతను తన భార్య సుగుణకు కూడా ఓ ఆర్. ఎం. పి డిగ్రీ సంపాయించి ఆమెను తన డిస్పెన్సరీలోనే లేడీడాక్టర్‌గా వేసుకొంటాడు.

అంటే యింటర్ కమ్ కారు టేప్ రికార్డర్‌కి దగ్గర దగ్గర యాభై టేప్‌లు అందులో హిందీ, తెలుగు పాటలు, శాస్త్రీయ సంగీతం రికార్డులు ఉన్నాయి.

విశ్వం మూడు నెలలు పనిచేస్తే పది రోజులు, ఊరువిడిచి దూరంగా కుటుంబంతో వెళ్ళి సరదాగా ఉండిరావాలనీ, యివన్నీ చేయించుకున్నాడు యీ ఫిట్టింగులు పెట్టి కపూర్ దాకా వెళ్ళేడు కాని తర్వాత వెళ్ళలేకపోయేడు ఊరునుంచి కదులుదామని అన్నీ సిద్ధం చేసుకుని బయలుదేరబోయే సమయానికి ఏదో ఎమర్జెన్సీ, అతన్ని కదలనీయకుండా చేసేది వచ్చినవాళ్ళు 'డాక్టరు గారూ! మీరు ఆపరేషన్ చేయకపోతే మావాడు బ్రతకడు' అంటూ కాళ్ళు పట్టుకునేవారు వాళ్ళని తోసేసి అతను ముందుకు కదలలేకపోయేవాడు

విశ్వం తనవృత్తి గురించి–"ఇంత సర్జరీ అంత కష్టపడే వృత్తి మరొకటిలేదు యిది చేసేవ్వాడికి యింక యోగిలా దేనిమీదా ధ్యాసే ఉండకూడదు. స్నేహితులతోనైనా, యింటివాళ్ళతో అయినా మనస్ఫూర్తిగా మూడు గంటలు సరదాగా గడపలేం ఎవర్నీ లంచ్‌కిగాని డిన్నర్‌గాని పిలవలేం పిలిచినా నమ్మకమే ఉండదు వాళ్ళతో కాలం గడపగలమని చాలామంది బ్రతుకు అయిపోతుంది డబ్బు వస్తుందన్నమాటేగాని అది తెచ్చే సుఖంమాత్రం సున్నా! పైపెచ్చు ఉన్న సుఖాల్ని కూడా ఊడ్చిపెట్టేస్తుంది" అంటాడు

అలానే అయింది కూడా విశ్వం బ్రతుకు. అతను తిన్నగా నర్సింగ్‌హోం వెళ్ళేటప్పటికి ఎప్పటిలాగే నర్సింగ్‌హోం జనంతో కళకళలాడుతూ నిండు చూలాలిలా ఉంది. అతన్ని చూడగానే కూర్చున్న కొందరు లేచి విష్ చేసేరు. విష్ అందుకుని తిరిగి విష్ చేస్తూ లోనికి నడిచేడు విశ్వం నర్సింగ్‌హోం ముప్ఫై అయిదు బెడ్‌లది వెళ్ళగానే కుడిచేతివైపు ఉండేది నర్సింగ్‌హోం మేనేజరు నరహరి గది. నరహరి రిటైరయిన రైల్వే హెడ్ గుమాస్తా అతను మంచి నిజాయితీపరుడు కాని కాస్త మందమతి. ఒక్కోసారి చెప్పినది– చెప్పగానే మరచిపోతూంటాడు. అతను ప్రొద్దున ఎనిమిది నుంచి రాత్రి ఎనిమిదిదాకా అక్కడే కుర్చీలో కూర్చొని ఉంటాడు కదలడు ఎవరేవిషయమైనా కావాలంటే అతన్ని అడగాలి. అడిగిన వెంటనే అతను మరచిపోతాడు విశ్వం అతన్ని ఎందుకు వుంచాడో ఎవరికీ తెలియదు

నరహరి గది పక్కదే ఓ.పి. అక్కడ ఒక విశాలమయిన హాలూ, మూడు చిన్న గదులు ఉన్నాయి. ఒక గదిలోంచి మరో గదిలోకి గుమ్మాలున్నాయి. ఆ మూడు గదుల్లో ఎగ్జామినింగ్ టేబుల్సు అమర్చేడు విశ్వం కన్సల్టింగ్‌రూంలో కూర్చొని బెల్ నొక్కవే అటెండరు ముగ్గురు పేషెంట్సుని వరసగా టేబిలు మీద పడుకోబెడతారు మూడు గదుల్లో అతను ఒకళ్ళతర్వాత మరొకళ్ళను పరీక్షచేసి కావలసిన మందులు రాసేస్తాడు అటెండరు అతను గదిలోకి రాగానే పేషంట్ల పేరూ, నెంబరూ, వాళ్ళ దగ్గరనించి పుచ్చుకున్న ఫీజూ అతని టేబులు ముందు ఉంచుతాడు అతను గంటకి నాలుగే చూడగలిగినా ఒంటిగంట లోపల పదహారయినా, అతను వొచ్చిన వాళ్ళందర్నీ చూస్తాడు వాళ్ళను పంపేటప్పటికి మూడు అవుతుంది.



నర్సింగ్ హోం

తర్వాత నర్సింగ్ హోం రవుండ్సు. అదో గంట. అందులో ఎడ్మిట్ అయిన కేసులకి ట్రీట్‌మెంటు రాయడం, ఆపరేట్ కేసుల్ని ఫాలో కావడం, ఆపరేషన్ చేయవలసిన కేసుల్ని ఆపరేషన్‌కి పోస్ట్ చేయడం.

నాలు గంటలకి యింటికివెళ్ళి కొంచెం తిని వొక పది నిమిషాలు పడుకుని అయిదు న్నరకల్లా తిరిగి వొచ్చేస్తాడు.

అయిదున్నరనించి తొమ్మిదిదాకా వోపీ, తర్వాత వొకటి రెండు ఎమర్జన్సీ ఆపరేషన్లో ఏం అయినా వుంటే.

సాధారణంగా తొమ్మిదిన్నర తర్వాత వొకటి రెండు విజిట్లు తప్పకుండా ఉంటాయి. అవి ముగిసేటప్పటికి పదకొండు.

ఎమర్జన్సీ కేసులూ, యాక్సిడెంట్ కేసులూ ఎప్పుడైనా రావచ్చు వాటికి టైము అంటూ లేదు.

ఇంతపని తానొక్కడే చేయలేనని తెల్సినా అతను యింకో డాక్టర్ని పెట్టుకోలేదు. ఎందుకంటే, పేషంట్లు విశ్వాన్ని కావాలని పట్టుబడతారు. నెలకి వొక రోజు రిప్రజెంటేటివ్స్‌ని కలుస్తాడు వొంటిగంట నుంచి నాలుగు గంటలదాకా ఆరోజు కనీసం వొక యిరవై అయిదు కంపెనీల రిప్రజెంటేటివ్స్ బరువైన తమ సంచులతో లోనికివెళ్ళి, ఖాళీ అయిన సంచీలతో బయటికివస్తారు. ప్రతీ రిప్రజెంటేటివ్ రెండు మందులకంటె ఎక్కువ మాట్లాడడానికి వీల్లేదు. మూడో మందు గురించి వొకవేళ మొదలు పెడితే వచ్చేవెల అంటూ బెల్ కొడతాడు.

యీరోజు అతను వోపీలో కేస్‌లు చూస్తున్నాడు. ఇంతలో ఫోన్ మ్రోగింది. 'విశ్వం స్పీకింగ్' అన్నాడు.

'నేను సార్ శ్యాంమోహన్‌ని మాట్లాడుతున్నాను.'

'ఏంటి సేటుగారూ, ఏం సంగతులు'

'ఏంలేదండీ, ఏదో మాట్లాడాలి అనిపించింది.'

'అంతగా యీరోజే ఎందుకనిపించాలి. మళ్ళా ఏం అయినా'

'ఆదేం లేదు'

'నేను బాధపడను లేండి. చెప్పండి యీసారి ఏం పుకారో'

'నా నోటితో చెప్పలేనండి'

'అంటే నేను చచ్చిపోయేననే అన్నారా!'

'అలాంటి మాటలు నా నోటితో చెప్పించకండి ప్రొద్దున్నే వెధవలు యిద్దరు మా హోటల్లో అనుకుంటూంటే మనసు ఉండబట్టలేకపోయింది.'

శ్యామ్మోహన్‌కి విశ్వం అంటే మహా గౌరవం. తనే లేకపోతే అతను బ్రతికేవాడు కాదు అతనికి తెరలు తెరలుగా కడుపునెప్పి – అప్పుడప్పుడూ విరోచనాలూ అయ్యేవి. అతను వింతో మందు దగ్గరకి తిరిగేడు. అది విరోచనాలు నొప్పి అవి విరోచనాలు తగ్గేందుకు

మందిచ్చేవారు యిలా అయిదు సార్లు అయేటప్పటికి అతను విసిగిపోయేడు భయం కూడా పట్టుకుంది ఎవరో తన దగ్గరికి వెళ్ళమన్నారు. 'విరోచనాల గురించి సర్జను దగ్గరికి వెళితే ఆయనేం చేస్తాడు. అయినా విశ్వం ప్రతీదానికీ ఆపరేషన్ అంటాడు. విరోచనాలకు కూడా ఆపరేషన్ అని అనేస్తాడు అతను రక్తం రోజూ కళ్ళ చూడకుండా ఉండలేడు' అంటూ అతన్ని అపహాస్యంచేసేరు కొందరు ఫిజీషియన్స్ ఆ మాటలు వినీకూడ తన్ను వొచ్చి కలసేడు. తను పరీక్షచేసి 'రెక్టల్ కేన్సర్ యిది. ఆపరేషన్‌చేయాలి' అన్నాడు.

అది మేజర్ ఆపరేషన్, మూడుగంటల సేపు చేసేడు కాన్సర్ భాగాన్నంతా తీసేసి రెక్టం పైభాగాన్ని బైటకు తీసుకొచ్చి బొడ్డు ప్రక్కన కుట్టేశాడు. ఇప్పుడు శ్యాంసుందర్ మలవిసర్జన కడుపు భాగం నించే చేయాలి. అతన్ని ఆరు, ఆరునెలకూ పూర్తిగా పరీక్షచేసి తిరిగి, కాన్సర్ రాకుండా అబ్జర్వేషన్‌లో ఉంచేడు.

మూడేళ్ళయింది తనూ ఆపరేషన్‌చేసి. ఇప్పటివరకూ బాగానే ఉన్నాడు ప్రతీ ఆరు నెలలకూ మూడురోజులు నర్సింగ్‌హోంలో అడ్మిట్ అయి అన్ని పరీక్షలూ చేయించుకుంటున్నాడు. అందుకే తన గురించి ఎలాంటి పుకారు విన్నా ఫోన్‌చేసి తనతో మాట్లాడే దాకా అతని మనసు శాంతించదు. లోగడలో మూడుసార్లు ఫోన్ చేసేడు వోసారి తనకు ఆక్సిడెంట్ అయి ఆపరేషన్ చేసే కుడిచెయ్యి పోయిందనీ, విన్నాననీ - రెండోసారి తను ఊరువిడిచి వెళ్ళిపోతున్నాడేమో కనుక్కొవెందుకూ, మూడోసారి తను ప్రాక్టీసు మానేసేడనీ– నాలుగోసారో– తనేలేడని...

ఆరేసి నెలకోసారి అలా పుకార్లు పుడుతూనే ఉన్నాయి. చాలామందికి తన సంపాదన చూసి గుర్రుగా ఉంది. తనకు పోటీగా నిలబడలేని వాళ్ళు యిలాంటి పుకార్లు పుట్టించి అయినా తృప్తి తెచ్చుకుంటారు

'అంటే అనుకోనీ మనకేం గాదులే' అని 'బిజినెస్ ఎలా సాగుతూందేమిటి?'

'బాగానే ఉందండీ!'

'ఇంకే బ్రాంచి అయినా పెడుతున్నావేంటి?'

'ఇంకో రెండు నెలల్లో.'

'ఇప్పటికి ఎన్ని హోటళ్ళున్నాయి నీకు'

నర్సింగ్ హోం

'నాలుగు సార్'

'గుడ్! వోపినింగ్ సెర్మనీకి నన్ను పిలుస్తావుగా.'

'తప్పకుండా సార్!' అని అతను అనగానే విశ్వం ఫోను పెట్టేసి ఎదురుగుండా చూసేడు

ఛామనచాయ రంగులో ముప్పై మూడేళ్ళావిడ విచార వదనంతో కుర్చీలో కూర్చొని వుంది.

'ఏంటమ్మా' అన్నాడు.

'ఏం లేదండీ' అంది కొంచెం జంకుతూ.

'ఫర్వాలేదు చెప్పమ్మా? ఏం బాధ?'

'నాకు ఏం బాధలేదండీ, నేనో చిక్కులో యిరుక్కున్నాను మీరు కాపాడాలి' అంటూ కాళ్ళు పట్టుకోబోయింది.

ఆమెని వారిస్తూ 'చెప్పమ్మా' అన్నాడు.

'మీరు పది సంవత్సరాల కిందట మా వారికి వేసక్టమీ చేసేరు'

విశ్వం ఆలోచించేడు అవును అప్పుడు ఎంత చిన్నకేసు అయినా పట్టుకొనేవాడు తను. చాలా మందికి ఫామిలీ ప్లానింగ్ ఆపరేషను కూడా చేసేడు.

'అయితే?' అన్నాడు.

'వారు మీ దగ్గరికి రాబోతున్నారు మీరు వారికి ఆపరేషను ఫెయిల్ అయిందని చెప్పాలి'

'ఎందుకు?'

ఆసుపత్రులలో సంగీతం!

సంగీతంతో కొన్ని వ్యాధులకు చికిత్స చేయవచ్చునని కొంత కాలంగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు పశ్చిమ జర్మనీలో సంగీతాన్ని మరో విధంగా కూడా ప్రయోగిస్తున్నారు పశ్చిమ జర్మనీలో ఆసుపత్రులలో ఆపరేషన్ సమయాల్లో రోగులకు సంగీతం వినిపిస్తున్నారు. ఆపరేషన్‌కు ముందు సంగీతం విన్పించడం వలన రోగులకు ఆపరేషన్ భయం తొలగిపోతున్నది. రోగి మనసు తేలికగా వుండటం వలన బలమైన మత్తు మందులను ప్రయోగించవలసిన అవసరం తప్పిపోతున్నది. లూడెన్‌షీడ్ ఆసుపత్రిలో యింతవరకు 2500 మందికి పైగా రోగులు యీ విధంగా శస్త్రచికిత్సను పొందారు.

'లేకపోతే నా కాపురం నిలబడదు'

'దీనికి నేనెందుకమ్మా, ఏ లేడీ డాక్టరు దగ్గరికెళ్ళినా...'

'ఆ చాన్సు పోయిందండీ, మా వారికి నామీద అనుమానంగా ఉంది. ఆ సంగతి నాకు తెలియదు. పదిహేనురోజులు నెలమీద ఎక్కువయింది నేను యివాళో రేపో లేడీ డాక్టర్ని సంప్రదిద్దాం అనుకున్నా. ఆ చాన్సు నాకివ్వకుండానే నిన్న అలా వెళ్దాం అంటూ బయటికి షికారుకు వెళినట్టు తీసికెళ్ళి డాక్టరు దగ్గరికి తీసికెళ్ళి పరీక్షించుకొమ్మన్నాడు అప్పుడే తెలిసింది ఆయనకు నేను కడుపుతో ఉన్నాననీ, రాత్రంతా నన్ను చాలా హింసించేరు ఇప్పుడు మీదగ్గరికి వొచ్చి అడుగుతాను అన్నారు మీరు ఫెయిల్ అయిందని చెప్పకపోతే నాకు కుటుంబంలో స్థానంలేదు

'ఎంతమంది పిల్లలమ్మా' అన్నాడు.

'నలుగురండీ' అంది.

విశ్వం ఆలోచిస్తున్నాడు

ఆమె తన చేతికున్న గాజులు తీసి టేబులుపై ఉంచి ఉంచండి' అంది.

'ఎందుకేంటి?' అన్నాడు

'మీ ఫీజు'

విశ్వం ఆహా దెబ్బతింది అతని ముఖం ఎర్రంగా మారిపోతూ 'టేబిల మీదనుంచి అవి తియ్యండి' అంటూ గద్దించేడు

ఆమె బిత్తరపోయింది తత్తరపోతూ 'నేను అంతకంటే ఎక్కువ యివ్వలేను. నా భర్త కర్క ఉద్యోగం చేస్తున్నాడండి'

అతని కోపం అతన్ని వివశుణ్ణి చేయగా 'గెట్అవుట్' అన్నాడు ఆమె లేస్తూ కళ్ళంబడి నీళ్ళు కారుతూంటే 'మీ దయ' అంటూ వెనక్కి తిరిగింది

ఆమె గది తలుపు దగ్గరకు వెళ్ళేలోపల తన్ను తాను కంట్రోల్ చేసుకుంటూ 'మీ భర్త పేరు' అన్నాడు.

'మల్లేశం' అంది.

'యిక నీవు వెళ్ళొచ్చు' అన్నాడు కుర్చీలోంచి లేస్తూ.

ఆమె వెళ్ళిపోగానే విశ్వం తలుపు దగ్గరికి వచ్చి తలుపు తీస్తూ అటెండరు కుర్రాడితో 'నేను మళ్ళా బెల్ కొట్టేదాకా ఎవ్వర్నీ పిలవకు' అంటూ తలుపు మూసి తనకుర్చీలో కూర్చొని డ్రాయర్ తెరచి గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ తీసి అంటించేడు.



గ్రామీణాభివృద్ధి పథకాలకు ప్రోత్సాహం

గ్రామాలకు శుభ్రమైన మంచినీటిని సరఫరా చేయడం ప్రభుత్వ కార్యక్రమాలలో అత్యధిక ప్రాధాన్యత పొందుతోంది.



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధానమంత్రి)

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ప్రస్తుతం 58,000 గ్రామాలు, శివారు గ్రామాలలో బావులు, గొట్టపు బావులు, రక్షిత మంచినీటి పథకాల ద్వారా 1.43 కోట్ల మంది ప్రజలు శుభ్రమైన మంచినీరు పొందుతున్నారు.

ఫ్లోరైడుకు గురైన గ్రామాలలో ప్రస్తుతం 22 లక్షల ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్న 1067 రక్షిత మంచినీటి పథకాలకు తోడుగా రూ. 31.55 కోట్ల ఖర్చుతో 171 గ్రామాలలో 7.3 లక్షల ప్రజలకు ప్రయోజనం కల్పించేందుకు ఒక భారీ పథకాన్ని అమలు జరుపుతున్నారు. ఒక్క గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలకే మొత్తం రూ. 87 కోట్లు కేటాయించారు.

గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలకు రు. 480 కోట్ల ఖర్చుతో ఒక బృహత్తర ప్రణాళిక రూపొందించారు. ఆరవ ప్రణాళికా కాలంలో నీటి ఎద్దడిగల 8,200 గ్రామాలలో మంచినీరు సమకూర్చేందుకు రూ. 173 కోట్లు ఖర్చు చేస్తారు.

గ్రామాలలో పరిశుభ్రతను పరిరక్షించేందుకు రూ. 1.75 కోట్లు కేటాయించారు.

పనికి ఆహారం" పథకం క్రింద గత రెండేళ్ళలోనూ 200 లక్షల మందికి ఉపాధి కల్పించారు. 4 82 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వినియోగిస్తూ రూ. 85 కోట్ల విలువచేసే 30,600 కి. మీ. పొడవు రోడ్లు, 2500 పాఠశాల భవనాలు, పంచాయతీ భవనాలు, బలహీన వర్గాలవారికి 98,000 ఇళ్ళు నిర్మించారు.

★ 18,500 గ్రామాలను కలుపుతూ అన్ని కాలాలలో ఉపయుక్తమయ్యే రోడ్లను నిర్మించారు. 16,700 గ్రామాలకు రోడ్లు నిర్మించే రూ. 965 కోట్ల బృహత్ప్రణాళికను ప్రతిపాదించారు.

★ 4,144 సామాజిక సేద్యపు నీటి బావులను త్రవ్వడం ద్వారా 31,080 ఎకరాల ఆయకట్టుకు నీరు లభింపజేశారు. ఇందువల్ల సన్నకారు, లాభసాటిగాని రైతులకు లాభం చేకూరింది.

★ తుఫానుకు గురైన ప్రాంతాలలో 2,900 రోడ్లను, 4,500 భవనాలను, 2,800 చిన్నతరహా నీటి వనరులను పునర్నిర్మించారు.

★ తరువుకు గురైన ప్రాంతాలలో మంచినీటి సరఫరా నిమిత్తం 12,000 బోరింగు బావులను త్రవ్వారు.

★ గత మూడు సంవత్సరాల కాలంలో బలహీనవర్గాలకోసం రూ. 35 కోట్ల ఖర్చుతో 3.5 లక్షల ఇళ్ళను నిర్మించారు.

★ ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి.

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధశాఖచే ప్రకటితము. DIPR No. 25514/Advt/CI-3/81.

నర్సింగ్ హోం

విశ్వం సాధారణంగా సిగరెట్లు తాగడు. పార్టీలకు ఎప్పుడయినా వెళ్ళితే కంపెనీగురించి తాగుతాడు. లేకపోతే ఎప్పుడయినా తను తీవ్రంగా ఆలోచించవలసి వచ్చినప్పుడు తాగుతాడు.

సిగరెట్ పొగలు పొగలుగా అతని నోటినించి వెలువడుతూంది. అతను తను ఆమెకు సహాయపడాలా వద్దా అని ఆలోచిస్తున్నాడు. ఇది ఆడదాని పవిత్రతకు సంబంధించిన సమస్య. ఇన్నాళ్ళూ ఆమె భర్త ఆమెని అనుమానించేడు. ఇప్పుడు ఆధారం దొరికింది, అనుమానాన్ని నిరూపించడానికి.

పవిత్రతకు మారుపేరు భారతదేశం. సీతా, సావిత్రి అనసూయా పుట్టిన దేశం. గంగా యమున పవిత్రనదులు పారేదేశం. ఇక్కడ ఆడవాళ్ళు పవిత్రతకు ప్రతిరూపాలు— అంటూ ఇలాంటిపాఠాలు చదివేడు, విన్నాడు కూడా.

కాని తన యిన్నాళ్ళ అనుభవంలో, ఆడగాని మగగాని యిద్దరికీ కోరికల్లో తేడాలేదు. తేడా కల్పించబడింది. ఆడలో అన్నీ అణగద్రొక్కేం దుకు, వాళ్ళను కట్టుదిట్టాల్లో ఉంచేందుకు యీ మొగవాళ్ళు తయారు చేసిన కొన్ని నిబంధనలు మాత్రమే! తనకు పురాణాలలో సీతా, అనసూయల గురించి తెలియదు. ఈ యిరవైయ్యో శతాబ్దపు సావిత్రీ సీతల గురించి బాగా తెలుసు. వీళ్ళ గుండెలను తను పుస్తకాలలా చదవగలడు. నూటికి తొంభై తొమ్మిది మంది తమకు ఉన్న ఆధారం పోతుందేమో అన్న భయంలో— తెలుగువాడు నిర్వచించిన యీ పవిత్రతకే కట్టుబడి ఉన్నారు వాళ్ళకేగాని మగవాళ్ళ మీద ఆధార పడవలసిన అవసరం లేకుండా ఉండి ఉంటే అప్పుడు అసలు యీ సీతా అనసూయల కథ లెటూ ఉండేవా? ఈ యిరవైయ్యో శతాబ్దంలో!!

అందరికీ అందుబాటులో ఉండేవాడు డాక్టరు. గుడికి వెళ్ళామన్నా, డాక్టరు దగ్గరికి వెళ్ళామన్నా ఏ యింటివాళ్ళూ ఆపరు. తమ కోరికలు అన్నీ నాలుగు గోడల్లో అణిగి, మణిగి ఉన్నవాళ్ళు డాక్టరుతో మాట్లాడాలి— ముఖ్యంగా మొగడాక్టరుతో— అన్న నెపంతో లేని జబ్బును ఊహించుకుని రావడం జరుగుతుంది. 'నేను నీతో మాట్లాడాలి' అని

చెప్పేందుకు సంకోచం. అందుకే సాధారణంగా గుండెనొప్పి అంటారు. ఇరవై అయిదో ప్రాయంలో తిని తిరుగుతూ ఉండే వాళ్ళకు గుండెజబ్బేంటి? నవ్వు వస్తూంటుందితనకు. ఇప్పుడయితే తనకు బట్టతల వొచ్చింది. బు రచుట్టూ రాలగా మిగిలిన వెంట్రుకలు తెల్లబడ్డాయి. కాబట్టి అలాంటి కేసులు తగ్గిపోయేయి. తనూ వయస్సులో ఉన్నప్పుడో... !

విశ్వం పెదాలమీద చిరునవ్వొకటి ఉదయించింది– గతం తలుచుకోగానే! తన గతం ఎందుకు యిప్పుడు? అప్రస్తుతం

ఇప్పుడేం చేయాలి? వొకవేళ ఆపరేషన్ ఫెయిల్ కాకపోతే– తను ఆమె భర్తని ఆపరేషన్ ఫెయిల్ అయింది అంటూ వంచించాలా? లేకపోతే...

తను అసలు యింత ఎందుకు ఆలోచిస్తున్నాడు? డాక్టరుగా, అందులో సర్జనుగా శరీరంలోని అంగం అంగం పరిచయం వున్న వ్యక్తిగా– తనకు అన్నీ మాంసం ముద్దలాగే కనిపిస్తాయి.

అన్నీ సమానమే. యోని వొక్కటే పవిత్రం అయి మిగిలిన భాగాలు అపవిత్రం అనుకోలేదు శరీరంలో ఏ భాగం తీసేస్తే వస్తా ప్రతీవాడూ దుఃఖపడతాడు. అంతే తప్పితే తన పవిత్ర భాగం ఉంది పోయింది వేరదేలే అనిసరిపెట్టుకొనేవాడు ఎవరూ లేరు. అలా ప్రవర్తించే నీళు – దాన్ని వొక్కదాన్నే పవిత్రం అంటారు. ఎంత హాస్యాస్పదం. !

మొగవాడు శుభ్రంగా ఆఫీసునించి ఏవరి దగ్గరికైనా వెళ్ళి, యింటికి ఏమీ ఎరగనట్టు వెళ్ళగలడు. అప్పుడప్పుడుకాదు రోజూ కూడా! అతనిమీద ఏవిధమైన సాక్ష్యం ఉండదు అదే ఆడది ఒక్కసారి వెళితే? ప్రకృతే వాళ్ళమ పట్టి యిస్తుంది? అసలు ఆడదాన్ని అన్యాయం చేసింది మొగవారుకాదు - ప్రకృతే! అలాంటి వాళ్ళకు తను సహాయపడితే ? !

ఫోన్‌చేసి తనకు పరిచయం వున్న పెథాలజీలాబ్‌కు ఫోన్‌చేసి అక్కడి పెథాలజిస్ట్‌తో జరిగింది చెప్పి 'నేను సీమెన్ ఎనాలిసిస్ పంపిస్తున్నాను. ఆపరేషన్ ఫెయిల్ కావడం అంటూ సామాన్యంగా జరగదు. ఆమె మాటల్ని బటి చూస్తే ఫెయిల్ కాలేదు. మీరు ఆపరేషన్ ఫెయిల్ అయినట్టు రిపోర్టు రాయాలి. ఇది పెర్సనల్ రిక్వెస్ట్.'

ఆ పెథాలజిస్ట్ విశ్వం ఏలా చెబితే అలా వింటాడు. అతనిసగం బిజినెస్ విశ్వంనుంచే!

'సరేసార్' అన్నాడు అతను.

విశ్వం ఫోన్ పెట్టేసి యివాళ 'అతను వొస్తే – యివాళే యింద్రియం పరీక్ష చేయించి– యివాళే రిపోర్టు తెప్పించి, రేపు అంటూ వాయిదా వేయకుండా యివాళే తిరిగి ఆపరేషన్ చేయాలి' అని నిశ్చయించుకుని బెల్ కొట్టేడు తర్వాత పేషంటుని పంపించమని.

*　　　*　　　*

రాధాకృష్ణ తమ్ముళ్ళిద్దరూ చదువూ సంధ్యాలేక బేవార్సుగా తిరుగుతున్నారు. వాళు యింట్లో కూర్చుని తినడం రాధాకృష్ణకు కొంచెం కష్టంగా ఉంది. వీళ్ళచేత ఏపని చేయించాలా అన్న ఆలోచన అతన్ని రెండు నెలలనుంచీ బాధిస్తూంది. యీమధ్య వాళ్ళ ఖర్చులు విపరీతంగా పెరిగి పోయినట్లున్నాయి. 'అన్నా వొక అయిదు యివ్వు' అని వొకరోజూ, మరోరోజూ 'పది యివ్వు' అనీ పీడించేస్తున్నారు.

వాళ్ళ డబ్బు వాళ్ళు సంపాయించుకుని ఎంత ఖర్చు పెట్టుకున్నా తనకు బాధలేదు. ఇలా డబ్బు అడిగితే తను తట్టుకోలేదు. యివాళ పది రేపు యిరవై అలా రోజులు గడుస్తున్నకొద్దీ ఖర్చులు ఎక్కువ అయితాయేతప్ప తగ్గవు

అది డల్ సీజన్. జనరల్ ప్రాక్టీసు మూడువంతులు లేదు. డిస్పెన్సరీ అంటే ఖాళీగా పెళ్ళంతో మాట్లాడుతూ సిగిరెట్ తాగుతూ కూర్చోడమే.

ఇంతలో ఎవరో రిప్రజెంటేటివ్ వొచ్చినట్టున్నాడు. అతను 'లోపలికి రావచ్చా' అంటూ అడిగేడు.

'రండి' అంటూ లోపికి వచ్చిన కుర్రాడికి కుర్చీచూపించేడు.

ఆ కుర్రాడు ఆ మందుల కంపెనీలో చేరి పదిరోజులయింది. బ్యాగ్ తెరచి అందులోంచి కాయితాలు తీస్తూ మందులు గురించి చెబుతూ ఉన్నాడు. అయిదు నిమిషాలు అయింది, పది అయింది. ఇంకో రెండు నిముషాలు ఎక్కువచెప్పి బ్యాగ్ మూసేసి థాంక్స్ డాక్టర్ అంటూ లేచేడు.


తన పన్నెండు నిముషాలు దండుగచేసి బోర్ అంతా వినిపించి కాయితాలు యిచ్చి లేచిపోతూన్న రెప్రజెంటేటివ్‌ని చులకనగా చూస్తూ 'శాంపిల్స్ ఎక్కడ ?' అంటూ గద్దించినట్టు అడిగేడు.

'కన్‌సైన్‌మెంట్ యింకా రాలేదండీ రాగానే తెచ్చియిస్తాను'అంటూ భయపడుతూ చెప్పేడు కుర్రాడు.

రాధాకృష్ణ కాయితాలు తీసి 'యివికూడా బ్యాగ్‌లో పెట్టుకో! ఏవీలేకుండా ఖాళీ చేతుల్తో క్లాస్ తీసుకుందామనా వచ్చింది' అంటూ విసురుగా 'వెళ్ళొచ్చు' అన్నాడు

నోరు ఎండిపోతూంటే కుర్రాడు బయట పడ్డాడు.

రాధాకృష్ణ దగ్గరికి స్టేటస్ ఉన్న మందుల కంపెనీవాళ్ళు ఎవరూ రారు. అతని దగ్గరకు వచ్చేవాళ్ళంతా సానలా పరకా కంపెనీవాళ్ళు. వాళ్ళు అతని టేబులు నిండే



ఆలింగనం

— డాక్టర్ దాశరథి

సూర్యుడు అస్తమిస్తాడు
చంద్రుడు ఉదయించడు;
అమావాస్య రాత్రి
అంధకార ధాత్రి

నీలిమబ్బుల పొత్తిళ్ళలో
నిద్రపోతాయి చుక్కలు, పసికందులు;
కుంభవర్షం కురిసి విద్యుత్
స్తంభాలు కూలిపోతాయి

గాలికి ఆరిపోతుంది దీపం
గగనానికి నేలపై ఎందుకింత కోపం ?

అంతటా తమస్సు, తమస్సు, తమస్సు
అప్పుడు ఆరంభమవుతుంది తపస్సు

అప్పుడు రెండు నీడలు వెచ్చదనం కోరి
ఆలింగనం చేసుకుంటాయి మరీ, మరీ;
ఆమె — అతడు
ఆత్మ — పరమాత్ముడు.

టట్టు శాంపిల్సు పెట్టకపోతే అతను మాట్లాడనే మాట్లాడడు. అతన్ని సంతోష పెడితే చాలా బాగా రాస్తాడు మందులు.

ఆ కుర్రాడు వెళ్ళిపోయిన నిముషానికి విక్స్ కౌన్సిలర్ లోనికివస్తూ 'మందుల కు రాడేంటి ?' అన్నాడు రాధాకృష్ణ యిచ్చిన సిగెరెట్ అందుకుంటూ.

'అవునండీ' అన్నాడు రాధాకృష్ణ.

'ఏంటి శాంపిల్సు ఏమయినా యిచ్చేడేంటి ?'

'కాయితాలు పెట్టేడు అదీ ఎందుకులే అంటూ తిరిగి యిచ్చేసేను.'

సగం నిండిన యాష్‌ట్రేచూస్తూ 'అదేపనిగా సిగిరెటు త్రాగేస్తున్నారేంటి? అలా నిండిపోయింది యాష్‌ట్రే !'

'అవునండీ! మనసంతా చికాకుగా ఉంది. మా తమ్ముళ్ళు యిద్దరూ చదవరు, తిరుగుతారు. ఏం చేయాలో తోచడంలేదు వాళ్ళని'

'తోచడానికేముంది డాక్టర్! వొకమెడికల్ షాపు తెరిపించి వాళ్ళను అందులో తోయించేయ్ !'

అవును, అయిడియా ! తన తమ్ముడు ఇద్దరుగా చేరితే తనకు పరువు తక్కువ—

నర్సింగ్ హోం

అంతేకాని మెడికల్ షాప్ పెట్టుకుంటే! 'మీ సలహా బాగానే వుందికాని దానికి లైసెన్సూ ఫార్మసిస్టు, సర్టిఫికేట్ అంతా కావాలండీ.'

'అవన్నీ తెచ్చుకుందాం.'

'కాని మా తమ్ముడు ఫార్మసీ పాసు కాలేదే!'

'దానికి ఏదో చక్రం వేసుకుందాంలే. అయినా రోజులు మండిపోతూంటే అన్నీ వుండాలంటే ఎలా? ఏదో సర్దుకుపోవాలి. పైవాళ్ళు అంతే! కాకపోతే వాళ్ళను అప్పుడప్పుడు కాస్త కనిపెట్టుకుంటే సరి.'

పనివాణ్ని పిలిచి రెండు కాఫీలు తెప్పించి, చెరొకటీ తాగేరు. నాకు పనుంది అంటూ లేస్తూ 'డాక్టర్ వొక పది ఉంటే చేబదులు యివ్వు. నాకు డబ్బు రాగానే యిచ్చేస్తాను' అంటూ లేచేడు.

రాధాకృష్ణ పది చేతిలో పెట్టేడు.

'ఆలోచించు నువ్వు సరే అంటే నేను షాపు వెదుకుతాను.'

'వెతకండి.'

అతను వెళ్ళింతరువాత రాధాకృష్ణ ఆలోచించేడు —తనకు వొక అయిదు వొందల రూపాయలదాకా శాంపిల్సు వొస్తాయి. ఇన్నాళ్ళూ వీటిని పంచేస్తూ వొచ్చేడు. ఇప్పుడు షాపులో పెట్టి శాంపిల్స్ అన్న లేబిల్ తీసేసి అమ్మేయొచ్చు. తమ్ములుకూడ ఒకచోట పడి వుంటారు. వాళ్ళకు నెలకు చెరో వందా జీతం యిచ్చి మిగిలింది తను బ్యాంకికి పంపించొచ్చు—అని ఆలోచించి రెండు నెలల్లో షాప్ తెరిపించేడు.

ఆ షాపులో మందులేకాదు గుడ్లూ, బ్రెడ్‌లూ, టూత్‌పేస్ట్‌లూ, పిప్పరమెంట్లూ, చాక్లెట్లూ అన్నీ పెట్టేసేడు. అందులోనే వొక చిన్న భాగంగా అద్దె లైబ్రరీ కూడా నడిపిస్తున్నాడు. డిటెక్టివ్ పుస్తకాలూ, పత్రికలూ, రోజూఅద్దెమీద అక్కడ ఇస్తారు. రూపాయకు పావలా కమీషనుమీద మందులు కొనకుండా క్యాష్ బిల్ కూడా తీసుకోవచ్చు. అంటే ఎన్ని విధాల ఆర్జన ఉండగలదో అన్ని విధాలూ అమలులో పెట్టేసేడు.

తమ్ముల గురించి ఆందోళన తగ్గిం తరువాత, రాధాకృష్ణ అక్కడ వుండే పురి క్లబ్‌లో మెంబరుగా చేరి 'పోలియో డ్రాప్స్ కినిక్' అంటూ పేపర్లో పెద్దఎత్తున పేరు పడే అట్టహాసంతో ఫ్రీ పోలియో డ్రాప్స్ మొదలు పెట్టేడు వారానికి వొక రోజున క్లబ్ తరఫున యిచ్చేవాడు.

తనకు తెలిసిన వాళ్ళందరితో తొందరలో ఉచితంగా టానిక్కులూ, బిళ్ళలూ కూడా యిచ్చే స్కీము కబ్ తరపునించి రూపొందిస్తున్నామనీ చెప్పసాగేడు. రాధాకృష్ణ ప్రజా సేవకుడనీ, ఎంత మీదకు వెళ్ళినా బీదవాళ్ళని వొక కంట కనిపెట్టుకుంటాడనీ, అతనికి దీనబంధు అన్న బిరుదుయిస్తే బాగుంటుం దనీ— అనుకోసాగేరు. అలాంటి బిరుదు యివ్వాలనీ ప్రచారంలోకి తెచ్చినవాడు ఎక్స్‌కౌన్సిలర్

వొకరోజు పొద్దున్నే రాధాకృష్ణ యింటికి కౌన్సిలర్‌వచ్చి 'డాక్టరుగారూ ! యీరోజు మా ఆఖరివాడు పుట్టినరోజు పార్టీకి మీరు రావాలి' అన్నాడు.

'సరే' అన్నాడు భార్యని టిఫిన్, కాఫీ తెమ్మనికేకేసి.

కౌన్సిలర్ సిగిరెట్టు ముట్టించి లోకాభి రామాయణం మొదలు పెట్టేడు.

'డాక్టర్ ! మీరు చిన్న నర్సింగ్‌హోం తెరిస్తే'



నవరక్తాన్ని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే
అత్యధికంగా
అమ్ముడుపోయే
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ

నర్సింగ్ హోం

'తెరవొచ్చు. కాని, దానికి పెట్టుబడి బోలెడు అవుతుందే'

'పెట్టుబడి అయ్యే పనులు నేను చెప్తానుగా. మీరు సరే అంటే మన మూల మలుపులో ఖాళీజాగా ఉంది చూడండి. దాని గురించి ప్రయత్నంచేసి లీజ్‌కి యిచ్చేటట్టు చేస్తాను సంవత్సరానికి వొంద, కాంట్రాక్టు తొంభై తొమ్మిది సంవత్సరాలకీ లీజ్ అయిపోయే టప్పటికి మనం ఉండం మన తర్వాతతరం కూడా ఉండదు ఏం అంటారు'

'బాగానే ఉంది, కాని మరి బిల్డింగుకో'

'దానికో పథకం తర్వాత ఆలోచిద్దాం. ముందు జాగా గురించి ఊం అన్నట్టేనా?'

'సరే

'ఇకనేను వెళ్తాను' అంటూ ఇంకో రెండు సిగిరెట్లు తీసుకొని వెళి పోయేడు

అతను వెళగానే సుగుణ 'ఏంటండీ యీాయన ప్రతీనెలా పుటి నరోజాఅంటాడే?' అంది.

'అతనికి పదిమంది పిల్లలు. భార్యా తనూ కలిపితే పన్నెండు. నెలకొకరి పుట్టినరోజు చేస్తాడు. మధ్య మధ్య సత్యనారాయణ వ్రతం అనో, ఏదో భజన అనో అంటాడు. అతను పిలిచేడంటే వొట్టిచేతులతో వెళ కూడదు వొక వందరూపాయల సరుకు తీసుకెళ్తారి. తనలా మరోపదిమంది సదింకాల వృత్తుల వాళు ఉన్నారు. వాళందరూ నెల నెలకు తమ షాపులో యిచే ది కాకుండా యింటికి వెళ్లి ముడుపుల చెల్లించాల్సిందే లేకపోతే నిష్ఠూరంగా మాటాడి వెనక గోతులు తవ్వేస్తాడు.'

'పదిమంది పిల్లలు కదా! ఇక ఆపరేషను వెందుకు చేయించుకోనరు'

'అందులో వొక లిటిగేషన్ ఉంది. అతనికి అతని భార్యమీద అనుమానం తను ఆపరేషను చేయించుకుంటే – అతని భార్య స్వేచ్ఛగా తిరిగిందే అమకో? ఆమె నెల తప్పితే యింకేం అయినా ఉందా! కొన్సినర్ ఆపరేషన్ చేయించుకున్నా అతని భార్య నెల తప్పిందే అంటారు వొకవేళ ఆమెకే చేయిస్తే ఆమెకు మరీ స్వాతంత్ర్యం యిచ్చేసి నట్టే మరీ బరితెగిస్తుందేమో! అని భయపడి పోతున్నాడు. ఇవి అతని భయాలూ – అనుమానాలూ.'

'బాగుంది' అని యిక తయారవండి, లేండి' అంటూ బాత్‌రూంలోకి వెళింది అతనికి నీళ్ళు తోడడానికి

(ఇంకా ఉంది)




వివా
పగలూ రాత్రీ
చేవనిచ్చే పానీయం
గతి శీలమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే,
చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.
వివా రోజంతటికీ కావలసిన చేవను
పెంపొందిస్తుంది!
వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ
శక్తినిచ్చే 'మాల్ట్', 'టిష్యూ'ను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి.
ఇవి పనికీ, ఆటకీ కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.
వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది
రాత్రి పూట!
పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే, అది మీకు
సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న చలాకీగా,
తాజాగా పుంజుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని
సమకూరుస్తూనే ఉంటుంది!
వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!
వివా ఎక్కువ విలువ నిస్తుంది!
ఒక్క బాటిల్ వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా
పోల్చి చూస్తే, యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.
ViVA
ViVA
The Day & Night Health Drink
BUILDS UP
STAMINA
గొప్ప రుచి!
ASP-JIL-3-79 TEL R
JiL జగత్‌జిత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

రంగు రంగుల దీపకాంతుల్తో, రకరకాల ఆకారాలో కత్తిరించిన కాగితం బుట్టలు వేలాడదీసిన ఆర్చీలతో, హాలంతా నిండిన కుర్చీలతో, ఒక్క కుర్చీ అన్నా ఖాళీ లేకుండా కూర్చుని రాజకీయాలూ, రచ్చబండలూ అన్నీ కలిపేసి, మళ్ళీ తమ మాటలు వినేవాళ్ళు దొరకరేమోనన్నంత హడావుడిగా మాట్లాడే మనుషులతో కాలేజి ఆడిటోరియం అంతా ఎంతో కోలాహలంగా వుంది.

స్టేజిమీద పెద్ద డయాసూ, అరడజను కుర్చీలూ, పెద్ద టేబులూ, దానిమీద రెండు ఫ్లవర్‌వాజులు, మైక్‌సెట్ అన్నీ అమర్చారు. ఇహ ముఖ్య అతిథి రావటం, కార్యక్రమం మొదలు కావటమే తరువాయి.

అప్పటికింకా ఆంధ్రదేశంలో ఆడపిల్లల కాలేజీలు ఎక్కువగా లేవు. ఒకటి రెండు వున్నా అందరికీ అందుబాటులో లేవు అందుచేతనే, "ఆడపిల్లల కాలేజీల్ తప్ప చదవం." అనేవారు కాదు. చదువు కావలసినవాళ్ళు దగ్గర్లో ఏ కాలేజి వుంటే దాంట్లో చేరి చదువుకునేవారు.

అలాంటి కో ఎడ్యుకేషను కాలేజీనే అదికూడా. అప్పటికే ఆటల పోటీలు, నాటకాల పోటీలు, పాటల పోటీలు అయిపోయాయి. ఇహ ఆఖరుగా ఈరోజు వక్తృత్వ పోటీలుపెట్టి, అన్నికళల్లోనూ గెల్చినవారికి బహుమతులిస్తారు. ఒకరిద్దరి ఉపన్యాసాలు కూడా వున్నాయ్! అంటే యాన్‌వర్సరీ అన్న మాట

ఎదురుబాట

కొండముది రుక్మిణీదేవి

స్వాగత తోరణాలు ముందుకు నడుస్తున్నయ్! వచ్చిన ముఖ్య అతిథిని వెంటపెట్టుకుని కాలేజీ ప్రెసిడెంటూ, ప్రిన్సిపాలూ తదితర ప్రముఖులూ మెల్లగా లోపలకు వస్తున్నారు. వారి రాకను గమనించిన ఆహూతులు అతి నిశ్శబ్దంగా కూర్చున్నారు ముందుగా డిబేటు కాంపిటీషను మొదలయింది అప్పటికే చాలామంది విద్యార్థినీ విద్యార్థులు పోటీలో పాల్గొనటానికి పేర్లు నమోదు చేయించుకున్నారు అందులో స్మిత, మోహన్ కూడా వున్నారు

"పేదవాళ్ళు పేదవాళ్ళని, ధనికులు డబ్బున్న వాళ్ళని పెళ్ళి చేసుకోవటం మంచిదా? వున్నవాళ్ళు లేనివాళ్ళని, లేనివాళ్ళు ఉన్నవాళ్ళని చేసుకోవటం మంచిదా?" అన్న విషయంమీద చాలామంది మాట్లాడినా, మోహన్, స్మిత మాట్లాడినమాటలు అక్కడున్న అందర్నీ ఆకర్షించాయి. వున్నవాళ్ళు లేనివాళ్ళను పెళ్ళి చేసుకుంటే వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీ కావు కారులో తిరగటం అలవాటైన తరువాత రిక్షాలో ప్రయాణం చెయ్యటం చాలా కష్టం లేనివాళ్ళు రిక్షా కూడా కట్టించలేకపోవచ్చు చిన్నప్పటినుంచి అతి సుకుమారంగా పెరిగినవాళ్ళు, లేని ఇంటి కోడళ్ళయితే ... అవసరాలకి, సరదాలకి, సుఖాలకి దూరంకాక తప్పదు జీవితాంతం. మన దేశంలో ఆడపిల్ల పెళ్ళయిన తరువాత పుట్టింటి నుంచి ఏమీ ఆశించకూడదు. అథవా వాళ్ళేదన్నా సాయం చేసినా, ఆ మోచేతినీళ్ళ బ్రతుకు బ్రతక లేదు. అసలు ఇదంతా ఎందుకు? ఎవరి కోసం? వున్నవాళ్ళు వున్నవాళ్ళని, లేనివాళ్ళు లేనివాళ్ళని చేసుకుంటే అన్ని సమస్యలు వాటంతట అవే తీరుతాయి" ఖచ్చితంగా చెప్పింది స్మిత. ఆమె మాటలకు స్నేహితురాళ్ళు కొట్టగలిగినంత గట్టిగా చప్పట్లు కొట్టారు.

"వున్నవాళ్ళు వున్నవాళ్ళని లేనివాళ్ళు లేని వాళ్ళని పెళ్ళి చేసుకుంటే ఈ సమాజంలో వ్యత్యాసాలన్నవి ఎప్పటికీ ఇలాగే వుంటాయి. ఈనాటి మన సాంఘిక, రాజకీయ పరిస్థితులు వున్నవాళ్ళను మరీ వున్నవాళ్ళుగానూ లేనివాళ్ళను మరీ లేనివాళ్ళుగానూ చేస్తున్నాయ్! వాటికి తోడు, వరకట్నాలు ఈనాటి ఆడపిల్లల్ని మరీ కృంగదీస్తున్నాయ్! ఆర్థిక అసమానతలు పోవాలంటే వర్గ, వర్గమత వ్యవస్థలు నశించాలంటే; దేశం పురోగతి సాధించాలంటే, సమసమాజం నెలకొనాలంటే డబ్బున్నవాళ్ళు లేని వాళ్ళని, డబ్బులేనివాళ్ళు వున్నవాళ్ళని చేసుకోవాలి మన వివాహ వ్యవస్థ గట్టి పునాదులతో వుంది ఆర్థిక అసమానతలు ఈ వ్యవస్థతోనే పెకలించాలి" ఆవేశంగా అన్నాడు మోహన్.

అతని మాటలకు హాలు హాలంతా చప్పట్లతో మారుమ్రోగింది.

"చాకులాంటి కుర్రాడు. దేశానికేదయినా చేస్తే ఇలాంటి వాళ్ళే చెయ్యాలి" అనుకున్నారు చాలామంది.

పది నిముషాల తర్వాత న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

"ఈనాటి వక్తృత్వ పోటీలో మొదటిబహుమతి మోహన్‌దీ, రెండో బహుమతి స్మితదీ" అని

మరొకమారు హాలంతా హర్షధ్వానాలతో నిండి పోయింది

ఉపన్యాసాలు, బహుమతి ప్రదానాలు, కళాశాల నివేదికలు, ఒకదాని తరువాత ఒకటి జరిగిపోయాయ్! జనగణమన అవగానే మోహన్ బయటకువచ్చాడు

"ఎంత ఎమోషను. చెప్పినవన్నీ చేసి చూపిస్తాడా?" అన్నది స్మిత

"చేసేవాళ్ళు చెప్పరు."

"వేదికలమీద ఎన్నిమాటలన్నా చెప్పొచ్చు వినటానికి ఆడియన్సు బాగానే ఉన్నారుగా?"

"అయినా స్మితా! ఈనాటి యువకులకు స్వంత ఆలోచన్లు వుండటంలేదు. బహుశా అబ్బాయి ఎవరి దగ్గర ఎడువు తెచ్చుకుని...అంటే ఎవరిచేతనో నాలుగు ముక్కలు రాయించుకుని, బట్టీపట్టి ఇక్కడికి వచ్చి అప్పగించాడు" పెద్దగా నవ్వుతూ అన్నది మాధురి.

మాధురి మాటతో కారు డోరు తియ్యబోతున్న మోహన్ వెనక్కు చూశాడు.

అయిదారుగురు అమ్మాయిలు జట్టుగా వస్తున్నారు. వాళ్ళను దగ్గరగా రానిచ్చి, "ఏమిటీ నేను ఎవరో చెప్పిన మాటలు బట్టీపెట్టుకొచ్చానా?" అన్నాడు సీరియస్‌గా మోహన్.

"కాకపోతే! చప్పట్లకోసం, ప్రైజులకోసం చెప్పిన మాటలు "

"ఈ మాటలు మీ అమ్మా, నాన్నల దగ్గర అను దమ్ములుంటే ..."

"ఏయ్ మిష్టర్! ఫస్టు ప్రయిజు నాకే రావాలన్నట్లు నోటికొచ్చినట్లు మాట్లాడావ్? చెప్పినవన్నీ చేసి చూపించు" ఛాలెంజిగా అన్నట్లు అని విసురుగా కారు డోరు వేసుకుని వెళ్ళిపోయింది స్మిత

"తల్చుకున్నది చెయ్యటం, చెయ్యాలనుకున్నదే చెప్పటం ఈ మోహన్ అలవాటు." అనుకుంటూ ఆమెకంటే వేగంగా డోరు వేసుకుని, కారు స్టార్టు చేశాడు మోహన్.

2

తరతరాలుగా తమది బాగా వున్న కుటుంబం తండ్రి ఆ రోజుల్లో బి. ఏ. ప్యాసయినా, ఉన్న ఆస్తిపాస్తుల్ని చూసుకోడానికే టైము సరిపోయేది కాదు అందువల్ల ఉద్యోగాన్ని గురించి అసలు ఆలోచించే ప్రసక్తే లేకపోయింది కాని తను అలా కాదు స్వశక్తిమీద జీవితాన్ని నడిపించాలని కోరిక తప్పకుండా అలాగే చేస్తాడు తనకు తానుగా సంపాయించుకుని బ్రతకటంలో వుండే తృప్తి, ఆనందం ఆలోచిస్తున్న మోహన్ సడన్ బ్రేకు వేశాడు రోడ్డు దాటుతున్న అరవైయ్యేళ్ళ మనిషి కారు ముందు చక్రం కింద వున్నాడు. అప్పటికే జనం పోగయినారు. కారు దిగి మోహన్ అతని దగ్గరకు వెళ్ళి, పక్కకు తీసి పడుకోబెట్టాడు

మోహన్ని చూడగానే రెండు చేతులెత్తి నమస్కరించి, "బాబూ! తప్పు నాదే! నేనేమయినా ఫరవాలేదు కానీ నా బిడ్డ, ఆడకూతురు, ఆ పిల్ల ." మాట్లాడలేకపోతున్నాడతను

"కేసు మీ మీదకు రాకుండా ముందు నాలుగు మాటలు రాయించి సంతకం పెట్టించండి" ఎవరో అన్నారు ముందుచూపుతో

పెద్ద కథ ప్రారంభం!

మోహన్ గబగబ జేబులో నోట్‌బుక్, పెన్ను తీసి, అతను రాంగురూట్లో వస్తున్నప్పుడు ప్రమాదం జరిగినట్లు రాసి, అతనిచేత సంతకం పెట్టించాడు

మరొక పది నిముషాలు ''బాబూ ! నా పిల్ల. ఆడపిల్ల. '' అంటూ నంగినంగిగా మాట్లాడి ప్రాణం వదిలాడు ముసలతను.


ఆ సంఘటన మోహన్ మనస్సును కలచి వేసింది. ''తను పోటీలో గెలుపొందినందుకు సంతోషంగా ఇంటికి వస్తున్నాడు కానీ... ఇదేమిటి ?.. అనుకోని దుర్ఘటన పోయేముందుకూడా తనకు మేలే చేశాడు అతనెవరో.. పాపం అమ్మాయి ఆడకూతురు అంటూ కలవరించాడు వెళ్ళి ఈ విషయం ఆమెకు చెప్పాలి.'' అనుకుంటూ అతను చెప్పిన ఊరికి దారి తెలుసుకుని ముందుకు సాగాడు ''ఆమె. ఆ అమ్మాయి ఇంత ముసలివాడికి కూతురా ? కోడలా ? మనవరాలా ? పెళ్ళయిందా ? వితంతువా ? ఎంత వయసుంటుంది ? ఇంట్లో ఇంకెవరూ లేరా ?'' ఆలోచిస్తూనే పది మైళ్ళ ప్రయాణం అరగంటలో ముగించుకుని ముసలతను చెప్పిన వూరు చేరాడు. పట్నానికి సమీపంలోనే ఉన్నా, ఆ వూరు ఆధునిక నాగరికతకు దూరంగానే వుంది. వూరికి చుట్టూ పచ్చని పంటచేలు, వూరి నిండా పెద్ద పెద్ద తోటలు, ఆ తోటల మధ్య అక్కడక్కడ ఇళ్ళు, వూరు మొత్తం వంద గడప లోపే ! ప్రతి ఇంటిముందు పాడిగేదెలు రోడ్డుమీద కనబడ్డ మనిషిని ఆపి ముసలతని అరాలు తీశాడు మోహన్ !

''అతనా బాబూ ! మా సుబ్బయ్య. అదుగో ! ఆ తిన్నగా పోతే, కొబ్బరితోపుకాడ. కారు ఇవతలే ఆపి కాలినడకన పొండి, ఫర్లాంగు కూడా వుండదు. కొబ్బరితోట సొంతమే ! నాలుగెకరాలు మగతాకి చేస్తున్నాడు ముందు పిల్లాపీచు లేరు. వయసయి పోనాక... అవుమా ! ఇంతకీ మీరెవరు ? ఏం పని మీద వచ్చారు ? ఆడు మీకు తెలుసా ?'' అంటూ వివరాలడగటం మొదలుపెట్టాడు.

అన్నిటికీ ''ఆ... వూ'' అంటూ దాటేసి, ఇంకా ఎక్కువసేపు అక్కడే వుంటే, అసలు సంగతి తెలితే తనో హంతకుడికింద జమకట్టి, ఏ వెట్టుకన్నా కట్టి...'' ఇహ ఆలోచించలేక ''వస్తా !'' అంటూ కారు స్టార్టు చేశాడు

అతను చెప్పినట్లే పెద్ద కొబ్బరితోటలో తెల్లుగడ్డితో వేసిన నిట్టాడి ఇల్లు అది చుట్టు రాతి గోడలు, పెద్దసైజు కిటికీలు, ఒకే ఒక గుమ్మం. ఇంటికి ఒకవైపుగా పాడి గేదెలు, మరొక వైపు ఏవేవో పూలమొక్కలు

మోహన్ కారు దిగి, వెదురు బద్దలతో కట్టిన గేటు తీసుకుని లోపలకు వెళ్ళాడు. గేదెలకు తౌడు పెడుతున్న పదహారేళ్ళ పడుచు వాకిట్లోనే కారు ఆగటం, ముక్కూ మొహం తెలీని మనిషి లోపలకు రావటం గమనించి, చేస్తున్న పని ఆపి, గబగబా



లోపలకు వెళ్ళిపోయి, తలుపు వెనక నుంచుని తొంగి చూసింది బయటకు

ఖరీదయిన బట్టల్లో అందమైన యువకుడు నిల్చుని ఉన్నాడు గుమ్మంలో.

మొహంలో బీదతనం, బేలతనం కొట్టొచ్చి నట్లుగా కనబడుతున్నది. తన్ను చూసీ చూడగానే సిగ్గుతో లోపలకు పరుగెత్తిన ఆ అమ్మాయిని ఏమని పిలవాలి ? ఎలా పిలవాలి ? అని ఆలోచిస్తున్నాడు మోహన్.

అప్పటికి కారు దగ్గర అయిదారుగురు పిల్లా, పెద్దా చేరారు.

"ఏమండీ ?" మెల్లగా పిల్చాడు లోపలున్న అమ్మాయిని ఉద్దేశించి

"ఎవరూ ?" మొహం మాత్రం బయటకు పెట్టి అడిగిందా అమ్మాయి. ఆమె కళ్ళు మిలమిలా మెరుస్తున్నాయ్ !

"నేను ... "

"ఎవరండీ మీరు ?" ఇప్పుడు బయటకు వచ్చి ఎదురుగా నుంచున్నది పదహారేళ్ళపడుచు. పొందికగా వున్న శరీర సౌష్టవం. చేతికి మట్టిగాజులు, చెవులకు మాత్రం బంగారు రింగులు. అతి మామూలు పరికిణీ, ఓణీ అమాయకంగా అతని వైపే చూస్తున్నది

"ఎవరితను ? ఎవరికోసం వచ్చాడు ? ఎవరో కావల్సి అడ్రసు తెలీక ఇటు వచ్చి నట్లున్నాడు మగవాళ్ళు కూడా ఇంత అందంగా వుంటారా ? అబ్బా ! ఆ బట్టలు ఎంత బాగున్నాయో ? అమ్మో ! కారు కూడా వుంది బాగా డబ్బున్నవాళ్ళన్నమాట." ఆలోచిస్తున్నది

"ఎంత బాగుందీ పిల్ల అమాయకంగా వున్న ఈమెకు ఇంత దారుణమైన విషయం చెప్పటం ఎట్లా ? ఇంట్లో ఇంకెవరూ లేనట్లుంది. ఈ మాట విని తట్టుకోగలదా ? ఎంత అన్యాయం చేశాను ఈమెకు అయినా పూర్తిగా తప్పు నాది కాదు. మంచి మనసున్నవాడుకనక పోయేముందు తనదే తప్పని రాసిచ్చాడు అలాంటి ఆయన కూతురు " మోహన్ మనసు పరుగెడుతున్నది నాలిక పిడచగడుతున్నది మాట తడబడుతున్నది

అతని వాలకం చూసి కారు దగ్గరున్న పెద్దవాళ్ళు లోపలికి వచ్చారు

"అయినా తప్పదు విషయం చెప్పితీరాలి" అనుకుని,

"మీ నాన్న .."

"ఆ ! మా నాన్న . ?"

"కారు . "

"కార్లో వున్నారా ? మీ కార్లో మా నాన్న ఎందుకున్నాడు ?"

"కార్లో కాదు కారు కింద " మాట పూర్తిచెయ్యలేకపోతున్నాడు మోహన్

"ఏమిటండీ ! ఏమిటి మీరనేది ?" ఆత్రంగా అడిగింది ఆమె

"ఏమిటయ్యా ! నువ్వు చెప్పేది ?"

"ఎందుకలా నానుస్తావ్ ?"

"జరిగింది చెప్పటానికి భయమెందుకు ?"

"ఆడకూతురు వంటరిగా వున్నట్లుంది

ఎదురు చూపు

చెప్పాల్సిందేదో త్వరగా చెప్పివెళ్ళు. అమ్మాయి, మీ నాన్నొచ్చాడా ?" పదిమంది మగవాళ్ళు చేరారు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

"మీ నాన్నగారు ప్రమాదవశాత్తు నా కారు కింద పడిపోయారు." విచారంగా చెప్పాడు మోహన్

ఆ మాట వింటూనే నేల కూలిపోయింది ఆ అమ్మాయి.

"ఏందెహె ! నువు చెప్పేది" విసురుగా అన్నాడో యువకుడు

"ఏందీ ?! సుబ్బయ్య పోయాడా ?"

"ఈ కబురు చెప్పటానికి వాయస్తావేందయ్యా! కొంప నిలువునా మునిగిపోతేనూ !"

"ఈ కారున్నోళ్లకి కళ్ళు నెత్తికెక్కుతాయ్!"

"ముందు ఆ అమ్మాయి సంగతి చూద్దాం!" అంటూ లోపలకు అడుగువేసి, స్పృహలేకుండా పడి పోయిన ఆమెను మూలనున్న చాప వాల్చి పడుకో బెట్టి, "కాసిని నీళ్ళు తీసుకురండి" అన్నాడు

ఎవరో బయట తొట్లో వున్న చల్లనినీళ్ళు తెచ్చి ఇచ్చారు. బలంకొద్దీ ఆ నీళ్ళు ఆమె మొహం మీద చల్లాడు మోహన్ పది నిముషాల తర్వాత, కళ్ళు తెరిచింది ఆమె వెంటనే లేచి కూర్చుంది ఎవరితోనూ ఏమీ మాట్లాడలేదు ఆమె శూన్యంలోకి చూస్తున్నది. ఆమె వాలకం అక్కడున్న అందర్నీ భయకంపితుల్ని చేస్తున్నది

"అమ్మా ! మాధవీ !" వయసు మళ్ళిన ఒకాయన భుజంపట్టి కుదుపుతూ అన్నాడు

"ఏమిటమ్మా ! ఇలా అయిపోయావ్ ?"

"నాన్న కారు కింద పడ్డాడట, ఎలా వుంది బాబూ !?" ఎవరో అడిగారు

"చనిపోయారు ... "

అక్కడున్న వాళ్ళంతా అతన్నో హంతకుడ్ని కింద జమకట్టి నానా మాటలు అన్నారు

అప్పుడే నిద్రలేస్తున్నట్లు కళ్ళు నులుముకుని "నాన్నా !" అంటూ కేకవేసింది మాధవి.

ఆ తండ్రి కూతురి పిలుపు అందుకోలేని ఏవో లోకాలకు పోతూ, మనసున్న మనిషిని అక్కడకు పంపించాడని ఎవరికి తెలుసు ?

అందుకే నోటికొచ్చినట్లల్లా మాట్లాడారు వాళ్ళు. మాధవి దుఃఖానికి అంతేలేదు మాట మూగబోయింది. మనసు రాయి అయింది. చిల్లులు పడ్డ కుండల్లా వున్నాయి కళ్ళు. ఆమె మనోవేదన జాలువారుతోంది ఆ నేత్రద్వయంలో.

"ఇప్పుడేం చేద్దాం !"

"వంటరిగా ఎలా బ్రతుకుతుంది మాధవి."

"వంటరిగా వున్న ఆడదాన్ని లోకం బ్రతక నిస్తుందా ?"

"పిల్లలు లేరని బెంగ పెట్టుకుని, ఈ పిల్లను కని ఆ తల్లి కన్నుమూసింది ఇన్నాళ్ళూ పెంచి, పెళ్ళీ పేరంటం చెయ్యకుండానే, దిక్కులేని చావు చచ్చాడు ఈయన." వయసు మళ్ళిన ఆయన వాపోయాడు.

అప్పటికి నలుగురైదుగురు ఆడవాళ్ళు, మాధవి చుట్టు కూర్చుని ఒళ్ళు నిమురుతూ ఓదార్పు మాటలు మాట్లాడుతున్నారు

ఆ పరిస్థితిలో ఏం చెయ్యాలో తోచలేదు మోహన్‌కి అందరి ముందు తలొంచుకు నుంచున్నాడు రకరకాల మనుషులు, రకరకాల మాటలు, అందరూ చచ్చిపోయిన మనిషిని గురించి, బ్రతికున్న అమ్మాయికి బ్రతుకుతెరువు ఎట్లాగాని ఆలోచిస్తున్నారు.

"మాధవికి నువ్వే ఓ దారి చూపించాలి" ముందు చూపున్న పాశ్చైవరో అన్నారు.

"మంచివాడు కనక తప్పంతా తనదేనని రాసిచ్చాడు. ఆ అమాయికుడి ఆత్మఘోష పెట్టకు"

"ఈ రెండెకరాల కొబ్బరితోట, తండ్రి తదనంతరం మాధవిదే !" మోహన్ని జవాబు చెప్పనివ్వటంలేదు ఆలోచించుకోనివ్వటంలేదు.

"నీతోపాటే తీసుకెళ్ళు ."

"ఆడపిల్లని ముక్కు మొహం తెలీని మనిషి వెంబడి ఎలా పంపిస్తాం ! ఆ మూడు ముళ్ళు వేసి "

"దానికి ఇదా సమయం " గొంతు పెగుల్చుకుని అన్నాడు మోహన్

"కొన్ని పన్లు సమయమొచ్చిందాకా ఆగవు ఇదీ అంతే !"

"పెద్దవాళ్ళతో సంప్రదించి ... "

"ఈ పెళ్ళికి పెద్దవాళ్ళు ఒప్పకోరు అంత వరకు ఖచ్చితంగా చెప్పగలను నీ మూలంగా మాధవి అనాధ అయింది చేసిన పాపానికి పరిహారంగా పసుపుతాడు కట్టి వెంట తీసుకెళ్ళు ఆ తరువాత నువ్వెట్లా చూసినా, దాని అదృష్టం నీ దయ " అన్నారెవరో.

"ఆడవాళ్ళు మగవాళ్ళ దయమీద ఆధారపడే రోజులు కావు ఇవి అలా చెప్పుకింద తేలులాగా అణగి మణిగి పడుండాలని నా అభిప్రాయం కాదు మాధవికి కొన్నాళ్ళు మీ రెవరైనా సహాయంగా వుండండి" ప్రాధేయపూర్వకంగా అన్నాడు మోహన్


ఎవరి మటుకు వాళ్ళే, మౌనం వహించారు ఎవరు నోరు మెదిపితే, వారిమీద ఆ భారం పడు తుందన్నట్లు, "చూడు బాబూ ! ఎవరి బరువు బాధ్యతలు వారికున్నాయ్ ! చూస్తుంటే చాలామంచి వాడిలాగా ఉన్నావు. నువ్వే ఈమెకు అండగా నిలవాలి నీ మూలంగానే ఈమెకింత ఆపద వచ్చింది అందాన్ని గురించి చెప్పక్కర్లేదు బుద్ధిమంతురాలు, పని పాటలు "

ఆ పరిస్థితిలో ఏం చెయ్యటానికీ తోచటం లేదు అక్కడ ఓ యాభైమంది జనం వున్నారు ఆడా, మగ కలిసి తనొక్కడు గట్టిగా కాదంటే తన నక్కడ నుంచి కదలనిచ్చేటట్టులేరు. ఇలాంటి అమ్మాయిని చేసుకోవాలనే తన అభిప్రాయం కూడా! కానీ . . కానీ

మాధవికి ఒక అభిప్రాయం అంటూలేదు అందులోనూ ఆడపిల్ల అభిప్రాయం తెల్సుకుని దాని ప్రకారం చెయ్యాలని తండ్రిగానీ, 'నా పెళ్ళి నా ఇష్టం' అని మాధవిగానీ ఎన్నడూ అనుకోలేదు పెళ్ళి సంబంధాల గురించి, తను ఇవ్వబోయే కట్న కానుకల గురించి, అవతలవాళ్ళ ఆశ గురించి తండ్రి ఒకటీ, రెండుసార్లు ఎవరితోనో చెప్పటం విన్నది అంతేకాని పెళ్ళిని గురించిన స్వంత అభిప్రాయం ఆమెకు లేదు

కాల్షియంలోపించిన ఎముకలు బలహీనంగా ఉంటాయి. సులభంగా దెబ్బ తింటాయి.

కాల్షియం-శాండోజ్ ఎముకల నిర్మాణాన్ని బలపరుస్తుంది



ఎముకలు కంటికి కనిపించవు. అయినా అవి మీ పిల్లల పెరుగుదలకు, వికాసానికి అతిముఖ్యమైనవి. కాల్షియం ఎముకలలోను, పళ్ళలోను గల అతిముఖ్య పదార్థ భాగం. కాల్షియం లోపం వల్ల ఎముకలలో బలహీనత పెళుసుతనం సంభవిస్తాయి. పళ్ళు వదులై చిల్లులు పడిపోతాయి.

శక్తివంతమైన పళ్ళకోసం, ఆరోగ్యవంతమైన ఎముకలకోసం మీ బిడ్డకి రోజుకు 3-4 వెనిల్లా వాసనగల కాల్షియం-శాండోజ్ బిళ్ళలు ఇవ్వండి. ప్రతి బిళ్ళా కాల్షియంతోపాటు C, D, B_{12}, విటమిన్లతో పటిష్టం చేయబడింది.

మీ బిడ్డడు ప్రతి రోజూ కాల్షియం కోల్పోతాడు. అది తిరిగి సమకూర్చాలి. లేకపోతే అతని పెరుగుదల దెబ్బతింటుంది. మామూలు భోజనం కావల్సినంత కాల్షియం ఇయ్యలేక పోవచ్చు.

ఈ రోజే అతనికి కాల్షియం-శాండోజ్ ఇవ్వడం మొదలు పెట్టండి-ఎక్కువ ఆలస్యం అయిన తర్వాత ఎంత కాల్షియం యిచ్చినా కాల్షియం లోపంవలన కలిగిన హానిని మరమ్మత్తు చేయటం సాధ్యం కాదు.

గుర్తుంచుకోండి. అన్ని కాల్షియం బిళ్ళలు ఒకటేకావు.

కాల్షియం—శాండోజ్ మాత్రమే కావాలని అడగండి. మారుగా యిచ్చే ఏ యితర వాటితోను సరిపెట్టుకోకండి.

కాల్షియం-శాండోజ్— స్విట్జర్లండులోని శాండోజ్ వారిచేత పెంపొందించబడిన అత్యుత్తమమైన కాల్షియం.

గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం కాల్షియం-శాండోజ్®

SANDOZ

daCunha/S-25 Rev/TL

ఎదురు చూపు

అందులోనూ తండ్రి పోయిన దుఃఖంలో ఆమె మనసు మొద్దుబారిపోయింది.

''కష్టసుఖాలంటే ఇలాగే వుంటాయికాబోలు. ఈ పసుపుకొమ్ము కట్టి నీతో తీసుకెళ్ళు. మాకు తృప్తిగా వుంటుంది.'' అంటూ పచ్చనితాడుకు పసుపుకొమ్ము కట్టుకొచ్చి ఇచ్చారు ఎవరో. ''ఏమైనాసరే! ఆమె భారం నీదే''నన్నట్లు చూస్తున్నారంతా అతనివంక

ఇదీ అని చెప్పలేని మొండిధైర్యం వచ్చింది మోహన్‌కి. తన మాట ఏదీ కాదనలేదు ఇంతవరకు అమ్మా, నాన్నా! ఇది మాత్రం ఎందుకు కాదంటారు ? తన సుఖమేగా వాళ్ళకు కావల్సింది తను చేసుకోవాలనుకుంటున్న పిల్లను చేసుకుంటున్నాడు. కాకపోతే పరిస్థితుల ప్రభావంవల్ల ముందుగా పెద్దవాళ్ళకు చెప్పలేకపోతున్నాడు. జనం మధ్యలోనుంచి, నడిచి వెళ్ళి, ఆడవాళ్ళ మధ్య తల వంచుకుని కూర్చొని, కంటికి కడివెడుగా ఏడుస్తున్న మాధవి మెళ్ళో మూడు ముళ్ళు వేశాడు.

''కుర్రకారంటే ఇలా వుండాలి'' ఎవరో అన్నారు

''ఏమైనా రోజులు మారినయ్! ఈనాటి వాళ్ళకు స్వంత ఆలోచన్లు, అభిప్రాయాలూ వుంటున్నాయ్!''

''అందరూ అలాంటివాళ్ళే అనుకోకండి. ఇతను తప్పబుట్టాడు ఈ రోజుల్లో కడుపునిండా తిండి లేకపోయినా భేషజాలు, పిల్లనిస్తామనగానే కొండెక్కి కూర్చోటాలూ మనం చూడటంలేదూ!'' సాగదీశారెవరో

''కారు, గీరు వున్నదంటే బాగా వున్నవాళ్ళయి వుండాలి. ఇంతకీ మాధవి జాతకురాలు.''

తలా ఒక మాటా అంటుండగానే మాధవి చెయ్యి పట్టుకుని తీసుకువెళ్ళి కార్లో కూర్చొబెట్టాడు మోహన్!

''ఏమిటి నా కర్తవ్యం ?'' అన్నట్లు అక్కడున్న వాళ్ళ వైపు చూసింది మాధవి

ఒక వయసు మళ్ళినావిడ కారు దగ్గరకు వచ్చి ''ఇక్కడి సంగతులు నేను చూస్తాను. ముందు నువ్వా ఇంట్లో అడుగుపెట్టు'' అన్నది, చెమర్చిన కళ్ళతో.

మోహన్ కారు స్టార్టు చేశాడు. మరుక్షణం దుమ్ము రేపుకుంటు వెళ్ళిపోయింది నల్లని అంబాసిడర్!

3

క్రితంరోజు వెళ్ళిన కొడుకు ఇంటికి రాకపోయే సరికి సీతారామయ్య దంపతులకి ఆదుర్దాగావుంది

''మీరిట్లా కూర్చోకపోతే, కాస్త పోలీసు రిపోర్టన్నా ఇవ్వకూడదూ?'' అమాయకంగానూ, ఆదుర్దాగానూ అన్నది సుశీలమ్మ.

''పోలీసు రిపోర్టు ఇవ్వటానికి వాడేం పసిపిల్లాడా ? ఏ ఫ్రెండ్సు దగ్గిరున్నాడో ?''

''కారు కూడా తీసుకువెళ్లాడు'' రోజా పేపరు చూసే సుశీలమ్మ ''కొడుక్కు ఏ ప్రమాదం జరగలేదు కదా'' అని ఆందోళనగా అన్నది

ఇంతలో కారు ఆగింది వాకిట్లో! మోహన్ దిగి, ''దిగు! ఇదే మన ఇల్లు'' అన్నాడు మాధవి నుద్దేశించి. మౌనంగా కారు దిగి అతణ్ని అనుసరించింది. ''ఎవరా ఈ కొత్త అమ్మాయి'' అని ఆత్రుతగా చూస్తున్న తల్లిదండ్రుల నుద్దేశించి, ''మీ కోడలు'' అన్నాడు మోహన్!

''అలాగా! లోపలికి తీసుకువెళ్ళు'' అన్నాడు భార్య నుద్దేశించి సీతారామయ్య.

సుశీలమ్మ అయోమయంగా భర్తవంకా, కొడుకు వంకా చూసి, ''రామ్మా! లోపలికి'' అంటూ తీసుకువెళ్ళింది.

''ఇప్పుడు చెప్పు! ఆ అమ్మాయి ఎవరు ?''

''నా భార్య, మీ కోడలు.''

''కన్న తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా చేసుకోవల్సిన అవసరం ఏం వచ్చింది ?''

జరిగిందంతా పూస గుచ్చినట్లు చెప్పాడు మోహన్

అంతా విని, ''చాలా మంచిపని చేశావు'' అని పేపరు తీసుకున్నాడు సీతారామయ్య.

ఈ వాతావరణం మోహన్‌కి ఆశ్చర్యం గొల్పింది. అక్కడివాళ్ళ బలవంతంమీద తనా పని చెయ్యక తప్పలేదు తీరా ఆమెను తీసుకు వస్తున్నప్పుడు మనసులో ఎన్నో ఊహలు మెదిలినయ్!

తను చేసిన పని పెద్దవాళ్ళు హర్షించరేమో అని, ఇలాంటి పిల్లకి ఈ ఇంటి కోడలయ్యే అర్హత లేదని, నీ ఇష్టప్రకారం పెళ్ళి చేసుకునేంత పెద్దవాడివయ్యావా ? అనీ, పెళ్ళంటే నూరేళ్ళ పంట, అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు చూడాలి సంప్రదాయం పాడు ఏమీ అక్కర్లేదా ? అనీ, నువ్వీ ఇంట్లో ఒక్క క్షణం వుండొద్దు! అసలీ గడప తొక్కొద్దు—అంటారనీ ఇంకా ఏవేవో ఊహించాడు తనెంత తెలివితక్కువవాడు ? తల్లిదండ్రుల్ని ఎంత తక్కువగా అంచనా వేశాడు. ఆ సంస్కార హృదయుల పెంపకంలో పెరిగిన తను కాబట్టే మాధవిని పెళ్ళి చేసుకున్నాడు. ఈ ఆలోచన రాగానే ఒక్క క్షణం గర్వం కలిగింది అతని మనసులో. కొడుకు ఆలోచిస్తూ ఇంకా అక్కడే వుండటం చూసి, ''లోపలికి వెళ్ళి స్నానం చేసి టిఫిను తిను.'' అన్నాడు సీతారామయ్య.

తండ్రి మాటతో ఈ లోకంలోకి వచ్చిన మోహన్ తేలిగ్గా గాలి పీలుస్తూ దొడ్లోకి వెళ్ళాడు

మాధవి సుశీలమ్మ కాళ్ళకు దణ్ణం పెడుతుండగా —

''మీ నాన్న నిన్ననే పోయాడంటున్నావు. నన్ను ముట్టుకోకు. ఈ పది రోజులు దూరంగా వుండాలి నువ్వు.'' సౌమ్యంగా అన్నది సుశీలమ్మ.

''అలాగే'' అన్నట్లు తలాడించి, అరుగుమీద చివరగా కూర్చున్నది మాధవి.

స్నానం చేసి, టిఫిన్ చేసి బయటకు వెళ్ళిపోయాడు మోహన్.

అతనలా వెళ్ళిపోయిన తరువాత భర్త దగ్గరకు వచ్చింది సుశీలమ్మ.

జరగరానిదేదో జరిగిపోయినట్లు, అనుకోని ఆపద మీదపడ్డట్లు భర్త ఎదురుగా కూర్చుని, భోరు భోరుమంది. పది నిముషాలదాకా ఆమెనేమీ అడగలేదు ఆయన. కాసేపటికి తనే తెప్పరిల్లి ''ఏమిటండీ ఈ దారుణం'' అన్నది గొంతు పెగుల్చుకుని

''ఇప్పుడేమయింది ?'' ఏమీ తెలీనట్లు అడిగాడు సీతారామయ్య.

''ఇంకేం కావాలి ఇలుగుర్లోనూ పరువూ, మర్యాద ... ''

''పిచ్చిదానా! హడావుడి, ఆదుర్దా పడకు సమస్యకు పరిష్కారం ఆలోచిస్తాను'' సావధానంగా అన్నాడు.

''మిన్ను విరిగి మీదపడితే, ఏమిటండీ ఆలోచించేది?'' కళ్ళు తుడుచుకుంటు అన్నది సుశీలమ్మ

''ప్రతి సమస్యకు ఏదో పరిష్కారం వుంటుంది అప్పుడే మనకు తెలివి, ఆలోచన, ముందు చూపు అవసరం రాత్రిదాకా నువ్వేం అడక్కు — వెళ్ళి నీ పని చూసుకో!'' అంటూ బయటవున్న పూల చెట్ల దగ్గరకు వెళ్ళాడు సీతారామయ్య

ఆయన మనసు మోహన్ ఆ అమ్మాయిని తీసుకువచ్చినప్పటి నుంచి, తెగ ఆలోచిస్తున్నది అనుభవం లేనివాడు తొందరపడ్డాడంటే అర్థం వుంది. తను తేలకూడదు. చాకచక్యంగా వ్యవహారం నడిపించాలి. ఆలోచిస్తు పచార్లు చేస్తున్నాడు.

ఏ పనీ చెయ్యలేకపోతున్నది సుశీలమ్మ. క్రితం రోజంతా కొడుకు ఇంటికి రాలేదని బెంగ, వచ్చిన తరువాత పరిస్థితి ఇది తన కొడుకు ఇంత తెలివి తక్కువ వాడనుకోలేదు. అతడి పెళ్ళి గురించి, రాబోయే కోడలు గురించి ఎన్ని అనుకున్నది ఎంతెంత ఊహించింది. డబ్బుని గురించి, అందాన్ని గురించి, చదువుని గురించి, సంప్రదాయాన్ని గురించి ఎంతెంత సరదాపడ్డది తన వూహాలు తల్లకిందులయినాయ్! తన సరదాలు వాడి మోడైనై!

ఒక్కగానొక్కడు. తన కోర్కెలు మరొకరి ద్వారా తీర్చుకుందామన్నా ఆ అదృష్టంకూడా లేదు మోహన్ ఏకైక సంతానం తనకు. రాబోయే కోడల్లోనే కూతుర్ని చూసుకోవాలని ఎంత ఉబలాట పడ్డది.

అన్యమనస్కంగానే ఆవేళ్టికి అన్ని పన్లు ముగించుకుని మేడమీద పడక గది చేరింది సుశీలమ్మ

అప్పటికే పక్క గదిలో గాఢనిద్రలో వున్నాడు మోహన్ సీతారామయ్య పైకప్పుకేసి చూస్తూ దార్ఘాలోచనలో వున్నాడు

మంచినీళ్ళ చెంబు మంచంకింద పెట్టి, ''ఏం ఆలోచించారు ?'' అన్నది సుశీలమ్మ

తన ప్లాను కొంతవరకు చెప్పాడు. ''కానీ! ఆ తరువాత ఆలోచిద్దాం!'' అంటూ మరొకవైపు తిరిగి పడుకున్నాడు భర్త మాటలకు కొంత మనశ్శాంతి కలిగింది ఆమెకు ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయింది

(ఇంకా వుంది)


ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా
SPECIAL REFILL PACK
Save Re.1
Cadbury's
Bournvita
The tastier food drink
500
Cadbury's
Bournvita
The tastier food drink
500
OBM 6617 TL
మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి.
బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో,
మాల్ట్, పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి.
ఇప్పుడు! ఎంతో పొదుపు పూర్తిగా ఒక రూపాయి
పొదుపు రీఫిల్ ప్యాక్ కొన్నప్పుడు
క్యాడ్బరీస్ బోర్న్‌విటా
దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం



నా ప్రపంచం వికసించింది
...దాన్ని పెంచి పోషిస్తోంది జై కిసాన్

జైకిసాన్ మీ పంటలను పెంచి పోషిస్తుంది, మీ కలల్ని నిజమని నిరూపిస్తుంది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గల జైకిసాన్ శక్తివంతమైన ఎరువులు భూమిలో వెంటనే కరిగి మీ పంటలకు అపారమైన శక్తినీ, తక్షణమైన పెరుగుదలనూ చేకూరుస్తాయి. మీ పైర్లతోపాటే మీ భాగ్యంకూడా వికసిస్తుంది .. మీకు హెచ్చు దిగుబడినీ, దాంతోపాటు హెచ్చు సంపదనూ ఇస్తుంది జైకిసాన్. గుర్తుంచుకోండి, ప్రతి పంటకు, ప్రతి భూమికి అవసరానికి తగిన పాళ్లలో వేయడానికి జైకిసాన్ ఎరువు ఉంది. జైకిసాన్ ఎరువుల విస్తృతమైన శ్రేణిలోంచి మీరు మీకు కావలసినదాన్ని ఎంచుకోవచ్చు.

జై కిసాన్ యూరియా 46.4% నత్రజని అతి తెల్లటిది, అతి స్వచ్ఛమైనది, అతి శక్తివంతమైనది. దీనిలో బైయూరేట్ పాలు అతి తక్కువ (0.5% కంటే తక్కువ). అందుచేత ఆకుల మీద పిచికారి చేయడానికి సురక్షితమైనది. అన్ని పంటలకూ భూమిమీద పై చల్లుగా అనువైన ఎరువు.

జై కిసాన్ యూరంఫాస్ 28:28:0 అత్యధికంగా నత్రజని, ఫాస్ఫేటూ సమానమైన పాళ్లలో గల శక్తివంతమైన ఎరువు. దాదాపు పూర్తిగా నీటిలో కరుగుతుంది. దీనిలోని రెండు పోషక పదార్థాలూ కూడా ఒకే సమయంలో భూమిలో కరిగి పెరుగుతున్న పంటకు అందుబాటులో ఉంటాయి.


జై కిసాన్ సంపూర్ణ 19:19:19 అతి చిక్కనైన కాంప్లెక్స్ ఎరువు. దీనిలో నత్రజని, ఫాస్ఫేటు, పొటాష్‌లు సమానమైన పాళ్లలో ఉన్నాయి. దాదాపు పూర్తిగా నీటిలో కరిగే ఈ ఎరువులో 57% పోషక పదార్థాలున్నాయి. అవన్నీ ఒకే సమయంలో భూమిలో కరిగి పంట వాటిని సులభంగా గ్రహించడానికి వీలు పడుతుంది. పొటాష్ లోపం గల భూములకు జైకిసాన్ సంపూర్ణ ప్రత్యేకించి లాభదాయకమైనది.

జైకిసాన్ యూరంఫాస్, సంపూర్ణ ముఖ్యంగా అధిక దిగుబడి రకపు వరి, చెరకు, కాయగూరలు, పత్తి, జొన్న, గోధుమ మొదలైన పంటలకు బాగా అనువైనవి. అంతేకాదు, కాఫీ, తేయాకు లాంటి తోట పంటలకూ, మామిడి, కమలా, నారింజ, అరటి మొదలైన పండ్ల తోటలకూ కూడా ఎంతో అనువైనవి.

జై కిసాన్ సౌభాగ్య 14:35:14 నత్రజని, పొటాష్‌లు దీనిలో సమానమైన (ఒక్కొక్కటి 14%) పాళ్లలో ఉన్నాయి. పైగా 35% ఫాస్ఫేటు కూడా ఉంది—అంటే మొత్తం 63% పోషక పదార్థాలు ఉన్నాయన్నమాట. ఫాస్ఫేటు హెచ్చుగా ఉండటం వల్ల జైకిసాన్ సౌభాగ్య ముఖ్యంగా వేరుశనగ, ఇతర నూనె గింజల పంటలకూ, పప్పు దినుసుల పంటలకూ బాగా అనువైనది. దుంపజాతి పంటలైన బంగాళాదుంప (ఆలుగడ్డ), పసుపు, కందమూలం, ఉల్లి మొదలైనవాటికి కూడా ఎంతో మంచిది. చెరకు, పత్తి పంటలకూ, ఏలకులు మొదలైన తోట పంటలకూ కూడా ఉపయోగకరమైనది.

జై కిసాన్ డయంఫాస్ 18:46:0 డయంఫాస్ 18:46:0 లో 18% నత్రజని, 46% ఫాస్ఫేటు ఉన్నాయి. అత్యధికంగా పాళ్లు కలిగిన కాంప్లెక్స్ ఎరువు అయినందువల్ల తక్కువ పరిమాణంలో వేస్తే చాలు. అందుచేత ఖర్చుకూడా చాలా తక్కువ. ఈ ఎరువు ప్రత్యేకించి, హెచ్చుగా ఫాస్ఫేట్ కావలసిన పంటలకు అంటే వేరుశనగ, పప్పు దినుసులు, నూనె గింజలు మొదలైన వాటికీ, పసుపులాంటి దుంపజాతి పంటలకూ అనువైనది. చెరకు, పత్తి పంటలకు కూడా మంచిది.

జై కిసాన్ ఎరువులు-అత్యంత శక్తికీ, సత్వర పెరుగుదలకూ



జువారి-అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: కర్నూలు, సికింద్రాబాద్, బెంగుళూరు, హుబ్లి, కొంకణ్, నాగపూర్, పూనా.
మీ జైకిసాన్ ఎరువుల్ని జువారి వారి పసుపు పచ్చ దుకాణాల్లో కొనుక్కోండి.





కొక్కొరొకో

"నంద"



సూర్యుడు పశ్చిమాద్రిలోకి జారుకుంటున్నాడు.

వడివడిగా వెళుతున్నాడు శ్రీరాం ఆ వీధిలో. తలెత్తి ఎటువైపూ చూడ్డం లేదు. ఆ వీధంటే శ్రీరాంకు నచ్చదు. కాని తప్పని పరిస్థితియై వెళుతున్నాడు. ఎప్పుడూ, చుట్టూ అయినా మెయిన్‌రోడ్‌లోనే ఇంటికి వెళ్ళేవాడు.

అలసిపోయాడు శ్రీరాం. చుట్టూతా వెళ్ళలేక, అంత దూరం నడిచే ఓపిక లేక, దగ్గరి దారని ఆ వీధిలో వెళుతున్నాడు.

"వస్తారా ?"

శ్రీరాం తలెత్తలేదు.

"ఏమండీ ! వస్తారా ?" మళ్ళీ పిలిచిందో గొంతు.

అయినా అటువైపు చూడలేదు. వేగంగా మరో నాలుగడుగులు వేశాడు.

"ఇలా రండి !"

కొంచెం ముందుకు వెళ్ళాకనే వెనక్కు చూశాడు. వాకిళ్లలో నిలబడి చూస్తున్నారు అమ్మాయిలు.

తల వెనక్కు తీసుకొని నడవసాగాడు. సందు మలుపు వచ్చింది.

"ఏమండీ ! వస్తారా ?" అన్న పిలుపు హఠాత్తుగా దగ్గరలో వినబడింది.

తలెత్తి చూశాడు శ్రీరాం.

ఓ పదునెనిమిది సంవత్సరాల అమ్మాయి నిలబడి తనవైపే చూస్తున్నది. తను తలెత్తడం చూసి కిసుక్కున నవ్వింది. ఎందుకో శ్రీరాంకు మాట్లాడాలనిపించింది. ఏదో తెలియని మమత అంకురించింది. ఆమె ముఖంలో పసితనం గోచరించింది. అందుకే ఆగాడు.

"ఏమండీ మిమ్మల్నే. ఇలా రండి," అందా అమ్మాయి అదో మాదిరిగా చూస్తూ. "వెళదామా ! వద్దా !" అన్న సందిగ్ధానంతో అలాగే నిలబడి ఆలోచించసాగాడు శ్రీరాం. చివరికి వెళ్ళడానికే నిర్ణయించుకున్నాడు.

ఆమెవైపు కదిలాడు. ఇంటిలోకి వెళ్ళింది. వెనుకనే తనూ వెళ్ళాడు ఇంటిలోకి. ఆమె మంచామీద కూర్చుంటూ "వచ్చి ఇలా కూర్చోండి" అంది.

అలాగే నిలబడి ఇల్లంతా ఓసారి కలయ చూశాడు. గది చిన్నదిగా ఉంది. గోడలకు సున్నం వేసి ఎన్నాళ్ళయిందో, గోధుమ కలర్‌లో ఉన్నాయి. ఓవైపు బట్టలు వేసి ఉన్నాయి

దండెంకు. మంచంవైపు చూశాడు. మాసి ఉన్న దుప్పటి పరచి ఉంది. ఓ వైపు రెండు దిళ్ళు నూనెజిడ్డుతో నల్లగా ఉన్నాయి.

అమ్మాయి వైపు చూశాడు. బ్లూ నైలెక్స్ చీర కట్టింది. అదే రకం జాకెట్ తొడుక్కొని ఉంది. వయసుకు పదునెనిమిదే ఉన్నా ఇంకా పెద్ద వయస్సమ్మాయిలాగ కనబడుతోంది. అంతలావూ కాదు సన్నమూ కాదు. సుమారు నాలుగడుగుల ఏడంగుళాల పై ఉంటుంది. మనిషి పుష్టిగా ఉన్నా, కళ్ళక్రింద కనీకనిపించని నల్లటి పొర ఏర్పడి ఉంది. ముఖానికి పౌడర్ అంటించి ఉంది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు. తొందరగ రండి" తొందరచేస్తూ పిలిచింది. మూలకు ఉన్న స్టూలు దగ్గరకెళ్ళి దానిపై కూర్చున్నాడు శ్రీరాం.

"ఎందుకు అక్కడ కూర్చున్నారు? ఇక్కడకి రారా!" సందేహంగా అడిగింది అమ్మాయి.

"వద్దు. ఇక్కడే కూర్చుంటాను" అన్నాడు ఆ అమ్మాయివైపు చూస్తూ.

"మరెందుకు వచ్చారు?" అడిగింది కాస్త కోపంతోకూడిన గొంతుతో. "వచ్చిన బేరం ఇలాంటిదేంరా బాబూ. డబ్బు గిట్టుబాటు అయ్యేటట్టుగా లేదు" అనుకుంది మనస్సులో.

"నీతో మాట్లాడాలని వచ్చాను."

"మాట్లాడ్డానికైతే బయట చాలామంది దొరుకుతారు. ఇక్కడిదాకా ఎందుకు రావాలి?" ప్రశ్నించింది ఇతనెక్కడి మనిషను కుంటూ.

"నీవనుకున్నట్లుగా ఆ ఉద్దేశ్యంతో రాలేదు. పోతే బయట నీలాంటి అమ్మాయిలు కనబడరు. కనబడినా మాట్లాడ్డం కుదరని పని. అందుకే నిన్ను కొన్ని ప్రశ్నలడుగుతాను. సరిగ్గా సమాధానం చెప్పు చాలు" అంటూ జేబులోనుండి రెండు పదులు తీసి "ఇదిగో అమ్మాయ్ తీసుకో" అన్నాడు చేయి చాపుతూ.

ఆమె ముఖం సంతోషంతో వెలిగిపోయింది. చిరాకు మాయమయ్యింది. మంచంమీదనుండి లేచివచ్చి డబ్బు తీసుకుంది. "అడగండి" అంది వెళ్ళి మంచం చివర కూర్చుంటూ.

"నీపేరేమిటి? మీదే ఊరు?"

"ఉమా! మావూరు వెంకటగిరి. చిన్న పల్లెటూరు."

"నా వూరు పేరుతో ఇతనికేంటో!" అయినా ఈ వృత్తిలో ఉన్న మాలాంటి వారికి అసలు పేర్లు ఊర్లు ఎప్పుడో మారిపోయి ఉంటాయి. అమ్మ "రంజనీ" అంటూ ఎంత మధురంగా పిలిచేది. ప్చ్! తనకా అదృష్టం లేదు. నిజానికి వూరు వెంకటగిరి కాదు. సత్తెనపల్లి, అనుకుంది మనస్సులో.

"మీ వారెవరయినా ఉన్నారా?"

"ఎవ్వరూ లేరు"

"హూం! అందరూ ఉన్నా లేనిదాన్ని. వారి ఆప్యాయత, అనురాగం అందుకోలేని దురదృష్టవంతురాల్ని. ఇదంతా చేజేతులా చేసుకున్న ఫలం అనుభవిస్తున్నది తను," మనస్సులో అనుకుంటూ కళ్ళల్లో నీరు రాగా కొనగోటితో తుడుచుకుంది.

"అయితే ఎలా ఈ వృత్తిలో చేరావు?" అడిగాడు శ్రీరాం. ఆ అమ్మాయి కళ్ళు తుడుచుకోవడం చూసి "పాపం! గతాన్ని జ్ఞాపకం చేశాను. అయినా తప్పదు" అనుకున్నాడు.

మెల్లగా ప్రారంభించింది. "నాకు పట్టణాలు అంటే ఇష్టం. ఎప్పుడు పట్నంలో ఉండాలని అనుకునేదాన్ని. ఒకనాడు సినిమా చూడ్డానికి నా స్నేహితురాలు, నేను పట్నం వెళ్ళాం. సినిమా చూస్తున్నాం. ఇంతలో గలాటా జరిగింది. పోలీసులు వచ్చారు. అంతా గలబాగా ఉంది. ఆ హడావుడిలో బయటికి పరుగెత్తాను. అంతా చీకటి. లైట్లు లేవు. నా చేయివెవరో పట్టుకొని పరుగెత్తు అన్నారు.

నా స్నేహితురాలనుకొని పరుగెత్తాను. ఆయాసం వచ్చి ఓ లైటు స్తంభంకాడ నిలబడి, నా చేయి పట్టుకున్నవైపు చూసి ఉలిక్కిపడ్డాను. ఎవరో అమ్మాయి. నాకు తెలియదు.

"ఎవరు నీవు? మా కమలేది" అడిగాను భయంగా.

"నీ ప్రక్కన కూర్చున్న అమ్మాయి కదూ! అయితే మా చెల్లెలు పట్టుకొని ఉండగా చూశాను సినిమాలో. మా యింటి దగ్గరుంటుంది, వెళదాము పద" అందా అమ్మాయి.

నేను ఆమె వెంట వెళ్ళాను. ఓ యింటికి తీసుకవెళ్ళింది. వాకిట్లోనే ఓ యిద్దరు మగాళ్ళు అదోలా చూస్తూ వెళ్ళారు. నాకు భయం పట్టుకుంది. నా స్నేహితురాలు లేదక్కడ. అది 'సానికొంప'ని తర్వాత తెలుసుకున్నాను. నన్ను నిర్భంధించి నాశనం చేశారు. అక్కడినుండి తప్పించుకోవాలని ప్రయత్నించాను. ఫలితం వాళ్ళు హూనమయ్యేట్లుగా చావబాదారు. అలా ఇందులోకి ప్రవేశించాను. ఏ ముఖం పెట్టుకొని ఇంటికెళ్ళాలి. ఒకటిన్నర సంవత్సరమయ్యింది ఈ జీవితం సాగించి." అంటూ తనగురించి చెప్పడం ఆపింది.

"చూడమ్మాయ్! ఇంత కాలం ఈ బ్రతుకు బ్రతికావు. ఇలా ఎంత కాలం గడుపుతావు. నీయొక్క హంగు పొంగు ఉన్నంతవరకు బ్రతుకు గడుస్తుంది. నీకంటూ ఓ జీవితం ఉండదు. ఆ తర్వాత నీ జీవితం ఏమిటి అని ఆలోచించావా?"

శ్రీరాం మాటలు విన్న తర్వాత ఆత్మ విమర్శ చేసుకోసాగింది ఉమ.

'ఏమిటి! తనకొక బ్రతుకా!? ఇంతవరకు ఆలోచించలేదే! రాత్రిళ్ళు మత్తులో ఒళ్ళప్పగించి డబ్బు సంపాదించుకోవడం, ఉదయం ఏ పన్నెండుకో నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని భోజనం చేయడం, ఆ తర్వాత మళ్ళీ మామూలు జీవితం సాగించడంతోనే గడిచిపోతున్నాయి రోజులు. ఈయిన అడిగేంత వరకూ తన బ్రతుకేమిటో, తనేమయిపోతానో ఆలోచించలేదు ఈనాటివరకు., మనసులో పేరుకపోయిన అజ్ఞానపు పొరలు మెల్ల మెల్లగా కరిగిపోసాగాయి. వాస్తవం తెలుసుకొనేసరికి వణికిపోయింది ఉమ.

అవును! ఈ బాబు ముందు తను బ్రతుకుతున్న తుచ్ఛమైన జీవితం చెప్పి మనసులోని బరువు దించుకోవాలి.

"బాబు! మీరడిగేంతవరకు ముందేమిటి? అని ఆలోచించలేదు. కాని ఈ బ్రతుకులో ఒకటిన్నర సంవత్సరం అవధిలో ఎందరినో చూశాను. మొదటిలో అదోరకం మత్తులో గడిచిపోయాయి రోజులు. ఆ తర్వాత విసుగు పుట్టింది. కొందరు నీచాతినీచంగా నాతో గడిపేవారు. ఆ బాధను మరచిపోవాలని త్రాగుడు కూడా అలవాటు చేసుకున్నాను. ఒక్కోసారి అనిపించేది – ఇలాంటి బ్రతుకు బ్రతికేకన్నా చస్తే మంచిదని.

కాని బాబూ! చావడానికి కూడా ధైర్యం కావాలి. ఆ పని చేయడానికి ధైర్యం చాలేది కాదు. అందుకే చావలేక బ్రతుకుతున్నాను. ఈ వృత్తిలో అమాయకులను, మామూలు మనుషులను, దుర్మార్గులను ఇలా ఎంతో మందిని చూశాను. కాని ఒక్కరూ .. ఒక్కరూ మీలా నిలదీసి 'ఏమిటి ఈ బ్రతుకు? ముందు నీ జీవితం ఏమిటి?' అని అడిగే వారు లేకపోయారు.

బాబూ! ఈ బ్రతుకు చాలా ఘోరం బాబూ! మాలాంటివారికి రాని సుఖవ్యాధు లంటూ ఉండవు. వాటిని పోగొట్టుకోడానికి ఎంతో డబ్బు ఖర్చు చేసుకొనేవాళ్ళం. నిండా ముప్పై ఏళ్ళు కూడా నిండని ఇద్దరు ముగ్గురిని చూశాను. వారి జీవితాలు చితికి పోయి రోగాలతో బ్రతుకు ఈడ్వలేక హీనంగా చూపబడుతూ, దౌర్భాగ్యంగా చచ్చారు. అబ్బా! తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు గగ్గుర్లుపొడుస్తాయి. అప్పుడు అంతగా పట్టించుకోలేదు.'' చెప్పి ఆగింది. లేచివెళ్ళి మూలనున్న కుండలో నీళ్ళు ముంచుకొని త్రాగింది.

మళ్ళీవచ్చి మంచంపై కూర్చొని ప్రారంభించింది.

''బాబూ! అప్పుడు నాకా సంఘటన, దాని పరిణామం తెలిసింది కాదు. ఇప్పుడు మీరు — తర్వాత నీ జీవితం ఏమిటి? అడిగేంత వరకూ నాకు తెలిసింది కాదు.

వద్దు బాబూ! ఏ ఆడదానికీ ఈ నరకం వద్దు. కాలుజారితే ధైర్యంగా నిలబడి బ్రతుకు దిద్దుకోవాలి. లేదా చావనైనా చావాలి.

బాబూ! నేను ఈ జీవితం నుండి బయటకు వస్తే మంచిగా బ్రతకడానికి అవకాశం దొరుకుతుందంటారా?'' అడిగింది ఆత్రుతగా, ఆశగా.

''చూడమ్మా! ఈ సంఘం మొదట నీలాంటివారిని చూసి కుక్కలా అరుస్తుంది. ఎదురుతిరిగి తరిమితే పారిపోతుంది. అలాగే నీవు మనస్ఫూర్తిగా మారగలిగితే, నీవు బ్రతకడానికి నేను సహాయం చేయలేకపోవచ్చు. కాని బ్రతికే దారిమటుకు చూపగలను.

నాకు తెలిసిన ఓ ధర్మాత్ముడు ఉన్నాడు. చాలా దూరంలో, మారుమూల పల్లెలో ఊరికి చివరగా చిన్న ఆశ్రమం లాంటిది ఏర్పాటుచేసి, దారి తప్పిన నీలాంటివారికి చేయూత నిస్తున్నాడు.

అక్కడ ఎవరికి తెలిసిన పనులు వారు చేస్తుంటారు. చదువు రానివారికి చదువు నేర్పించి, విశాల విశ్వంలో స్వతహాగా బ్రతకడానికి ధైర్యం కలిగిస్తారు.

నీకు వెళ్ళాలని, ఈ బ్రతుకు మరచిపోవాలని, మంచి మనిషిగా మారాలని ఉంటే అక్కడికి వెళ్ళేందుకు అడ్రసు ఇస్తాను. వెళితే వెళ్ళు. లేదా నీ యిష్టం.'' చెప్పడం ఆపి జేబులోనుండి డైరీ తీసి అడ్రసు వ్రాసి, రెండు పదుల నోట్లు తీసి ''ఇదిగోనమ్మా

కొక్కొరొక్కో

అడ్రసు, ఖర్చుకు డబ్బు'' అంటూ చేయి చాపాడు.

ఆమె లేచి మౌనంగా అందుకుంది అడ్రసు కాగితాన్ని, డబ్బును.

లేచాడు శ్రీరాం. ''వస్తానమ్మా, ఆ దేవుని ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నాను. వస్తాను. మంచి జీవితాన్ని కోరుకో. మనసులోని మాలిన్యాన్ని శుభ్రపరచుకొని మల్లెపూవులాంటి మనస్సుతో నీ ఆశయం ప్రారంభించు. వెళ్ళివస్తాను. మళ్ళీ ఎప్పుడు కలుసుకోవాలో ఆ దేవుని నిర్ణయం ప్రకారం జరుగని'' అంటూ బయటికి వచ్చాడు.

సొంత డబ్బా!

నీ కంటి గ్లాసులో
ప్రపంచ సముద్రాన్ని
గిరగిరా తిప్పేస్తావ్.
నీ గుండె కంటితో
ముల్లోకాల అంచుల్నీ
ముడివేస్తావ్!
నీ గదిలో నువు తిరుగుతూనే
జగాలను మేల్కొల్పుతావ్
సుఖదుఃఖా ద్యనుభూతులకు
అక్షరాల ఆహారం—అందంగా తినిపిస్తావ్
కవీ — నువ్వే నువ్వు —
నీ జన్మే — జన్మ...

— అడబాల

అతని వెనుకనే ఆమెకూడా వచ్చింది. వాకిలిలో నిలబడి అతను వెళ్ళేవైపే చూస్తూ ''ఎంత గొప్ప హృదయం!'' ఓ అభాగ్యురాలి కష్టగాథ విని చేయూత నివ్వడానికి ప్రయత్నిస్తున్నాడు.

మమ్ములను చూడగానే వెకిలి చూపులతో, అసహ్యమైన మాటలతో పలకరించి, తమ పని జరుపుకపోతున్నవారిని ఎంతోమందిని చూసింది తను. కాని ఇలాంటి మనిషిని చూడ్డం ఇదే మొదటిసారి

ఇలాంటివారినిచూసేనేమో ''మానవుల్లో కూడా మహనీయులు వుంటారు''ని అంటుంటారు అనుకుంటూ అతను వెళ్ళినవైపు చేతులెత్తి నమస్కరించింది.

అప్పటికే శ్రీరాం కనుమరుగయ్యాడు. ఇంటిలోకి వచ్చింది. శ్రీరాం కూర్చున్న స్టూలు వంక ఆరాధన పూర్వకంగా చూడ సాగింది. మెల్లగా స్టూలుదగ్గరికి నడిచింది. ఆప్యాయంగా చేతులతో తడిమింది హృదయం తీయ్యటి బాధతో మూలగలేదు. ఎవరినో ఆత్మీయుడిని కలుసుకున్నంత ఆనందం కలిగిందామెకు.

''చిన్నప్పుడే పెద్దవారి మాట వినక తెలిసీతెలియని వయస్సులో మొగపిల్లలతో తిరిగింది. అలాతిరుగుతూనే కన్యత్వాన్ని పోగొట్టుకుంది. అది అలవాటుగా మారి ఇంటిలోని వారికి తలవంపులు తెచ్చింది. ఆ తరువాత వారి దగ్గర ఉండలేక ఇలా దూరంగా వచ్చింది. ఉన్న ఊరిలో అభాసుపాలయి పెళ్ళి అయ్యే యోగ్యత పోగొట్టుకుంది.

ఇంటిలోనివారు ఎంతగానో ప్రయత్నించారు. తను బంధీనలకు బానిస అయి వదులుకోలేకపోయింది. చివరకు అందరూ అదోలా చూడ్డం, ఇంటిలోని వారు పరువు పోగొట్టిందన్న కోపంతో సూటి పోటి మాట లనడం సహించ లేకపోయింది.

అందుకే ఇంతదూరం వచ్చి ఈ రంగుల వలలో ఇరుక్కొని నరకం అనుభవించసాగింది ఇలాంటి నికృష్టపు జీవితాన్ని ఆ బాబుకు చెప్పలేక కట్టుకథ చెప్పింది. ఆ బాబునుండి సానుభూతి సంపాదించుకుంది. తాను చెప్పింది అబద్ధము అని ఆ బాబుకు చెప్పలేక పోయింది, చివరికయినా!''

అనుకుంటూ మెల్లగా స్టూలు ప్రక్కన కూర్చుని తల దానిపై పెట్టి కళ్ళు మూసుకుంది. అలాగే ఉండి పోయింది తృప్తిగా, హాయిగా ఉమ కాని రంజని.

* * *

కోడిపుంజు ''కొక్కొరొకో!'' అని కూసింది. ఆ అరుపుకు ఉలిక్కిపడి మేలు కుంది రంజని. తను ఎక్కడ పడుకుందో చూసుకుంది. స్టూలు ప్రక్కనే నేలపై పడుకునుంది.


''అబ్బా! ఎన్నాళ్ళయ్యింది, ఇంత మంచి నిద్రచేసి. ఇది ఇలాగే శాశ్వితంగా ఉండేలా చేసుకోవాలి. అది తన చేతిలోని పనే

అవును. ఈ ఉషోదయమే కావాలి తన బ్రతుకుకు ఆశా కిరణం. మళ్ళీ మంచి మార్గంలో పయనించాలి.



కావాలి నాకపుడు టోస్టెడ్
పొగాకు కమ్మదనం.

టోస్టెడ్ రుచి ఇపుడు మరింత
మృదువు. నాకలాగే ఇష్టం మరి!



ప్రపంచమంతటా లక్షలాది మంది ఆనందించే టోస్టెడ్ పొగాకు కమ్మని రుచిని మీరుకూడా ఆస్వాదించండి. ఇప్పుడు ఘాటు లేకుండా మరింత మృదువుగా చేయబడి మీ పొగ-త్రాగే ఆనందం కోసం చార్‌మినార్ ఫిల్టర్‌లో మేళవించబడింది.

చార్‌మినార్ ఫిల్టర్


CHARMINAR

STATUTORY WARNING:
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

చట్టబద్ధమైన హెచ్చరిక:
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం

ముఖ్య విక్రేత : ఎమ్ కె ట్రేడర్స్, సంగారెడ్డి

Contract-CF-1AC-TL



కొక్కొరొకో

ఈ నాటితో ఈ జీవితం ఒక పీడకలలా మరచిపోవాలి. ఈనాటి నుండి తను ఉమ కాదు, రంజని.

మధ్యలో వచ్చిన ఉమపాత్ర నాటకంలోని వేషంలా, నాటకం ముగియగానే రంగు కడిగేసుకున్న పాత్రలా కడిగేసుకోవాలి.'' అనుకుంటూ గుప్పెడు తెరచింది. రెండు వధ్యలు, అడ్రసు కాగితం అలాగే వున్నాయి.

వాటిని కళ్ళకద్దుకొని, శ్రీరాంను మనస్సులో తలచుకొని నమస్కరించింది. లేచి తనకున్న మంచి చీర, జాకెట్టు, ఓ రెండు జతలు తీసుకొని చేతి సంచిలో పెట్టింది. చేతిలోకి తీసుకొని తలుపు దగ్గరకు నడిచింది.

మెల్లగా తలుపు తెరిచింది. తూర్పున ఆకాశం ఎర్రని సింధూరపు రంగులో లేతగా ఉంది. బాలభానుడు తన లేత కిరణాలను పుడమిపైకి ప్రసరించడానికి ఆయత్తమవుతున్నాడు.

ఆ బాలభానుని లేత కిరణాలు మెల్ల మెల్లగా చీకట్లను పారద్రోలుతూ చొచ్చుక వస్తున్నాయి. ఆ కిరణాలు విశ్వం అంతటా పరచుకుంటున్నాయి.

లేత కిరణాలు మెల్లగా వచ్చి సోకాయి రంజనిని. మనస్సు నిర్మలంగా, స్వచ్ఛంగా ఉంది రంజనికి.

చేతులు రెండూ జోడించి బాలభానునికి నమస్కరిస్తూ ''భగవాన్ నీయొక్క ఉషోదయంలా నా బ్రతుకులో చల్లని కిరణాలు ప్రసరించాలని వేడుకుంటున్నాను. కొత్త జీవితం ప్రసాదించు'' అనుకుంది.

చేతిలో సంచితో తూర్పు దిక్కుగా నడక సాగించింది. ''కొక్కొరొకో'' అంటోంది కోడి. ఇంకా ఆ పేటలో ఎవరూ మేలుకోలేదు. రాత్రంతా అలసిన అభాగ్యులకు తెల్లవారేది ఎప్పుడో! అందుకే అంతటా నిశ్శబ్దంగా ఉంది.

రంజని ముందు ఎడుస్తుంటే ఆమె నీడ పాదవుగా ''నీకు అండగా, తోడుగా నేనుంటాను'' అన్నట్టుగా ఆమె వెంటనే కదలసాగింది. బ్రతుకు మీద ఆశతో ఉషోదయంలో ఉషస్సులా సాగిపోయింది రంజని. ★



'కొండవీటి సింహం'లో యన్.టి. రామారావు, శ్రీదేవి ↑ 'జీవిత రథం'లో శోభన్, రతి →



"విశేషాలేమున్నాయ్! చినబాబుగారు నా మీద ముచ్చటమీద ముచ్చట పడుతున్నారు!" వల్లమాలిన సిగ్గుతో జవాబిచ్చింది.

"ముచ్చట ఇప్పుడేంటి? అప్పుడే పడ్డారుగా? ఇప్పుడేం పడ్డారు?" కుటుడు కుతూహలంతో అడిగాడు

"పెళ్ళి. " అని మధురవాణి అన్నదో — లేదో "ఆఁ. పెళ్ళా!" అంటూ లవకుశులు తెల్లబోయారు

"ఏం? కాకూడదా?" మధురవాణి గోముగా అడిగింది

"కావచ్చు కాని, పెద్దవాళ్ళు ఒప్పుకోవాలిగా?" తెలివిగా ప్రశ్నించాననుకున్నాడు లవుడు

మధురవాణి నిర్లక్ష్యంగా "చినబాబుగారు ఒప్పుకున్న తర్వాత పెద్దవాళ్ళు ఒప్పుకుంటే నాకేం, ఒప్పుకోకపోతే నాకేం? అబ్బా! నిలబడి నిలబడి నా కాళ్ళు లాగేస్తున్నాయ్!" అని సోఫాలో కూలబడింది.

లవకుశులు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించే సురేష్ ప్రొడక్షన్స్ "ప్రేమ మందిరం" చిత్రానికి డి. రామానాయుడు నిర్మాత.

సంసార స్వప్నం

శోభన్‌బాబు, శారద, ప్రకాష్, సత్యనారాయణ, నిర్మల ముఖ్య భూమికలు నిర్వహించే ఉషశ్రీ వారి హాస్య ప్రధాన చిత్రం "సంసార స్వప్నం"కు పి. చిన్నపరెడ్డి కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చి సమర్పిస్తారు షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభమై, నవంబర్‌కు పూర్తవుతుంది. ఎం జె ప్రభాకరరెడ్డి నిర్మాత.



వివేకా ఫైన్ ఆర్ట్స్

జీవితరథం

ఈస్ట్‌మన్ కలర్



స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాతలు: జి. గోపీమురళి, 'జ్యోతి' కుమారస్వామి సంగీతం: చక్రవర్తి


శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంచిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకు చేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
Colgate
సంపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ టైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు



మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు

మీ బట్టలకు కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం—క్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది-సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.



దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి :

మరే ఇతర డిటర్జంట్ బార్‌తోనైనా ఉతికినది



సూపర్ రిన్‌తో ఉతికినది

సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్-RIN. 35-2316 TL



'ప్రేమ నక్షత్రం'లో సులక్షణ, సుధాకర్

సినిమా

జతగాడులో ఎడబాటు

లక్ష్మి (జయప్రద), లక్ష్మీపతి (నాగభూషణం)ని కలుసుకొని, తన తండ్రికి జబ్బు చేసిందని చెప్పింది. అందుకాయన "నేనింతటివాణ్ణి కావడానికి కారణం ఆ రంగడు. వాడికి సహాయం చెయ్యడం నా విధి. వెంటనే వాణ్ణి మద్రాసుకు తీసుకెళ్లే ఏర్పాటు చెయ్యి. వాడు ఆరోగ్యంగా నవ్వుతూ తిరిగొచ్చేదాకా అయ్యే ఖర్చంతా నేనే భరిస్తాను," అన్నాడు.

"మీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేం, బాబుగారూ! స్నేహితుడికి ఇంత సాయం చేస్తున్న మిమ్మల్ని ఆ భగవంతుడు చల్లగా చూస్తాడు బాబుగారూ!" అంది లక్ష్మి.

"చూడమ్మా... నేను చేసే ఈ సహాయానికి ప్రతిఫలంగా నువ్వు నాకో సహాయం చెయ్యాలి... నా కూతురు శాంతి నీకు తెలిసే ఉంటుంది."

"తెలుసు బాబుగారూ! చిన్నతనంలో కలిసి చదువుకున్నాంగా?"

"అందుకే నీ సహాయాన్ని అర్థిస్తున్నానమ్మా... ఇంత కాలానికి నా శాంతికి ఓ మనిషి నచ్చాడు."

"అయితే, ఇక సమస్య ఏముంది, బాబుగారూ! ఇద్దరికీ ముడి పెట్టేస్తే సరి."

"ఉన్న సమస్యంతా అక్కడే ఉందమ్మా. వాళ్ళిద్దరికీ ముడి పెట్టాలంటే – ఒక బ్రహ్మ ముడి అడ్డం వస్తోంది. శాంతి కోరుకునేది ఎవర్నో తెలుసా? గోపీని."

లక్ష్మి కళ్ళెదుట అగ్నిపర్వతం బ్రద్దలయినట్లయింది.

లక్ష్మీపతి అర్థించసాగాడు: "అతమా, మీరిద్దరూ మనసులు ఇచ్చి పుచ్చుకున్నారని, పెళ్ళి చేసుకోవాలనుకున్నారని నాకు తెలుసు. కాని, నా శాంతికి ఒక అండ దొరకాలంటే, నా గుండెల్లో నిండిన బరువు తగ్గాలంటే, నువ్వు గోపీని మర్చిపోవాలి. అంతే కాదు; మీ నాన్నకి ఆపరేషన్ జరిగి వాడు మళ్ళీ బతికి బయటపడాలంటే, గోపీకి శాశ్వతంగా దూరమైపోవాలి."

"బా...బు...గా...రూ...! అలాగే, బాబుగారూ! నా నిర్ణయం ఇద్దరు తండ్రుల బాధను తీరుస్తుందంటే – అలాగే... శాంతి పెళ్ళికి వెంటనే ముహూర్తం పెట్టించండి... చిన్నతనంలో నక్షత్రాలను కోసుకొని, తలలో తురుముకోవాలని ఆశపడ్డాను. ఆ ఆశ ఎలా తీరలేదో – ఒక మంచి మనిషికి ఇల్లాలిని కావాలనే కోరికా అలాగే తీరలేదనుకుంటాను. గోపీని మర్చిపోతాను... శాశ్వతంగా మర్చిపోతాను..."

చెమ్మగిల్లిన లక్ష్మి కళ్ళను లక్ష్మీపతి చూడలేకపోయాడు.

బోయిన సుబ్బారావు దర్శకత్వంలో పి. వి. కృష్ణప్రసాద్ నిర్మించే చందమామ పిక్చర్స్ "జతగాడు" జూలై విడుదల. ★

హిందీ చిత్రరంగ జైత్రయాత్రలో

దాసరి నారాయణరావ్

— పి రా జీ

అమితాబ్‌బచ్చన్‌తో రెండు, ధర్మేంద్రతో రెండు, రాజేష్‌ఖన్నాతో ఒకటా ? రెండా? మొత్తంమీద జితేంద్రతో వున్న అరడజన్ సినిమాలు కాకుండా హిందుస్తానీ చలన చిత్రరంగం "రాజా"లుగా చెలామణీ అవుతున్న టాప్ హీరోలందరితోనూ, తెనుగువాడి ప్రియతమ దర్శకుడు దాసరి నారాయణరావుకి — ఓ "డజనున్నర" హిందీ బెస్ట్‌ఫులున్నాయి ! అవన్నీ అతని కోసం వెతుక్కుంటూ వచ్చాయి !

"వాళ్ళ కాల్‌షీట్‌లు కాదు. నా "డేట్స్" అడ్జస్ట్ చేసుకొని వాళ్ళకిస్తే వాళ్ళు బొంబాయి నుంచి బయలుదేరి వస్తార"ని శ్రీ దాసరి — తన అరవయ్యో చిత్రం "మేఘ సందేశా"న్ని చకచకా సెల్యూలాయిడ్‌మీదకి ఎక్కిస్తూ సందర్భవశాత్తు నాతో పోలవరంలో అన్న మాటలివి.

దశాబ్దపు విచిత్రం

గడిచిన రెండు దశాబ్దాల కాలంలో చాలా అరుదుగానే అయినా తెలుగు చలనచిత్ర రంగంలో ఆయా కాలాలలో "టాప్ డైరెక్టర్"లు అనిపించుకున్న వాళ్ళందరిని కాస్సేపే అయినా వాళ్ళు 'వర్క్' చేస్తూండంగా చూశానుగాని — యీ "దశాబ్దపు" విచిత్రంగా — తీసిన ప్రతి సినిమా ఒక "బాక్సాఫీస్ సక్సెస్"గా రాణిస్తున్న డైరెక్టర్, యాక్టర్, రైటర్, ప్రొడ్యూసర్ "దాసరి"ని సెట్స్‌మీద చూడాలనిపించి 'పోలవరంలో'ని 'లొకేషను'కి వెళ్ళి కాస్సేపు చూసినప్పుడు — అంతా ఓ ఆరడజన్ పెళ్ళిళ్ళ కలిపినంత సందడిగా వుంది అక్కడ.

పోలవరంలో "మేఘ సందేశం" లోని ఓ సన్నివేశాన్ని నటి జయసుధకు వివరిస్తున్న దాసరి నారాయణరావు



"కళాభినివేశం" "భావుకత" వున్న కథా నాయకుడు (మేఘ సందేశం) యిల్లు కాబోలు. రవివర్మ బొమ్మలు గోడల్ని అలంకరించి వున్నాయి. అతని యిల్లాలు "ముగ్ధ మోహనంగా, స్నిగ్ధం"గా యింటి పనులు చేసుకుంటున్న దృశ్యాలు—దర్శకుడు యింత గందరగోళం అడావుడి మధ్య — తనకేమీ పట్టనట్లు, నిబ్బరంగా, 'కేమెరా'లోకి తన "మస్తిష్కం" నుంచి దృశ్యాలు తీసేసి ఎక్కించేస్తున్నాడు !

అరవై చిత్రాల క్రెడిట్ !

'తాతా—మనవడు'తో పది సంవత్సరాల క్రితం ఒక 'సంచలనంగా' తెనుగు పరిశ్రమలో ఉదయించి ఒక "కొత్త ప్రక్రియ" (ఫినామినా)గా చిత్ర చిత్ర ప్రవర్తమానుడై అరవై చిత్రాలు తన క్రెడిట్‌గా తీసుకున్న "దాసరి"కి పోలికగా చెప్పడానికి మరొక సినిమా వ్యక్తి ఎవరా ? అని చూస్తే — "యిన్ని డిపార్ట్‌మెంట్"లను యింత ఎక్కువగా పరిపాలించేవాడు, "ఆగ్ర", "ఉగ్ర", "బచ్చా" నటులందర్నీ ఒక్కలాగ తెరమీద తన 'ముద్ర' వేసి ప్రదర్శించే నేర్పరి వెంటనే తట్టడు...


'జ్యోతి బనే జ్వాలా' తెనుగు "కటకటాల రుద్రయ్య" చిత్రమే... కాని 'జితేంద్రా'ని 'అమితాబ్' మీది మెట్టుకి త్రోసింది అది — ఇప్పుడు "ప్యాసా సావన్" (ఏడంతస్తుల మేడ) రిలీజైనా కాకముందే హిందీ ఫీల్డు యీ డైరక్టర్ కోసరం "ప్యాసా" (అంటే దప్పికగొని వెంటపడే) అయిపోయింది...

అనితరసాధ్యమైన కృషి

హిందీ చిత్ర రంగాన్ని మన ప్రాంతానికి లాక్కొస్తున్న శ్రీ దాసరిని కేవలం "కమ్మర్షియల్ షోమాన్"గా అనుకోడానికి వీల్లేదు... "ఏదో ఒక సోషల్ పర్పస్"తో చిత్రంలో, కథలో కథనంలో పాలలో పంచదారలాగ కనపడకండా కలిపేసి యివ్వగల యీ నేర్పరి — పూర్వకాలంనుంచి ఎవ్వరూ చెయ్యలేని పని ఒక్కటి వెండితెరమీద చెయ్యగలిగాడు — చిత్రం చివర, ప్రేక్షకుణ్ని నిలబెట్టి తన సందేశం యివ్వడం — అది కడకంటా ప్రేక్షకుడు చూసి 'కదలడం' — అపురూప సంఘటనలు !

బహుముఖ ప్రజ్ఞ

"ప్రేమాభిషేకం-సర్దార్ పాపారాయుడు"అనే రెండు చిత్రాలు చాలు యీ రచయిత, దర్శకుడు అయిన బహుముఖ ప్రజ్ఞాశాలి నేర్పరితనానికి. 'స్వర్గం — నరకం' నుంచి 'సంగీత' దాకా యితని హస్తవాసి వడే కాదు — యితని చేతిలోపడి రాణించిన



కొత్త నటీనటుల సంఖ్య చూస్తే శ్రీ దాసరి నారాయణరావు వ్యక్తి కాదు 'సంస్థ' అనిపిస్తుంది. 'వేమన', 'రామకృష్ణ పరమహంస' చిత్రాలను తియ్యాలనుంది అని చెప్పాడాయన. "కమ్మర్షియల్ సక్సస్"గా నా ప్రతీ చిత్రం అవడం నా నేరం కాదు — నన్ను పైకి తెచ్చిన వాళ్ళకోసం, నామీద ఆధారపడ్డ ప్రొడ్యూసర్ల కోసం — నేను యీ చిత్రాలన్నీ వొప్పుకుని తీస్తున్నాను. రోజుకి 20 గంటలు పని చేస్తున్నాను." అని చిరునవ్వుతో, నిగర్వంగా చెప్పిన నారాయణరావుగారు ఆలిండియా 'రికార్డు' హోల్డర్... మేఘ సందేశంలో అతనిలోని 'భావుకత' 'ఆర్ద్రత' 'కళాభినివేశం' 'లాలిత్యం' కూడా పతాక స్థాయిలో వస్తాయని, - గోదావరీతీర పడమటి కనుమలనుంచి 'హంపీ' విరూపాక్ష క్షేత్రం దాకా గల అందాలన్నీ 'సినిమా స్కోప్'లో విశ్వరూప దర్శనమిస్తాయని ఒక రెండు గంటలు యీ "నిర్విరామ కళాకారు"ని 'షూటింగ్' కార్యక్రమం చూశాక నమ్మకం గలిగింది.

తరలివచ్చిన సినిమా రంగం !

అక్కడ ఒక డజన్ నిర్మాతల దాకా యితని చేత 'యస్' అనిపించుకోడానికి [హడావుడిగా] తిరుగుతూ కనపడ్డారు... తమకున్నదంతా 'పణం'గా యీ 'దిగ్దర్శకు'ని చేతబెట్టి 'గల్లా పెట్టె'లు నింపుకోవాలన్న తహతహతో మద్రాసు నుంచి, వాళ్ళు "సినిమా రంగాన్ని" యితనెక్కడికి వెళ్తే అక్కడికి ఎట్టుకొచ్చి తిరుగుతున్నారు... (ఔరా!)

ఈ "అక్కినేని" 200వ చిత్రంలో 'జయసుధ' పనిచేసిన నాలుగు చిన్న సన్నివేశాల చిత్రీకరణ చూశాను. 'జయసుధ'కి కూడా 'వాణిశ్రీ' 'సావిత్రి' లాంటి మహా నటీమణుల వారసత్వం పూర్తిగా అబ్బిందని వేరే చెప్పనక్కరలేదు ! డైలాగెందుకు "నటి"కి ?—

అక్కడే ఎన్నాళ్ళకో శ్రీ జగ్గయ్యని (ఎంత 'యంగ్'గా వున్నాడీయన !) కూడా చూశాను... 150 మంది గల యూనిట్‌తో అగ్ర నటీనటులను అక్కడ పెట్టుకుని, మేఘాలని కొండలని కలిపి పిండి కొడుతున్న యీ "ఆల్ యిన్ ఒన్" డైరక్టర్ "దాసరి"ని ఎక్కువ "డిస్టర్బ్" చెయ్యలేదు నేను. ఎందుకంటే ఈ 31 నాటికి మూహూర్తిక వంతు యీ సినిమా పూర్తి అవ్వాలని అతని దీక్ష ! ★



ఖాళీ ట్యూబ్ ఆఫరు 31 డిసెంబరు 81 వరకు పొడిగించబడినది. వివరములకు మీ డీలరును అడగండి.

సీరియల్

రాగజ్వాల



చిట్టారెడ్డి సూర్యకుమారి

''మా ఆయ మల్లమ్మ...ఇది వంటగది. అటు స్టోర్ రూం...ఆ ప్రక్కన్న వరండా... నేను పెద్దయ్యాక నాకోసం పైన ఒక చిన్నగది కట్టిస్తుంది మమ్మి . నేను బాగా చదువుకోవాలిగా ...''

''మీ వంట గది నీట్‌గా బాగుంది. అవన్నీ స్టీల్‌సామాన్లే కదూ ...''

వస్తూ వస్తూ తెరచి వుంచిన బీరువాలోకి చూసి .. ''అబ్బ ఎన్ని చీరలో ... మా మమ్మి దగ్గర ఇన్ని లేవు సుందర్ మీరు గొప్పవాళ్ళ కదూ'' అంటూ వలిని కళ్ళు తిప్పతూ సుందర్ వెంట నడిచింది. తిరిగివచ్చి బాల్కనీలో కూర్చున్నారు ఒక సాసర్‌లో జీడిపప్పు – మరో సాసర్‌లో చాక్‌లెట్స్ తెచ్చి టీపాయ్ ముందు వుంచి – సుందర్ నుదుటిపై ముద్దుపెట్టుకుని వెళ్ళొస్తాను అని ''లిల్లీ – మా సుందర్‌తో ఆడుకోటానికి వస్తుందు'' అని చెప్పి – క్రిందికి వచ్చేసింది వసుంధర.

* * *

సుందర్‌కి స్నేహితురాలు దొరికినందుకు సంతోషంగా వుంది ఇన్ని రోజులు కాని ... పిట్ట కొంచెం కూత ఘనమున్నట్లుగా వుంది. అబ్బ వస పిట్టలా ఒకటే మాటలు. వయస్సుకు మించిన మాటలు. ముద్దుగాలేవు చిరాకును కలిగిస్తున్నాయి. మొట్టమొదటిసారిగా శ్రీకాంత్‌పై కోపం వచ్చింది. అతని అందం చూసి మోజుపడింది తనను వదిలి వెళ్ళినరోజు కూడా అంత కోపం రాలేదు తన ప్రేమనే చూసుకున్నాడు. తన భార్య కోసమే వెళ్ళిపోయాడు. అతని ప్రేమంతా స్వార్థమే. చివరికి కన్నకొడుకు కొరకైనా వుండలేదు. ఈరోజు కొత్త ప్రశ్న తలెత్తింది. కొత్తసమస్య ఎదురైంది. అన్ని మాటలు నేర్పిన సుందర్ ఒక్కరోజు కూడ ''నాన్న'' గురించి తనను ప్రశ్నించలేదు ఎక్కడో ఒకచోట శ్రీకాంత్ జీవిస్తూ వుంటాడు నీకు తండ్రిలేదు అని చెప్పలేదు నీవు నా కన్న కొడుకువు కాదు అని చెప్పితే – నా తల్లితండ్రులు ఎవరు అని అడుగకపోడు ఇప్పుడు వాడికేమని జవాబు చెప్పతుంది అకారణంగా లిల్లీమీద కోపం వచ్చింది పైనుంచి పిల్లల మాటల, అరుపులు గాలిలో వస్తున్నాయి.

డాడీకి, మమ్మీకి మధ్య పడుకుంటానని ఎంత బాగా చెప్పాడు. లిల్లీ అలా పడుకుంటుందేమో! అన్యమనస్కంగ మాగజైన్ చూస్తుంది

(గత సంచిక తరువాయి)

పేషంట్సు నాలుగున్నర ఐదు నుంచి రావటం మొదలు పెడతారు.

వున్నట్టుండి పిల్లల అరుపులు వినిపించాయి. ఇటు గేటు తీసిన చప్పుడయ్యింది. మూర్తి లోపలికి వస్తున్నాడు. అతని చూపు అంతా పైనేవుంది – నవ్వుతున్నాడు ఆగి చెయ్యి వూపాడు. అంతలో సుడిగాలిలా దూసుకు వచ్చాడు సుందర్. ఎత్తుకో మన్నట్లుగా చేతులు పైకి ఎత్తాడు. గేటునుంచి వస్తున్న మూర్తిని చూపించి మీ నాన్న-మీ నాన్న ఆఫీసు నుంచి వస్తున్నట్లున్నారు అని లిల్లీచెప్పింది.

సుందర్ కళ్ళు విచ్చుకున్నాయి. అలాగే చూస్తున్నాడు మూర్తిని.

ఇంతసేపు లిల్లీ తనను ఎంతో గౌరవంగా చూసింది. గొప్పవాడని అంది. మమ్మి మంచిదని, అందంగా వుందని పొగిడింది లిల్లీ తనను కొండ మీద ఎక్కించేసింది అక్కడి నుంచి చూస్తుంటే ప్రపంచం ఎంతో అందంగా వుంది. తనకు నాన్న లేడని తెలిసినా – అసలు నాన్న సంగతి తెలియదు అని తెలిసినా – అందరిలాగా లిల్లీకి కూడా చులకనై పోతాడు. తనను చూసి లిల్లీ – వాళ్ళమ్మ గుసగుస లాడుకోవటం తను భరించలేడు గుండె బాధగా కొట్టుకుంది తన గుండె వజ్రం అంది మమ్మి. అయినా ఏదో బాధగా వుంది బొమ్మలాగా వున్న లిల్లీకి నాన్న వున్నాడు. లిల్లీని భుజాల మీద ఎక్కించుకుని తిప్పతాడు ముద్దుచేస్తాడు. కధలు చెప్పతాడు. లిల్లీ నాన్నను చూస్తే తనకో నాన్న కావాలనిపిస్తుంది.

ఇప్పుడు తనకు నాన్నలేడని తెలిస్తే లిల్లీ కంటే తక్కువైపోతాడు. బీదవాడైపోతాడు. లిల్లీ కంటే తను ఎందులోను తక్కువ కాకూడదు మూర్తి అంకుల్‌ను చూపించి – మీ నాన్న అని చెప్పి దారి చూపించింది. సుందర్ కళ్ళు రెపరెప కొట్టుకున్నాయి మూర్తి అంకుల్ మంచివాడు తన మాట వింటాడు. ఇలా ఆలోచిస్తూ వచ్చి మూర్తి చంకన ఎక్కిపోయాడు. సుందర్ పరుగెత్తుకు వచ్చి తన మెడను కరుచుకుపోయిన విధానానికి, మూర్తి కరిగిపోయాడు. తొలకరి జల్లుకు భూదేవి పులకరించినట్లు మూర్తి పులకరించిపోయాడు. గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు

వూరు వూరంతా డాక్టర్ల కోసం గాలిస్తూ ఎక్కిన గుమ్మం ఎక్కి – చెప్పిందే చెప్పి – లోపల విసుగ్గా, అకలిగా, చిరాగ్గా, దప్పికగా వున్నా – పైకి ప్రసన్న వదనంతో, ఎదుట డాక్టర్‌వైపే ప్రసన్నంగా చూస్తూ చిరునవ్వుతో తన కంపెనీ తయారుచేసే అపురూపమైన మందుల విశేషాలు – గుణగణాలు–వర్ణించి వర్ణించి చెప్పి అలసిపోయాడు నోరు నొప్పి పుట్టింది. తిరిగి కాళ్ళీడ్చుకుంటూ ఇంటిదారి పట్టాడు. ఇంటికి వస్తే ఎదురొచ్చే కుక్కపిల్ల కంటే – ప్రాణంతో అనురాగం నింపుకున్న పసివాడు – కౌగిలి – దినం అంతా చేసిన చాకిరికి బహుమానంగ – అలసట తీరిపోయింది

''నీ ముద్దు తియ్యగా వుందోయ్'' అంటూ ఇవతలి బుగ్గపై కూడా ముద్దు పెట్టుకున్నాడు గర్వంగా బాల్కనీవైపు చూశాడు సుందర్. లిల్లీ ముందుకు వంగి వీరినే చూస్తుంది.

''లిల్లీ వచ్చింది ఏమిటీ విశేషం ?''

''నా గర్ల్ ఫ్రెండ్ వచ్చింది డాడీ ... ''

''వ్వాట్ !!?''

''అవును, నీవు నా డాడీవి'' మూర్తి చెవిలో గుసగుసలాడాడు.

''ఎవరన్నారు ?''

సుందర్ మౌనంగా, నేరుగా మూర్తివైపు చూశాడు.

అతని కళ్ళల్లో ఎన్నోభావాలు. ఎన్నో వేడికోల్లు. ప్లీజ్ ప్లీజ్ అంటూ మూగగా బ్రతిమాలుతున్నాయి.

''లిల్లీ తెచ్చిన తంటా. ఎవ్వరైనా వింటే

జరిగిన కథ – 8 : నాగయ్య, అమరేశ్వరిలకు ముగ్గురు కూతుళ్ళు, ఒక్క కొడుకు విష్ణు. పెద్ద కూతుళ్ళిద్దరు ఉద్యోగాలు చేస్తున్నారు. మూడవ కూతురు రమ్య, ఎదురింటి శ్రీకాంత్ ప్రేమించుకొంటారు. వాళ్ళొకరోజు లేచిపోయి గుళ్ళో పెళ్ళి చేసుకొని, కొత్త జీవితం ప్రారంభిస్తారు. ఇంటి యజమాని వెంకట్రావ్ భార్య సుగుణ రమ్యను తన సొంత చెల్లెలుగా చూసుకొంటుంటుంది రమ్యకు గర్భం వస్తుంది. ఈ వార్త పిల్లలు పుట్టని సుగుణకు బాధ కలిగిస్తుంది కానీ ఆమె కూడా గర్భవతి అవుతుంది. వెంకట్రావ్‌కు కూతురు పుడుతుంది శ్రీకాంత్ చిన్ననాటి స్నేహితురాలు డా॥ వసుంధర అతనితో అంత క్లోజ్‌గా ఉండడం సహించలేకపోతుంది రమ్య రమ్య కొడుకు సుందర్‌కి ఓ రోజు జబ్బుచేస్తే వసుంధరే ఆదుకొంటుంది. అప్పట్నుంచీ వసుంధరను చేరదీస్తుంది రమ్య వసుంధర శ్రీకాంత్‌ను తనవాడిగా చేసుకోవటానికి ప్రయత్నిస్తూంటుంది. తన వాడనుకొన్న శ్రీకాంత్ వసుంధర సొంతమైనాడని అనుమానించిన రమ్య, బాబుని వసుంధరకు అప్పగించి ఎటో వెళ్ళిపోతుంది శ్రీకాంత్ ఆ షాక్ నుంచి తేరుకొని తన దగ్గరకు వస్తాడన్న ఆశతో ఎదురు చూస్తుంటుంది వసుంధర. ఆమెకు వుత్తరం ద్వారా తెల్పి శ్రీకాంత్ కూడా ఎటో వెళ్ళిపోతాడు మెడికల్ రిప్రజెంటేటివ్ మూర్తి వసుంధర ఇంట్లో అద్దెకు దిగుతాడు. అతనితో చనువుగా వుంటుంటాడు సుందర్ అతను తన గర్ల్ ఫ్రెండ్ లిల్లీకి ఇల్లు మొత్తం చూపిస్తాడు.

తంతారు . '' సుందర్ భుజంమీదుగా క్లినిక్‌లోకి చూశాడు. అక్కడ వసుంధర వారిద్దరిని ఎప్పటి నుంచో చూస్తున్నట్లు నిలుచుని వుంది.

''మైగాడ్ మీ మమ్మీ . . '' అక్కడి నుంచి కదలి వచ్చేస్తుంటే

''అంకుల్. నీకు ఫామిలీ లేకపోయినా వుందని చెప్పలేదూ. నీవు వప్పుకోకపోతే ఆ సంగతి మమ్మీకి చెప్తాతా – మల్లమ్మని ఆర్ఫేషన్ అన్నావని చెప్పి నీ పెట్టె, బెడ్డింగ్ బయటకి విసిరేయిస్తా. నీకు నో టిఫిన్ ... నో ఫుడ్ . '' ఆలోచించుకో అన్నట్లుగా చూశాడు.

''మై .. మైగాడ్ ! నీవు బ్లాక్‌మెయిల్ చేస్తున్నావు. పిస్టల్ గురిపెట్టినట్లు దడిపిస్తున్నావు నీకు సినిమాలు చూపించి పాడుచేశాము. అయినా బ్లాక్‌మెయిల్ చేయటం నీకెలా తెలుసు ? ఓరి చిన్న గూండా !!'' అంటూ లోలోపల గుండెలు బాదుకున్నాడు

''అశోక్ సన్నగా – పెద్ద పెద్ద కళ్లతో వుంటాడు వాడు పరీక్షలప్పుడు కాపీ కొట్టుతూంటే – వాడి ప్రక్కన వున్నవాడు – అశోక్‌ని బ్లాక్‌మెయిల్ చేశాడు పెన్ను, డబ్బులు తీసుకున్నాడు ఇవ్వకుంటే కాపీ కొట్టావని చెప్తాతానని అన్నాడట అలాగ ప్రతిరోజు డబ్బులు తెమ్మని బెదిరించేవాడు పూర్ ఫెలో డబ్బులు తెచ్చి ఇస్తుండేవాడు. అలాగ వంద రూపాయలదాక ఇచ్చాడు. చివరికి వాళ్ళమ్మ కనుక్కొని టీచర్‌కి రిపోర్ట్ చేసింది ''

మూర్తి గుటకలు మ్రింగి –

''వాడు ఎన్నో క్లాసు ?'' అని అడిగాడు

''నాలుగో క్లాసు.''

పిల్లల తెలివితేటలు తప్పుదారి పడుతున్నాయి తల్లితండ్రులు వారి తప్పులను వెనకేసుకు రాక – బియ్యంలో రాళ్ళు ఏరినట్లు వారి తప్పులను తెలుసుకుని ఏరి పారవేయాలి–అన్నం వండే ముందు–బియ్యాన్ని కడిగి శుభ్రం చేసినట్లు వారిని శారీరకంగా, మానసికంగా – శుభ్రంగా – క్రమశిక్షణలో పెంచాలి. తల్లి, తండ్రి ఆ బాధ్యత తీసుకోనప్పుడు, భావి పౌరుల చేతుల్లో దేశం మరీ పాడైపోతుంది. ఇప్పటికే సగం పాడైపోయిన దేశం ఇక బాగు పడుతుందన్న ఆశలేదు. నిట్టూర్పుతూ మెట్లెక్కాడు మూర్తి

* * *

ఆ రాత్రి సుందర్ తృప్తిగా, గుండెలమీద చెయ్యి వేసుకుని నిద్రపోయాడు పెదవులపై చిరునవ్వు చెరిగిపోలేదు సుందర్ అంత సంతోషంగా వుండటం, అంతకుమించిన అల్లరి చేయగా చూడని వసుంధర ఆశ్చర్యపోయింది. ఆ రోజు తన మంచం మీద పడుకోలేదు. చిన్నపిల్లాడిలా వచ్చి కడుపులో దూరి పడుకున్నాడు.


క్రింద గదిలో వుండే అబ్బాయిని–డాడీ, డాడీ అంటూ పైకి పిలుచుకువచ్చాడని, మా నాన్నగారు అని తల్లికి చెప్పాడని – మూర్తి భుజాలెక్కి ఎగిరాడని – మల్లమ్మ చెబితే బిత్తరపోయింది వసుంధర మూర్తి ఎవరు ? తామెవరు ? పేయింగ్ గెస్ట్‌గా మూర్తి ఎంతకాలం వుంటాడు ఇది ఎక్కడికి దారితీస్తుందో ? రేపు అతని భార్యవస్తే ఇదెలా పరిణమిస్తుందో ? చిన్నవాడి మనస్సు అర్థం చేసుకునే సహృదయం వారికి వుంటుందా? స్వతహాగా తండ్రిమీద వుండే తృష్ణ అర్థమవుతుందా ? అర్థం చేసుకున్న వారికే తెలుస్తుంది ఆ బాధ తన నాన్నగారు వుంటే తనకిన్ని బాధలు వుండేవా ? ఒంటరితనం తెలిసేదా ? చాలారోజుల క్రితం చనిపోయిన నాన్నను తలుచుకుని ఏడ్చింది.

వసుంధర అంటే అభిమానం, ప్రేమవున్న మల్లమ్మ వసుంధర పెళ్లి చేసుకుంటే ఇక యే సమస్యలు వుండవనుకుంది

మెల్లిగా వసుంధర దగ్గరకు వచ్చి ''తల్లిలాంటి దాన్ని చెప్తున్నా! పెళ్లిచేసుకో తల్లీ నీకేం తక్కువైంది ? సన్యాసిలా బ్రతుకుతున్నావు'' అంది

వసుంధర నవ్వింది విరక్తిగా, జాలిగా – ఎగతాళిగా – వ్యంగ్యంగా – ఆ నవ్వుకు ఎన్నో అర్థాలు కనుపించాయి.

''అన్నీ బాగున్న ఆడపిల్లకే మనదేశంలో పెళ్లి కావడం కష్టం – పైగా బిడ్డ తల్లిని ముప్ఫయికి దగ్గర పడుతున్న నన్ను ఎవరు చేసుకుంటారు ? చేసుకున్నా నన్ను చూసికాదు, నేను సంపాదించే డబ్బును చూసి చేసుకోటానికి ముందుకు వస్తారు అలాంటి కేసులు ఎన్నో వచ్చాయి మల్లమ్మా ! నా డిగ్రీ శరీరానికి వున్న జబ్బును కనుక్కోవటానికి వుపయోగపడితే, నా జీవితం మనస్సుకున్న జబ్బును కనుక్కోవటం నేర్పింది తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే. శిక్ష అనుభవించక తప్పదు



కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరించబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలాబిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥

రాగజ్వాల

ఇంతవరకు మనం హాపీగానే వున్నాం. అలానే గడిచి పోతుందని నమ్ముదాం ... పదుకో ఇప్పటికే చాలా ఆలస్యమైంది" అంటూ ప్రక్కకు ఒత్తిగిల్లి కళ్లు మూసుకుంది. మల్లమ్మ నిట్టూర్చి లైటు ఆర్పి చాపమీద పదుకుంది.

* * *

మూర్తి షేవింగ్ క్రీమ్ చెంపలకు పూసుకుని— అద్దంలో చూస్తూ రేజర్ స్లైడ్ బరన్స్ క్రిందుగా పెట్టి గీసుకునే సమయాన సుందర్ "గుడ్ మార్నింగ్ డాడీ" అంటూ వచ్చి ఎదురుగా కిటికీ మీద ఎక్కాడు

"నేను షేవింగ్ చేసుకునేటప్పుడు రావద్దన్నానా? ఏమిటీ అలా చూస్తున్నావు? నా ముఖంలో ఏముందీ!?"

"అంకుల్ నీవు చాలా చిన్నగా వున్నావు."

"అని ఏ గాడిద అన్నాడు ఆ వడుగులవాడ్ని"

"మీ డాడి చిన్నగ వున్నాడు – అని లల్లి అంది"

"ముందా కిటికీ మూసేయ్ – ఆ లల్లి స్నేహం మానేస్తే–మన కథ సుఖాంత మవుతుంది."

"ఇప్పుడు మానేస్తే ఎలాగ?"

"ఏం?" అన్నట్లుగా నొసలు ఎగురవేసాడు మూర్తి

"లల్లి నన్ను ప్రేమిస్తోందట – వాళ్ల నాన్నగారికి చెప్పి నన్ను పెళ్లి చేసుకుంటుందట"

"వ్వాట్!! కథ చాలా దూరం పోయిందే! మీ డాడీకే పెళ్లి కాలేదు – అప్పుడే నన్‌కి పెళ్లా! నీవింత రొమాంటిక్ ఫెలో వనుకోలేదు." నిష్టూరంగ అన్నాడు మూర్తి

"అంకుల్ నీవు పెద్ద మీసాలు పెట్టాలి – నీకు బొజ్జ రావాలి – వెంట్రుకలు తెల్లబడాలి"

"అబ్బ ఆపు తండ్రీ – అవి నీ కోరికలా – నా శాపాలా? మరి నాకు పెళ్లి కాదు – బొజ్జ వస్తే ఏ పిల్లా నావైపు కన్నెత్తి చూడదు మరి బ్లాక్‌మెయిల్ వేయకు మీ డాడీకి పదునాల్గేళ్లప్పుడే పెళ్లి అయ్యింది పదిహేనో ఏటికి ఈనేశాడు – ఛాఛా పిల్లాడు పుట్టేశాడు అని చెప్పు – మా నాన్న– అంటే మా తాతకి, మర్చిపోయా గాంధీ తాతకి పదమూడవ ఏటనే పెళ్లయ్యింది కావాలంటే తెలుగు పుస్తకంలో వుంటుంది చదువుకోమను.." మాటల్లో మీసం గొరిగేసుకున్నాడు. అలసిపోయినట్లు సుందర్ వైపు చూసాడు మూర్తి

మూర్తి మాటలు సుందర్‌కి బాగా నచ్చాయి

"థాంక్స్ డాడీ" అంటూ పరుగెత్తుకు పోయాడు. తలుపులు వేసుకుని తక్కిన కార్యక్రమం తీర్చుకున్నాడు

* * *

పొద్దు చల్లబడింది

గదిలో వరండా బెంచిపై పేషంట్లు కూర్చుని వున్నారు. ఈ రోజు మామూలుకంటె రష్‌గా వుంది వచ్చారు కదా అని – అలా రొటీన్‌గ చూసి పంపదు తనను వెతుక్కుంటూ వచ్చినవారికి తగిన న్యాయం చేకూర్చాలనుకుంటుంది పాత పేషంట్లను చూసి ముఖం తిప్పుకోదు కొత్తవారిని చూసి సంతోషించదు. పాతవారైతే వచ్చిన రోజంత ఫీజు ఇవ్వరు ఇవ్వనవసరంలేదు. ఫీజు పుచ్చేసుకున్నాం కదా అని వారిని చూడటం మానదు అందుకే ఏ చిన్న బాధ వున్నా హాపీగ్గా వస్తారు. వచ్చారు కదా అని డబ్బు గుంజదు. ఇంతవానికి అంతదానికి ఫీజు తీసుకోదు తనదగ్గర పని చేసినవారికి జీతాలు బాగా ఇస్తుంది 'పార్ట్ టైం' చేయటానికి చాలామంది – నర్సులు – కాంపౌండర్లు వుబలాటపడతారు డబ్బు, చదువు, అందం వున్న వసుంధరకు గర్వం లేదు విడిసిపాటు లేదు బీదవారిని ఆదరిస్తుంది. పెద్దవారికి గౌరవం చూపుతుంది ఆమె నోరు మంచిది. అందుకే వూరంతా ఆమెను అభినందిస్తారు ఆమెను గురించి చెడ్డగా చెప్పుకోను ఇష్టపడరు పెళ్లి కాకుండానే పిల్లాడిని కనింది లేదా చాటుగా పెళ్లి చేసుకుంది - ఎందుకో మొగుడు వదిలేశాడు అనో – మరింకేదో చేసింది అసలు సంగతి మనకు తెలియదు ఓ మొగుడు పెళ్లాం దేశాలు పట్టిపోయారు ఇలాంటి పుకార్లు ఎన్నో వచ్చాయి – కాలంతో మాసిపోయాయి కొంతమంది 'అబ్బాయి బాగున్నాడు అంతా మీ పోలికే' అన్న అమాయకులు వున్నారు మనస్సులో ఏముంటుందో- కంటికలా కనుపిస్తుంది..

ఆ సమయంలో ఇంటికి వచ్చిన మూర్తి అక్కడి పేషంట్లను చూసి వారందరిని చూసి పంపేటప్పటికి పది పదకొండు గంటలవుతుందని అనుకున్నాడు. తన గదికి తాళం వేసి వుంది తను బయటికి వెళ్లినప్పుడు, మల్లమ్మ గది శుభ్రం చేసి కూజాలో నీళ్లు పెట్టి – గదికి తాళం వేస్తుంది అది టెలిఫోన్ బల్లపై వుంచుతుంది

ప్రక్కింటి అమ్మాయి రాకముందు తన రాకకోసం ఎదురుచూసే సుందర్ తనను అంత దూరంలో చూసి తాళం పట్టుకుని ఎదురొచ్చేవాడు ఇప్పుడు వాడికోసం ప్రక్కింటికి కబురు పెట్టాల్సి వస్తోంది వెధవ చెడిపోతున్నాడు – పోతున్నాడు కాదు -- పోయాడు వాడిని ఏదైనా మంచి స్కూల్‌లో చేర్పించే టైం వచ్చింది అనుకుంటూ బ్యాగ్ గది ముందు వుంచి, తాళం కొరకు పైకి వెళ్లాడు. తాళం తీసుకుంటూండగా వంటగదినుండి 'కెవ్వు' మని భయంతో అరచిన కేక వినిపించింది పరుగున వెళ్లాడు గాస్ స్టౌ దగ్గర వున్న వసుంధర ఒక చేత్తో కళ్లు తుడుచుకుంటూవుంది – మరొచేత్తో గుడ్డగా చీర దులుపుకుంటూవుంది. మూర్తి క్షణం కూడ ఆలస్యం చేయలేదు చీరకు అంటుకున్ననిప్పు-బుసలు కొట్టుతున్న పాములా పాకిపోతూంది – చీరంతా కాలిపోతుందనికూడ తెలియనట్లువుంది మూర్తి పరుగెత్తలేదు హనుమంతునిలా లంఘించాడు అక్కడేవున్న చాకు అందుకుని బొడ్లో చెయ్యివేసి లంగా బొందు కోసేశాడు చీరకుప్పగా నిప్పు ముద్దగా క్రింద పడిపోయింది మరోక్షణంలో రెండు చేతుల్లో వసుంధరను ఎత్తుకుని వచ్చి మంచంపై పదుకోబెట్టాడు ఆమె నగ్నసౌందర్యాన్ని అతను గుర్తించలేదు అతనిమొఖం వివర్ణమై పోయింది పెదాలు ఎండి పోయాయి నిలువెల్లా వణికిపోతూ ఆమె దేహం కాలిపోయిందా అన్న భీతితో చూశాడు, పరీక్షగా వొణుకుతున్న చేతులతో

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, క్రొంగొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

నక్షత్రాక్షరి

గుండెల్లో చెలరేగే భావాలకి
ఆకారాలు
అక్షరాలు –
అక్షరానికి హృదయం ఉంది
స్పందన ఉంది.
రమ్యంగా
సౌమ్యంగా పలుకుతుంది అక్షరం –
శతఘ్నిలా పేలుతుంది అక్షరం.
నాన్నెలలో
విరివెన్నెలలో
చీకటిలో ఆకటి కేకలలో
ఆనందించినా
ఆక్రందించినా

అక్షరాలే –
మతానికీ
గతానికీ నీరాజనాలు పలికే
అక్షర రమ్య కవుల
గ్రంథాలలో
ప్రబంధాలలో
వయ్యారాలు పోయిందీ అక్షరాలే
శిథిల సాంప్రదాయాల మీద
కత్తులు నూరిందీ
అక్షరాలే.

గుండెల్లోంచి ఒలికే
సిరాలోంచి కురిసే
నెత్తురు చినుకులు అక్షరాలే.
అక్షరాలు – మెరుపులు
అక్షరాలు – పిడుగులు
పలికే హృదయంలో ఉంది
ఆ పదును –
రేపటి ఉదయాల కోసం
నిరీక్షించే
అక్షరాలు
ఆకాశంలో నక్షత్రాలు !!!

— రామమూర్తి

పొట్ట – తొడలు అలా తడిమి చూస్తున్నాడు– ఆ శరీరంలో వంపులుగాని, ఆ చర్మంలో నునుపుకాని అతను గుర్తించలేదు. వసుంధర కళ్లు విప్పింది. తనకేమైందో గ్రహించింది.

సుందర్ ఆడుకోటానికిపోతూ తను వచ్చేలోపల మురుకులు చేసి వుంచమన్నాడు. చేసితీరాలి అన్నాడు సమయానికి మల్లమ్మలేదు బజారుకు వెళ్లింది. క్లినిక్‌కు వెళ్లాలి — కాంతి వస్తాడు. అడిగింది లేకుంటే అల్లరి చేస్తాడు. ఏం గొప్పయిచెప్పి ఇల్లిని పిలుమకు వస్తాదేమోనని తనే పనికి వుప్రక్రమించింది. వత్తటంలో చెయ్యిజారి మూనెలో పడింది మూనె చిట్లి చేతూ పైన ముఖానపడింది. కంట్లో పడిందేమోనని భయంతో కేకవేసి కళ్లు మూసుకుంది తిరగటంలో పైట జారటం, అంటుకోవటం తనకు తెలియనేలేదు. తెలిసి చూసేటప్పటికి పడకమీద వుంది. ప్రక్కన మూర్తి వంటగదిలో మండిపోతున్న చీర చూసింది. ఎంత గండం గడిచింది. షాక్‌నుండి తేరుకుంది స్త్రీ సహజమైన సిగ్గుతో అప్రయత్నంగ క్రిందనున్న దుప్పటి గబుక్కున పైకి లాక్కుంది. అప్పుడు చూశాడు వసుంధర ముఖంవైపు. మూనెపడి కాలినమచ్చలు అప్పటికప్పుడు పుట్టిన పుట్టుమచ్చల లాగ కనుపిస్తున్నాయి చెంపపై కాస్త పెద్దగావున్న మచ్చపైకి మూర్తిచెయ్యి పోయింది. గబుక్కున ఆ చెయ్యి పట్టుకుంది వసుంధర. అలా దీర్ఘంగా ఒకరినొకరు చూసుకున్నారు. మొట్ట మొదటిసారిగా స్త్రీ సౌందర్యాన్ని గుర్తించాడు మూర్తి. కన్నులు కాస్త క్రిందకు వాలాయి మెల్ల మెల్లగా ఆమె దేహంపై వాలుతుండగా – వసుంధర వారించినట్లుగా చెయ్యిగట్టిగా పట్టుకుని – "నేను బాగున్నాను" అని మెల్లగా ఇంగ్లీషులో చెప్పింది మూర్తి ముఖం ఎర్రగా కందిపోయింది అతను ఎక్కడ వున్నాడో గుర్తించినట్లుగా ప్రక్కన కప్పుకున్న దుప్పటి పూర్తిగా వసుంధరను కప్పలేదు – అరటి బోదెల్లాంటి తొడలు కనుపిస్తూనే వున్నాయి గబుక్కున లేచి ప్రక్కన దుప్పటితీసి వసుంధరకు మెడవరకు కప్పి వెనక్కి చూడకుండా పోతూంటె –

"మూర్తీ" అని మృదువుగా పిలిచింది. ఆగి భుజాలమీదుగ వెనక్కి చూశాడు.

"థాంక్స్" అంది చిరునవ్వుతో

"వెల్‌కమ్" అని పోతూంటే,

రాగ జ్వాల

"మూర్తీ" మళ్లీ పిలిచింది.

వెనక్కి తిరిగి దగ్గరగా వచ్చాడు.

"మూనె మాడిపోతుంది. స్టౌ ఆర్పేయి."

గబగబా వెళ్లి స్టౌ ఆఫ్‌చేసి పోయాడు.

ఆ రోజు మూర్తిలో ఏదో రగులుకుంది, ఎప్పటిలాగ వసుంధరతో మాట్లాడలేకపోతున్నాడు నేరుగ ముఖంలోకి చూడలేకపోతున్నాడు. కళ్లు మూసుకుంటే నగ్నంగా పడుకున్న వసుంధర కళ్లెదుట కనిపిస్తోంది. తప్పుకుని తిరుగుతున్న మూర్తిని చూసి వసుంధర నవ్వుకునేది. సిగ్గు పడవలసింది తను – ఆ అబ్బాయి అలా సిగ్గుపడతాడే అనుకునేది. అతని సిగ్గును పోగొట్టటానికి యత్నించేది. అదేమి తనకు గుర్తులేనట్లు ఆ విషయానికి ప్రాముఖ్యత ఇవ్వనట్లుండేది.

తరువాత వచ్చిన మల్లమ్మ పొయ్యి దగ్గర మసైపోయిన చీర, బీభత్సం చూసి గుండెలు బాదుకుంది. వసుంధర చనిపోయినట్లే ఏడ్చింది. దిక్కులేని పక్షులైనట్లు సుందర్‌ను పట్టుకుని ఏడ్చింది వసుంధర గట్టిగ కేకలు వేస్తేగాని ఆ డ్రామా ఆగలేదు. సమయానికి దేవుడు పంపినట్లు వచ్చిన మూర్తిని దీవించింది. ప్రేమాభిమానాలు కుమ్మరించింది. అతని మేలు జన్మజన్మలకి మరచిపోలేనట్లు ప్రతిరోజు ప్రొద్దున సాయంకాలం ఆ మాటే మాట్లాడేది.

ఇప్పుడు టిఫిన్‌లకు, భోజనాలకు పైకే పిలుస్తుంది, మల్లమ్మ. రోజు విందు భోజనం తయారుచేస్తుంది. ఆ మాట జ్ఞాపకం చేస్తే సిగ్గుతో తల దించుకుని "నన్ను పొగడ్డం మానేస్తేనే ఇక్కడికి వస్తాను" అని ఖచ్చితంగా చెప్పేశాడు.

"అవును ఆయమ్మా – అంకుల్ ఇప్పటికే వుబ్బిపోయాడు" అని సుందర్ అనగా అందరూ నవ్వారు

ఆ రోజు నుంచి సుందర్ ఇల్లు విడిచి అంటే మమ్మీని విడిచి ఎక్కడికి పోవటల్లేదు. చివరికి పక్కింటికి కూడా పోవటల్లేదు.

"నేను లేను. అందుకే మమ్మీకి ఆక్సిడెంట్ అయ్యింది. అంకుల్ రాకపోతే ఏమయ్యేది ? మమ్మీ కాలిపోయేది నేనైనా అంకుల్ అయినా ఎవరో ఒకరు ఇంట్లో వుండాలి" అని పెద్ద మగాడిలా ఫోజు పెట్టుతుంటే మల్లమ్మ –

"మా నాయనే, నా బంగారే ! నా కొండ" అంటూ ముద్దు చేసింది

వంట గది శుభ్రం చేస్తూ మల్లమ్మ ఎవర్నో తిట్టుతూంది. మల్లమ్మ సాధారణంగా ఎవరిని ఏమీ అనదు. గంగిగోవు అనుకుంటూ ఆమె మాటలు ఆలకించింది వసుంధర

"దేశం గొడ్డుపోయింది మంచి మగాళ్లకి చూద్దామన్నా ఒక్కడు నీతినిజాయితీపరుడు లేడు యుద్ధం వచ్చి మగాళ్లంతా వెళ్లిపోయారా – దేశంలో మగ పెళ్లికొడుకులు లేరా ? దేశంలో మంచి మగాళ్లకి కరువొచ్చింది. ఆడపిల్లలకు లేని తొందర మగాళ్లకి ఎచ్చింది. మూతిమీద మీసం మొలవకముందే ముంచుకుపోయినట్లు పెళ్లి చేసుకుంటున్నారు. .

సీటురాగానే కట్నాలకి ఆశపడి పెళ్లి చేసుకుంటారు. డిగ్రీ - వచ్చేటప్పటికి నలుగురుకి తండ్రి అయిపోతున్నారు. "


మల్లమ్మ వంటచేస్తూ వంతపాడుతోంది వసుంధర నవ్వుతూ "మల్లమ్మ ! ఈ రోజు డ్యూటీవుంది – భోజనం తీసుకురా" అని చెప్పి– సుందర్‌ని ముద్దుపెట్టుకుని వెళ్ళింది.

సుందర్‌కి అప్పుడప్పుడే మాటలు వస్తున్నాయి అలాగే ఒకసారి బయటికిపోతూ "ఏం కావాలి కాంతీ ?" అని అడిగింది. వచ్చీరాని మాటలతో "వాన్నని తీసుకురా మమ్మీ" అని అడిగాడు. ఆరోజు నుంచి ఏంకావాలి అని అడగలేదు అడగటానికి భయం.

వసుంధర కనిపించేంతవరకు టా టా చెప్పతూనే వుంటాడు. మలుపు తిరిగేటప్పుడు ఆగి టా టా చెప్పి, లోపలికి వెళ్లు అన్నట్లుగా చెయ్యి వూపుతుంది జీవితంలో ఏమి తక్కువైనా బ్రతుకుతుందికాని సుందర్ లేకపోతే బ్రతుకలేదు అనిపిస్తుంది కన్నప్రేమకంటే పెంచిన ప్రేమ ఏమి తక్కువకాదు సుందర్‌కి ఆపరేషన్ చేసిన రోజుల్లో ఒకరోజు - వూరికే ఏడుస్తున్నాడు ఏం చేసినా ఏడుపు మానలేదు. ఒక పేషంటు అటువచ్చి – పాలు పట్టమ్మా చంటాడు వూరుకుంటాడు – అని సలహా ఇచ్చింది – తలుపులు మూసి రొమ్ము ఇచ్చింది. మంత్రం వేసినట్లు ఏడుపు మానాడు అనాటి నుంచి సుందర్ కన్నకొడుకే అయ్యాడు అందుకే వాడికి అంతప్రేమ – సుందర్ జ్ఞాపకాలు మనస్సున నిండిపోగా హాస్పిటల్లోకి అడుగు పెట్టింది (ఇంకా వుంది)

JOHNSON®

మిక్సర్ గ్రైండర్




...తో పరిశోధనచేశాక మెరుగు పర్చిన మిక్సర్ గ్రైండరును జాన్సన్ రూపొందించి. మిశ్రమంగాని విసరడంగాని, రుబ్బడంగాని, రసంతీయడంగాని ఏదైనా క్షణాలమీద ఇప్పుడు జరిగిపోతుంది.

JOHNSON® జాన్సన్-శక్తిలోను, సామర్థ్యంలోను సాటిలేనిది.

ఇప్పుడు మరింత సమర్థవంతం గాను, త్వరితంగాను పనిచేయ డానికి కొత్తరూపు దిద్దుకుంది


సంచలనాత్మకమైన ఈ కొత్త హంగులు చూడండి.

అనుకున్నది సరిగా జరిగేలాచేసే అద్భుతమైన బ్లేడ్లు.




బ్లెండరు పాత్రలోను, మిక్సర్ జార్‌లోను ఉండే ఈ కొత్త బ్లేడ్లు సమన్వయంతో తిరగడంకోసం కిందకు మీదకు కదులుతూ ఉండడంకోసం ప్రత్యేకంగా రూపొందించబడినవి. ఇందువల్లవేసిన ఏ పదార్థంకూడా యథాతథంగా అందులో ఉండిపోదు.

చల్లదనం చేకూర్చడానికి పై భాగంలో ఖాళీ



వేడెక్కనగాలి బయవు తక్కువ కనుక ఉవండలానికివచ్చేస్తుంది. ఆ గాలి బయటకు పోయేందుకు పై భాగంలో ఒక ఖాళీ ఈ కొత్త జాన్సన్ మిక్సర్ గ్రైండరు మాత్రమే ఏర్పాటు చేసింది మోటారు చల్లబడి ఏకధాటిగా 45 నిమిషాలు పనిచేస్తుంది. మోటారు కాలిపోయే ప్రమాదంపుండదుకూడా

సునాయాసంగా తిరగడంకోసం మెరుగుపర్చిన బ్లెండర్ పాత్ర




ఈ కొత్తపాత్ర, బ్లేడుల కదలికను సక్రమంచేసే విధంగా వొంపులు కలిగివుంది. అందువల్ల ద్రవ పదార్థాలు ఒకరకంగా కలగాపులగం అవుతాయి. అంతేకాదు. ఈ పాత్రకు ఎంత ప్రమాణంవుందో అంతే ఉంచుకొంటుంది. సులభంగా చేతిలో పట్టుకోడానికి

అనువైన మెటల్ జార్ హ్యాండిల్

మెటల్ జార్ మీదవుండే హ్యాండిల్‌ను సునాయాసంగా పట్టుకోవచ్చు. ఎక్కువ పరిశుభ్రతకు రెండుజార్లు.

ఎక్కువ భద్రతకు రెండు బ్లేడ్లు



ప్రతి జాన్సన్ మిక్సరు గ్రైండరుకు రెండు జారలువుంటాయి. విసురుకోవాల్సి నప్పుడు మెటల్ జార్ ద్రవపదార్థాల కోసం ప్లాసిక్ పాత్ర.

పాలతో చేసుకునే పదార్థాలకు మసాలా వాసనరాదు రెండు రకాల బ్లేడ్లు అమర్చినందున ఏ వసిక ఆ బ్లేడు అమర్చుకునేపనివుండదు వదులుగా వుండే బ్లేడు పైకి ఎగిరిపోయే భయంలేదు.

పేరు ప్రఖ్యాతులుగాంచిన జాన్సన్ మిక్సర్ గ్రైండరులో అన్ని ప్రథమ శ్రేణి గుణగణాలువున్నాయి.

- శుభ్రంచేసుకోడానికి ఏ భాగాన్నికా భాగాన్ని సులభంగా వేరు చేయవచ్చును.
- వేగంలో హెచ్చుతగ్గులకు మార్పుకో డానికి ప్రత్యేక ఇంచర్ స్విచ్
- ఒక ఏడాది గ్యారంటి అమ్మకం తర్వాత నమ్మకమైన సర్వీసు

ఆకర్షణీయమైన కొత్త పెట్టె.

Parade/BE/8122

శ్రీకాంత శర్మగారింటిలో పెళ్ళిచూపులకు అంతా సిద్ధం చేసారు. కుమారి వత్సల కంజీవరం పట్టుచీర కట్టుకుంది. మొగలి రేకుల జడ అల్లుకుంది. మెడలో ఒంటిపేట గొలుసు, చెవులకు జుంకాలు, ఒకచేతికి రెండు బంగారుగాజులు, వేరేచేతికి లేడీస్ రిష్టువాచి పెట్టుకుంది. కూతురికి ఈ ముస్తాబంతా వసుంధరే చేసింది. పొరిగింటి కామాక్షమ్మ గారు రాబోయే పెళ్ళివారికోసం కాఫీ ఫలహారాలు ఏర్పాటు చేస్తున్నారు. వత్సలా, ఆమె స్నేహితురాళ్ళు నిర్మల, శోభా గదిలోకూర్చొని మాటాడుకుంటున్నారు.

అన్నిపనులు సవ్యంగా ముగించుకొని వసుంధర ముందు హాలులోనికి వచ్చింది. శర్మగారు రాబోయె పెళ్ళివారికోసం నిరీక్షిస్తున్నారు. వసుంధర వీధిగుమ్మంవరకు వెళ్ళి వచ్చింది. గడియారం మూడు గంటలు చూపిస్తున్నాది

శర్మగారు తాశీల్దారుగా పని చేస్తున్నారు. మంచి పరపతిగల ఉద్యోగంలో ఉన్నా నీతి నిజాయితీలకు, ఆదర్శాలకు కట్టుబడి వుండడంవలన 'మంచి మనిషి' అన్న పేరు తప్పించి మరో ఆస్తిపాస్తులను గడించలేక పోయారు.

ఒక్కగానొక్క కూతురు, ఇద్దరు కొడుకులు. పెద్దవాడు ఎం. ఎస్ సి పాసై కాన్పూరులో ఉద్యోగం చేస్తున్నాడు. రెండోవాడు లెక్కల గ్రూపులో ఇంటరు చదువుతున్నాడు. ఇరవై మూడు సంవత్సరాల వత్సల బి. ఏ. అనిపించుకుంది. కుట్లూ, అల్లికల్లో ప్రావీణ్యం ఉంది. తల్లి పోలిక రావడంతో తెల్లగా వుంటుంది. అందచందాలకు లోటు లేదు. కుందనం బొమ్మలాగ వుంటుంది. వత్సల పెళ్ళి కాకపోతుందన్న దిగులు ఆ తల్లిదండ్రులలో ఎంతమాత్రం లేదు. శర్మగారు ఆదర్శవాది కావడంవలన కట్నాల ప్రసక్తి అంటే ఇష్టపడకపోయినా, ఈనాడు మార్కెట్టులో పెళ్ళికొడుకుల ధరలెరిగి, కుమార్తెకు తగిన సంబంధం కుదిరితే వారు కోరిన కట్నం యివ్వడానికి సంసిద్ధంగానే వున్నారు. తన ఆదర్శాల ప్రకారం కొడుకుల పెళ్ళిళ్ళు కట్నం తీసుకోకుండానే చేయాలని అనుకుంటున్నారు.

"నాన్నా! సుందరం పేరుకేకాదు మనిషి కూడా చాలా అందంగా వుంటాడు. బి. టెక్, పాసై ఇక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు పన్నెండు వందలకు మించి జీతం,



ఔన్నత్యం

గుమ్మా ప్రసాదరావు

వాళ్ళు బాగా పరిచయం ఉంది. ఈ సంబంధం అయితే చెల్లి సుఖపడుతుంది'' అంటూ రామం కాన్పూరు నుంచి ఉత్తరం రాశాడు. కొడుకు ఉత్తరం చూసినమీదట శర్మగారు వత్సల పెళ్ళివిషయం తీవ్రంగా ఆలోచించారు. వసుంధరకు ఏనాటినుంచో కూతురు పెళ్ళి చేయాలన్న ఆలోచన వుంది. వత్సలతో కూడా సంప్రదించిన మీదట శర్మగారు కొడుకు ఇచ్చిన విడసు ప్రకారం సుందరం తండ్రితో మాట్లాడటానికి విశాఖపట్నం వెళ్ళారు. అక్కడ రెండు రోజులుండి వారి వంశం గుణం వగైరా భోగట్టాలను స్వయంగా సేకరించి 'ఈ సంబంధం అన్నివిధాలా అనుకూలమైనది' అని అనిపిస్తే సుందరం తండ్రితో మాట్లాడారు.

ఆ ప్రయత్న ఫలితమే ఈనాటి పెళ్ళి చూపులు.

పెళ్ళివారు వచ్చేసమయం ఆసన్నమౌతూంటే వసుంధరకు కలవరం అధికం కాసాగింది.

'ఏమో! వాళ్ళకుపిల నచ్చుతుందోలేదో?'

అంతలోనే ధైర్యం తెచ్చుకొని 'నా వెర్రిగాని, అమ్మాయిలో వేలెత్తి చూపడానికి ఏంలోపం ఉంది? అనవసరంగా నేను ఖంగారు పడుతున్నాను' అనుకుంది.

శర్మగారి పరిస్థితి యిందుకు విరుద్ధంగా లేదు. 'బి ఒక్. పాసయ్యాడు. కంపెనీలో మంచి ఉద్యోగం. తీరా వాళ్ళు పాతికవేలు అడుగుతే తను ఇవ్వగలడా ?'

'ఛఛ్ఛ! అంతకట్నం అడిగేవాళ్ళైతే రామం ఈ సంబంధం గురించి రాస్తాడా ? వాడికి స్నేహితుడు. తప్పకుండా ఈ సంబంధం చేసుకుంటారు' అని శర్మగారు తలపోసుకున్నారు.

సరిగ్గా అనుకున్న టైముకి సుందరం—అతని తల్లి దండ్రి, అక్కా వచ్చారు. కొంతసేపు లోకాభి రామాయణం ముచ్చటించుకున్న తరువాత వసుంధర కుమార్తెను తీసుకు వచ్చింది.

తల దించుకొని వచ్చిన ఆమెను సుందరం చూడలేకపోయాడు. తల్లి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ఆమె తల ఎత్తింది అదే సమయంలో వత్సలా సుందరంలు ఒకరినొకరు చూసుకున్నారు

'ఈమెను ఎక్కడో చూసినట్టుందే' అనుకున్నాడు సుందరం. ఆ తలంపు రాగానే సుందరం చెంప మీద చెళ్ళుమన్నట్టు భ్రాంతి కలిగింది. అప్రయత్నంగా చెంప తడుము కున్నాడు. అంతే! అతనికక్కడ పెళ్ళిచూపుల కోసం వచ్చానన్న తలంపు మాయమైంది.

వత్సల కూడా సుందరాన్ని చూడగానే, ఎవరా ? ఎక్కడ చూశాను ? అనుకుంది. అయితే ఆమెకు ఒకంతట గుర్తురాలేదు. పైగా సుందరం తల్లి అక్కల ప్రశ్నల పరంపరలు.

సుందరంమాత్రం శిలాప్రతిమ అయ్యాడు. అతడి మనోఫలకం మీద ఆరుసంవత్సరాల క్రిందటి సంఘటన కనుపించింది.

* * *

ప్రాక్టికల్ క్లాసు అయిపోయిన తరువాత కాలేజి నుంచి వస్తున్నాడు. అప్పటికే సంధ్య చీకట్లు అలముకున్నాయి. రోడ్డు నిర్మానుష్యం అయ్యింది. ఒంటరిగా నడుస్తూవుంటే తన ముందు ఒక వాలుజడ అమ్మాయి వెళ్తూ కనుపించింది. స్వతహాగా సత్ప్రవర్తన కలవాడైనా అతనిలో ఒక చిలిపి కోరిక కలిగింది. ఆ అమ్మాయి ఆకర్షణకు అతను విచలితుడయ్యాడు. మనసును అదుపులో పెట్టుకోవడం అతనికి సాధ్యంకాలేదు.

రెండడుగులు గబ గబా వేసి ఆమెను కలుసుకున్నాడు రోడ్డుమీద వారిద్దరు తప్ప మరో మనిషి లేడు. సంధ్యవెలుగులో ఆకు పచ్చ చీర కట్టుకున్న ఆమె వనకన్యలా వుంది. ఆమె పక్కగా నడుస్తూ ఆమెను ఏమో చెయ్యాలన్న తపన, అతని మనస్సు ఉరకలు వెయ్యసాగింది. మంచీ చెడూ విచక్షణ అతనిలో లోపించింది.

తన పక్కనే అడుగులో అడుగు వేస్తూ, అదోలా చూస్తున్న అతడిని చూస్తూవుంటే ఆ పిల్ల ఆందోళనతో మరింత వడివడిగా నడవసాగింది.

అది నడకా ?...పరుగు!

"ఎందుకా పరుగు? నిన్నేం కొరుక్కు తినేయను. మెల్లగా నడు" అన్నాడు.

అయినా ఆమె వేగం తగ్గించలేదు.

"నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నన్ను పెళ్ళి చేసుకుంటావా?" చొరవగా అంటూ ఆమె జడ పుచ్చుకున్నాడు.

ఆమె వుక్కిరి బిక్కిరైంది. కనుచూపు మేరలో తనను ఆదుకునే వారు లేరు. ఆమెలో మొండి ధైర్యం వచ్చింది. తనను తనే రక్షించుకోవాలి. కాలి చెప్పుతీసి అతని చెంప మీద చెళ్ళుమని కొట్టింది.

అతడు ఈ హఠాత్పరిణామానికి ఆశ్చర్య పోయాడు. చెంపమీద బలంగా తగిలిన దెబ్బకు తల తిరిగినట్లైంది. ఆ దెబ్బ నుంచి తేరుకుని చూసే సరికి ఆయువతి మాయమైంది.

'ఛీ! తను పశువులా ప్రవర్తించాడు!' అని ఆ తరువాత అతడు బాధపడ్డాడు. తననుతను నిందించుకున్నాడు.

* * *

ఆ పిల్లే ఈ వత్సల!

ఆ సంగతి తనకు తెలిసివుంటే ఈ పెళ్ళి చూపులకు వచ్చేవాడా? ఛీ! ఎంత పొరపాటు జరిగిపోయింది. కనీసం ముందుగా ఫోటో చూసి వుండవలసింది.

అప్పటికే సుందరం తల్లి పెళ్ళికూతుర్ని చాలా ప్రశ్నలు వేసి తనకు కావలసిన సమాచారం రాబట్టుకుంది ఆమెకు వత్సల బాగా నచ్చింది సుందరం అక్కకు, తండ్రికి కూడా నచ్చింది వత్సల. ఆ భావం వారి ముఖాలలో స్పష్టంగా గోచరించింది.

'ఎందుకు నమ్మకోరు?' అనుకున్నారు తృప్తిగా శర్మగారు

వసుంధర కుమార్తెను లోపలికి తీసుకుపోయింది.

ఔన్నత్యం

"సుందరం! నీ అభిప్రాయం చెప్పు" అన్నాడు అతని తండ్రి

"నచ్చకపోవడానికేముంది? నాన్నా! ఈ సంబంధం అన్నివిధాలా బాగుంది" అంది సుందరం అక్క.

"ఆ ముక్క వాడి నోట వినాలి" అన్నారు అతను.

పరీక్షా ఫలితాలు తెలిసేవేళ ప్రతివిద్యార్థిలోనూ కలవరం సహజమే! చివరకు మంచి మార్కులతో పాసవుతాం అనుకున్నవారూ గాబరాపడతారు. ఆ తంతు శర్మగారి వంతైంది. ఏమని సమాధానం వస్తుందో!?

"నాన్నగారూ! నేను కొంచెం ఆలోచించుకోవాలి. మనం ఇంటికి వెళ్ళిన తరువాత నేను మీకు చెప్తాను" అన్నాడు రహస్యంగా

సుందరానికి వత్సల నచ్చినమాట నిజమే! అయితే లోగడ ఆమెను తను అల్లరి చేయబోయాడు బహుశా ఆమే తనను గుర్తుపట్టే వుంటుంది ఇప్పుడా పిల్లను చేసుకుంటే జీవితం దుర్భరం కాదా? అతని హృదయ లోలకం వూగులాడుతున్నది. ఏదీ నిశ్చయించుకోలేని స్థితి.

"సుందరం! శర్మగారికి, నేను మాట ఇచ్చాను, నచ్చినది నచ్చనిది యిక్కడే యిప్పుడే చెప్తానని" అన్నారు.

సుందరం గత్యంతరంలేక ఒక నిర్ణయానికి వచ్చాడు. ఆమెను చేసుకోవడం వలన కీడేకాని లాభం వుండదు. ఆనాటి సంఘటన వలన వత్సలకు తన పట్ల సదభిప్రాయం వుండదు. ఇద్దరి జీవితాలు నాశనమౌతాయి.

"నాకు అమ్మాయి నచ్చలేదు" అన్నాడు తటాలున లేస్తూ.

అతని సమాధానం శర్మగారికే కాదు సుందరం తల్లిదండ్రులను కూడా ఆశ్చర్య పరిచింది.

"క్షమించండి శర్మగారూ! ఆ బ్బాయికి ఇష్టంలేని పెళ్ళి నేను చేయలేను" అన్నాడు సుందరం తండ్రి.

ఈ విచిత్ర పరిణామంతో వత్సలకు బాధ కలిగింది తను నచ్చలేదట!? తనలో ఏ లోపం ఉంది? ఎవరీ సుందరం? ఎక్కడ చూసాను?

* * *

సుందరం కాన్పూరు చేరుకున్న తరువాత రామం ఒకనాడు అతని గదికి వచ్చాడు.

"సుందరం! మీకు వత్సల నచ్చలేదన్న విషయం నాన్నగారు రాసారు కారణం అడగను అయితే ఆ కారణంగా మన స్నేహం దెబ్బ తినరాదు." అన్నాడు కుర్చీలో కూర్చుంటూ.


"రామం! అయామ్ వెరీసారీ! మీరంతా డిసపాయింట్ అయివుంటారు. నాకు నచ్చలేదంటే అందుకు మీ వత్సల లోపం ఎంత మాత్రం కాదు." అన్నాడు సుందరం

"సుందరం! మీరు మా చెల్లెల్ని అంగీకరించలేకపోయారంటే అందుకు వేరే ప్రబలమైన కారణం ఉంటుంది. అది నాచెలెలన్న అభిమానంతో కాకపోయినా నచ్చకపోవడానికి ఆమెలో ఎలాంటి లోపాలూ లేవు. థ్యాంక్సు! మీరూ ఆమెలో ఏ లోపం లేదు అని అంగీకరించారు" అన్నాడు

సుందరం జవాబివ్వలేదు.

"సుందరం! వత్సల కూడా నాకొక వుత్తరం రాసింది. అందులో కొంత పోర్షను పెళ్ళిచూపులకు సంబంధించింది అది


"చాల సమయం పట్టే ఉతుకు పనిని
నాలుగు నిమిషాల్లో ముగించేస్తా"
శుభ్రంగా,
కాంతివంతంగా,
ఎంతో సులభంగా



పిలవని పేరంటం

యువతీమణులు నోములు నోచుకొన్నప్పుడు పేరంటానికి ముత్తయిదువలను పిలవడం సంప్రదాయం. పిలిచినవారే కాకుండా పిలవనివారు కూడా వచ్చినట్లయితే తగిన విధంగా వారిని గౌరవించడం జరగదు. అప్పుడు వారు చిన్నబుచ్చుకుని తమ తప్పు గ్రహిస్తారు. మర్యాద కాపాడుకో దలిస్తే పిలవని పేరంటానికి పోకూడదు. "పిలవని పేరంటం" ఒక సామెతగా తయారయింది.

వివాహాది శుభకార్యాలు జరిగినప్పుడు పిలవనివారు కూడా వచ్చి విందు ఆరగించి పోవడం ఉన్నది. ఆ వచ్చినవారు వరుని పక్షంవారేమో అని వధువు పక్షంవారూ, పెళ్ళికుమార్తె పక్షంవారేమో అని వరుని పక్షంవారూ భావించి ఉపేక్ష వహిస్తారు. యథార్థం తెలిస్తే — ఏ పక్షంవారూ కారని తెలిస్తే మాత్రం మర్యాద దక్కదు అందువల్ల విందు ఆరగించేవారికి జంకు ఉండనే ఉంటుంది అప్పుడు తోస్తుంది ఆ వ్యక్తికి — పిలవకుండా ఏ శుభకార్యానికీ పోకూడదని.

వివాహాదులు వ్యక్తులకు సంబంధించినవి. వారివారి బంధుమిత్రులు మాత్రం వాటికి వెళ్తారు ఇతర వ్యక్తులకు ఆ శుభకార్యాలతో సంబంధం లేదు కాని జన సామాన్యానికి సంబంధించిన ఉత్సవాలలో అందరూ పాల్గొంటారు, వానికి ఒకరి పిలుపు అవసరం లేదు. "ఎందుకు వచ్చావు?" అని ఎవ్వరూ ప్రశ్నించలేరు "దేవుని పెళ్ళికి అందరూ పెద్దలే!" అనే నానుడి దీనిని అనుసరించే వచ్చింది.

పూర్వ కాలంలో యజ్ఞ యాగాదులు ప్రత్యేక వ్యక్తులే చేసినా దానికి- పిలవకపోయినా అందరూ వెళ్లేవారు అది తప్పు కాదు. ఏమంటే అవి జన సామాన్యానికి సంబంధించినవి. ప్రజాక్షేమాన్నీ దేశక్షేమాన్నీ కోరి జరిపేవి. "పిలవకుండా వెళ్ళవచ్చునా?" అని సందేహపడనక్కరలేదు వెళ్తే మర్యాదకు లోపం ఉండదు అందువల్లనే పెద్దలు ఇలా అన్నారు—

"అనాహూతో ఽధ్వరంగచ్ఛేత్, దాహూతః శుభకర్మణి" అంటే "యజ్ఞానికి పిలవకుండా వెళ్ళాలి శుభకర్మకు పిలిస్తేనే వెళ్ళాలి" అని అర్థం. ఇప్పటో అధ్వర మంటే ప్రజా సామాన్యానికి సంబంధించిన కార్యమ్మని గ్రహించాలి.

రాసినది మీకు వినిపించాలని వచ్చాను. అభ్యంతరమా ?"

సుందరం తనకేలాంటి అభ్యంతరం లేదంటు తల ఊపాడు.

"నాకే స్వభావం మైనంలాంటిది. అది కరిగి మెత్తగా వుంటుంది. పరిస్థితుల ప్రభావం వలన ఘనీభవించి కఠినంగానూ వుంటుంది. నీ స్నేహితుడు ఆనబడే సుందరం నన్ను చూసి నవ్వాడు అని సమాధానం చెప్పినట్లు నాన్నగారు నీకు రాసే వుంటారు. ఎందుకు నవ్వాడో ఆ కారణాలు అడగడం సమంజసంకాదు లోకోభిన్నరుచి అంటారు. అతడు తను కాబోయే భార్య యిలా వుండాలి అనే ఒక నిర్ణయం తీసుకొని వుండవచ్చు. ఆ మేరకు అతను నాలో ఊహించిన అమ్మాయి లక్షణాలు కనిపించకపోవచ్చు. ఇది ఒక కారణం కావచ్చును కదా ?

ఔన్నత్యం

కాని అన్నయ్యా ! నేను ఆ విషయంతో ఏకీభవించలేకపోతున్నాను. అతనికి నేను నచ్చలేదంటే అందుకు మరేదో బలవత్తరమైన కారణం వుండాలి

సుందరంగారిని చూడగానే 'ఇతన్ని ఎక్కడో చూసాను' అన్న భ్రాంతి కలిగింది. అతను నన్ను చూస్తూనే అప్రయత్నంగా అలాగే తలపోసుకున్నట్లు పసిగట్టాను. అతన్ని ఎక్కడ ఎప్పుడు చూసాను అనే విషయం నాకు ఒకంతట తట్టలేదు. అయితే మస్తిష్కంలో ఆ ప్రశ్న మిగిలిపోయింది. రోజులు గడుస్తున్నా ఆ ప్రశ్న మాటిమాటికి నన్ను వెంటాడుతూనే వుంది.

అతను నన్ను చూడగానే అప్రయత్నంగా చెంపను తడుముకున్నారు. నాకు ఒక సంఘటన గుర్తుకొచ్చింది. కొన్ని సంవత్సరాల క్రితం నేను హైస్కూలు నుంచి వస్తూవుంటే ఒక కుర్రవాడు నన్ను అల్లరి చేయబోయాడు. ఒంటరి ఆడదాన్ని భయంవేసింది. వెంటనే కాలి చెప్పుతో అతని చెంపమీద పెడేలుమని కొట్టి పారిపోయాను. అతనే బహుశా ఈ సుందరం. ఆ సంఘటన అప్పుడే మరచిపోయాను. కారణం తిరిగి అతడి దర్శనం కాకపోవడమే. సుందరం ఆనాడు చేసిన పనికి నేను తప్పుపట్టలేదు. పాలపొంగులాంటి ఆ వయస్సులో ఎలా ప్రవర్తిస్తున్నామో మనకే తెలియదు. పురుషులలో చిలిపితనం వుంటుంది. బహుశా నాచేత దెబ్బతిన్న అతనిలో పరివర్తన కలిగివుంటుంది. నామీద పగ, ద్వేషం అతనికి లేవు. అవి వుంటే ఆ తరువాత నన్ను తిరిగి అల్లరిపెట్టే ప్రయత్నం చేయలేదు. నాకు

ఔన్నత్యం

అతనిమీద ఎలాంటి దురభిప్రాయం లేదు. నాన్నా అమ్మా ఈ సంబంధం తప్పిపోవడంతో చాలా కృశించిపోయారు ఆ సంఘటననే గుర్తుంచుకొని అతడు నిరాకరిస్తే అది సమంజసం కాదు. స్త్రీది వస్తుతః క్షమా గుణం. నేను వారిని చెడుగా వూహించుకోలేదు. ఈ కారణంగా నన్ను చేసుకోవడానికి అతను భయపడుతున్నారంటే అది కేవలం ఒక భ్రాంతి. సుందరంగారికి నా మనోగత భావాలను తెలియజేయి."

సుందరం రామం చదివిన లేఖలో అంశాలు విన్నాడు.

"సుందరం! మా చెల్లెలు వూహించినట్లు ఆ సంఘటన కారణంగానేనా ఆమె నచ్చలేదు అన్నావు? నిజమే! ఒకనాడు చెప్పుతో కొట్టిన అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే ముందు ముందు ఎలాంటి విషపరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందో అని జంకావు. అంతేనా?"

"రామం! నీ చెల్లెలి అంచనా నూటికి నూరుపాళ్ళు నిజం. మీ వత్సల నాకు మనస్ఫూర్తిగా నచ్చింది అయితే నేనానాడు ఆమెను అల్లరి చేయబోయాను. ఆమె పట్ల చాలా క్రూరంగా ప్రవర్తించాను. ఆమె ముఖం చూడడానికేనాకు చెల్లలేదు. అందుకే నచ్చలేదని స్పష్టంగా చెప్పాను. సారీ! రామం! నన్ను క్షమించు."

"సుందరం! వత్సల ఎంత నిశితంగా ఆలోచిస్తూంది! ఆ తరువాత ఏం రాసిందో చదవనా?"

"... ..."

"అన్నయ్యా! వారికీవిషయం తెలియడం అవసరం. నాలో వారి పట్ల ఎలాంటి హీన భావం లేదు. నాకు సుందరం మనస్ఫూర్తిగా నచ్చారు. వారికి ఎలాంటి అనుమానాలు లేకుంటే వారిని చేసుకుందికి నేను సిద్ధమే."

"సుందరం! ఇప్పుడు నీ అభిప్రాయం కావాలి."

"రామం! వత్సలలో ఇంతటి 'ఔన్నత్యం' వుంటే ఆమెను చేజార్చుకునే మూర్ఖుడిని కాను" అన్నాడు సంతోషంగా.

రామం సంతోషంగాసుందరంతో కరచాలనం చేశాడు.

మీ నుదుటనున్న శింగార్ నకిలీది కాదుకదా?

తిలకం బొట్టు కొనడానికి వెళ్లేటప్పుడు, జాగ్రత్తగా చూసి అసలైన శింగార్ కుమ్‌కుమ్ బొట్టే తెచ్చుకోండి.

నకిలీ తిలకాలు తయారుచేసే వాళ్ల మోసాలు తెలుసుకోండి.

ఇది మా అసలైన చిహ్నం. నకిలీ తయారీదార్లు దీనికి బదులు K, M, శ్రీ మొదలైన చిహ్నాలతో తయారు చేసి మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తూంటారు.



మా ప్యాక్ మీద మీకు సుపరిచితమైన గుండ్రటి బొట్టు ఉంటుంది. మిమ్మల్ని తప్పుతోవ పట్టించడానికి నకిలీ తయారీదార్లు దానికి బదులు ◎, ♧, ✡, □ మొదలైనవి ముద్రిస్తారు.

Shingar

ఇది మా పేరు. ఎన్నో సంవత్సరాలనుంచీ మీకు నమ్మకంగా ఉంటున్న పేరు. S-h-i-n-g-a-r అన్న అక్షరాలు కలిగి వుంటుంది. హిందీలో शिंगार అని వుంటుంది. మా మీద మీకున్న నమ్మకాన్ని తమ ప్రయోజనానికి వాడుకోవటం కోసం, నకిలీ తయారీదార్లు తమ పేర్లను దీన్ని పోలివుండేటట్లుగా రాస్తున్నారు. ఎలా అంటే— Shingari Shrinagar, లేదా Shimgar అని.

అసలైన శింగార్ కుమ్‌కుమ్ తిలకాన్ని అత్యుత్తమమైన పదార్థాలతో తయారు చేస్తున్నారు. అవి మీ చర్మానికి పూర్తిగా సురక్షితమైనవి.
పైగా, శింగార్ బొట్టు చిట్లిపోదు, పాకిపోదు, ఊడిపోదు. నకిలీ తయార్లలో ఈ ఉత్తమ గుణాలెందుకుంటాయి? అవి మీ చర్మానికి ఎంతో హాని కలిగించవచ్చు కూడా.

అంచేత ఆ ప్రమాదానికి తావే ఇవ్వకండి. జాగ్రత్తగా చూసి కొనండి.

చౌకబారు నకిలీ తయారుకూడా ఉంటాయి జాగ్రత్త! అవి మీ చర్మానికి హాని కలిగించవచ్చు.

శింగార్
కుమ్ కుమ్ బొట్టు

ఆ పేరులో ఉంది చెప్పలేని అందం — అంటే ఇది నమ్మదగినదనే అర్థం

everest/81/SH/376 tel

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

సి హెచ్. ఆర్ కె. – బొంబాయి

నేను ఒక కథ రాయడం మొదలు పెట్టాను. అందులో ఆడదానికింకా స్థానం యివ్వలేదు. ఇవ్వద్దు అని నా ఉద్దేశ్యం. ఆడవారి పాత్రలేని కథ బాగుండదా ?

చూడు చిట్టి తండ్రీ! సృష్టి సినిమా అనుకో. అందులో మానవుని రాకే చివరి పది నిముషాల్లో అనుకో. ఇక మానవునిలోంచి మగాడి ఉన్నతి చివరిక్షణాల్లో అయితే దాని తరువాత 'శుభం' కి అరక్షణం ముందు ఆడది వచ్చి వుంటుంది. అంచేత పాత్ర యిచ్చినా యివ్వక పోయినా ఫరవా లేదు. స్త్రీ పాత్రలేని నాటకాల్లాగే నీ కథాను!

పి ఎస్. ఆర్. – విశాఖపట్నం

పెళ్లి పెటాకులు - ఆదర్శాలూ ఆత్మీయతలూ ఏర్పరచలేవని నా అభిప్రాయం. ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్టు ఎవరు పడతాడండీ బాబూ మీ ఆడవాళ్లతో.

పెళ్లిలో అన్నిటికీ పనికొచ్చే పని మనిషిని తెచ్చుకున్నామని అనుకొంటే-మీరన్న ఆదర్శాలూ ఆప్యాయతలూకాదు కదా కనీసం మనశ్శాంతికూడా పెళ్లితో సాధించలేరు! చెవులు యీగలు తోలు కుందుకే. కాని కొమ్ములు ప్రాణ రక్షణకి!! వేటి విలువ వాటిది.

కట్టుకున్న మొదట్లో బాగానే వున్న భార్య గయ్యాళిగా మారి పోవడం తేలికనిపిస్తోంది.

ఇట్ డిపెండ్సు ! (అన్ ది హస్‌బెండ్ అని!)

వి. యు. – విజయవాడ

చిక్కు ప్రశ్నలు తిక్క ప్రశ్నలు అడిగి మిమ్మల్ని ఇబ్బంది పెట్టేవారిని చూస్తే కోపం వస్తుంది. ఆ కోపం వెనుక మీపై ఎంతో అభిమానం వుంది. నేను మీకు ఎన్నో అభిమానురాలిని ?

ఎన్నో ఏమిటి ఉమా ! ఎవరికి వారే— చాలా ప్రత్యేకమైన అభిమానులు— నా ప్రశ్నలోళ్ళు! ఏమడిగినా నాకేం బాధ లేదు. ఐ లైక్ ఏ ఛాలెంజి!

ఎస్. ఎన్. – మొగలవల్లి

ఒకరిదగ్గిర మాట్లాడ కుండా ఏ పనిచేయ కుండా మబ్బుగా వుండే వాళ్లను నమ్మరాదంటారు. ఎందుకు?

మబ్బుగా వుంటూనే— కొంపలకి చిచ్చు పెట్టేస్తారు. కల్మషం లేని వాళ్ళు గలగల మాట్లాడగలరు. అనుకున్నది చెప్ప కలరు. వీరితో ఇబ్బంది లేదు. కాని నీలి మబ్బులు చాప క్రింద నీరులాగా — కంటికి తెలియకనే గొంతుకలు కోస్తారు. అంతే.

బి. ఎన్. ఎమ్. ఆర్. – మచిలీపట్నం

నా ఉత్తరానికి మీరిచ్చిన జవాబు – మీ త్యాగశీలతకు చిహ్నంగా భావించి యీ ఉత్తరం రాస్తున్నాను. మీరు ఆ ఉత్తరం రాసినందుకు క్షమించాలి. అది ఎందుకు రాశానంటే— మీరు ఎప్పుడూ పురుషులను విమర్శిస్తారని విన్నాను. పొరబడి పిచ్చిగా ఆవేశంతో అలా రాశాను. మీ జవాబు చదివి చాలా బాధపడ్డాను అలా రాసినందుకు.

చూడు బ్రదర్, డిస్‌ఊజ ఆల్ ది గేమ్ నేను మరిచిపోయాను. అందుకే అంటాను స్వంత అభిప్రాయాలుండాలి—మనిషికి అని. నేను పురుష ద్వేషిని అయితే— ఆడాళ్లే ఎక్కువ తిట్టిపోసుకుంటారేం నన్ను ?

కృష్ణవేణి – విజయవాడ

జీవితానికి అతి ముఖ్యమైనది ఏది ?

ఆశావాదం.

జీవితంలో ఏది కోల్పోతే మనిషి విరక్తి చెందుతాడు ?

ధైర్యం.

ఆకాశానికేమో అంతుంటుంది గాని కొందరి ఆవేదనలకి అంతువుండ దెందుకు ?

అలా అనిపిస్తుందంతే—

టి. వి వి. – ఎమ్మిగనూరు

పువ్వుల సెత్తరే—మావంవాడే అత్తరు. నిజమా?

ఆహా అయితే పువ్వుల రసాన్ని రక్తం అనొచ్చో లేదో తెలియదు సార్ !

బ్రతుకు పూలబాటగా మార్చుకోవాలి అంటే భార్య ఖచ్చితంగా అవసరమా ?

మీరు కోరుకొనే 'పూలబాట'ను బట్టి ఉంటుంది.— భార్య అవసరమో, అనవసరమో.

వి. కె. – పాలమూరు

ముక్కలైన హృదయాన్ని దేవునికిస్తే అది బాగు పడుతుంది. బాగా వున్న హృదయాన్ని స్త్రీకిస్తే అది ముక్కలవుతుంది. . .

శుభం. ముందు స్త్రీకే ఇవ్వండి హృదయాన్ని. గాయపడిన హృదయాన్ని సేద తీరుస్తాడు— భగవంతుడు.

జి. హెచ్. – రాయదుర్గం

ప్రశ్నావళిలో యు. యు. ఉరుకుందు— ఎమ్మిగనూరు ఎక్కువగా వస్తుంటారు. వారు మీకేమైనా బంధువా?

కాదయ్యా హనుమంతూ ! బంధువైతే ఆమడ దూరాన్న అట్టే పెట్టనా?! ఎప్పటికేనా యు. యు. ఏమిటో తేలుతుందని నా ఆశ.

హైదరాబాదు నోట్‌బుక్

భోజ్‌పురీ ఆంధ్రుడు :

యాభై ఏళ్ళ క్రితం డాక్టరు యు. రామారావు ఉత్తర మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికయినప్పుడు, 'తెలుగవారు దొరక్కపోయారా! ఈ కర్నాటకుడే అధ్యక్ష పదవికి అవసరమయ్యాడా?' అని పలువురు తెలుగువారు ఆక్షేపించారు. "ఉత్తర మద్రాసు ఆంధ్ర ప్రాంతమయినప్పుడు, అక్కడ ఉన్న వారంతా ఆంధ్రులే. కనుక నేనూ ఆంధ్రుడ్నే—" అని ఆయన తెలుగువారికి నచ్చజెప్పవలసి వచ్చింది. అలహాబాద్ ఆంధ్ర సంఘం అధ్యక్షుడు శ్రీ సూర్యనాద్ ఉపాధ్యాయను ఆ మధ్య దక్షిణాంచలీయ సాహితీ సమితి సమావేశంలో కలుసుకొన్నప్పుడు అర్థ శతాబ్దినాటి పై ముచ్చట జ్ఞాపకం వచ్చింది. శ్రీ ఉపాధ్యాయ ఎం.ఎ., ఎల్.ఎల్.బి. అలహాబాద్ హైకోర్టులో చీఫ్ స్టాండింగ్ కౌన్సిల్ — ముఖ్య స్థాయి అధివక్త. ఆయన మాతృ భాష భోజుపురీ. బీహార్ రాష్ట్రంలోని ప్రధాన భాషలు రెండింటిలో భోజుపురీ ఒకటి. హిందీ తీవ్రవాదుల చర్యల వల్ల శ్రీ ఉపాధ్యాయకు తెలుగు నేర్చుకొనడంలో ఆసక్తి కలిగింది. హిందీ తీవ్ర వాదులు 'అంగ్రేజి హటావో' ఉద్యమంలో అలహాబాద్ హైకోర్టు వద్ద పికెటింగ్ చేశారు. అప్పుడు ఆయన వారందరినీ నచ్చజెప్పి, దేశ సమైక్యంకోసం ఉత్తరాదివారు దాక్షిణాత్యభాషలలో ఏదో ఒకటి నేర్చుకోవాలని బుద్ధి చెప్పారు. 'మనం మన తల్లిని గౌరవించినట్లే ఇతరుల తల్లులను గూడ గౌరవించాలి' అని ఆయన వాదం. ఈ వాదంతో ఆయన తెలుగు నేర్చుకోడం ప్రారంభించారు. తెలుగే ఎందుకు ఎన్నుకున్నారు?— అని ప్రశ్నిస్తే, తెలుగుకు, తన మాతృ భాష అయిన భోజుపురీకి చాల సంబంధం ఉంది గనుక, తాను తెలుగుకు ఆకర్షణ్ణయ్యానని ఆయన అన్నారు. తెలుగు భోజుపురీల మధ్య సంబంధాన్ని ఆయన సోదాహరణంగా వివరించారు. ఉదాహరణకు ఆయన కొన్ని వాక్యాలు తెలుగు, భోజుపురీలవి చెప్పి ధ్వని సామ్యం ఎలా ఉందో తెలిపి అందరినీ ఆశ్చర్య చకితులను చేశారు. మా బాబూ కలకత్తా పోతారు.— హమార్ బాబూ కలకత్తా జాతారో— లేక జాతారు. ఈ బాబు ఎం. ఎ. పాస్ అయినాడు—ఈ బాబూ ఎం. ఎ. పాస్ హైల్‌వాడ. చిన్నవాణ్ణి—చోట్‌వాణి. చిన్న బాదాం— చిణియా బాదాం. చిన్నచక్కెర కేళి— చిణియాకేలా. కలకత్తా వెళ్ళారా?— కలకత్తా జాతారా? అవును. వెళ్తాను— హాను, జాతాని. కలకత్తాకే వెళ్తాను — కలకత్తే జాతాని. చిరిగిన గుడ్డ — చిర్‌కుట్ కపడా. చిర్‌కుట్ అనే పదం హిందీలో లేదు. గజ గజ చేయవద్దు— గజ గజ మత్ కరో. ఇది కొంటాను— ఈ కేనతాని. ఇక్కడే— ఇహాఁడే. చిప్ప— చాపా. పనియారి — సేవకుడు. తెలుగులో పణిహారి పదం సేవకార్థంలోను, ద్వార పాలార్థంలోను గ్రాంధిక భాషలో ఉంది. శ్రీ ఉపాధ్యాయ ఇలా ఎన్నో చెప్పారు. పురాతత్త్వ శాస్త్రజ్ఞులకు కనువిప్పు కలిగించిన ఒక ఉదంతం ఆయన చెప్పారు—"నైనితాల్‌లో వోగుట్ట ఉంది. దానికి ఇంగ్లీషులో చైనా హిల్. నిజంగా ఇది చైనా వారి కొండేమో! డ్యూరాండు రేఖ దాటి నైనితాల్ వరకు తమదేనని చైనావారు చెప్పవచ్చు కూడా. అలాటి పరిస్థితిలో నేను నైనితాలుకు అధికార యాత్రకై వెళ్ళినప్పుడు ఉపాధ్యాయజీ మాకొకసమస్యవచ్చిపడింది ఈ కొండను చైనా హిల్ అంటారు. అది చైనా వారిదా? దానికి ఆ పేరు ఎందుకు వచ్చిందో, ఎలా వచ్చిందో ఏమీ పాలు పోవడం లేదు— అని నాతో కొందరన్నారు. నేనుఆలోచించాను. భోజపురిలో చినా అంటే చిన్న అనిఅర్థం. ఇది భోజపరిమాటఅయిఉంటుంది. చిన్నిహిల్—చిన్నగుట్ట, ఇది క్రమంగా చీనా హిల్ అయి, చైనా హిల్ అయి ఉంటుంది— అన్నాను. వాళ్ళకినెత్తిమీద పెద్ద బరువుదిగినట్లయింది."అన్నారు. హిందీలో అవధారణార్థకమైన అచ్చు ఈని చేర్చుతారని, ఇక్కడ అని అర్థమిచ్చే యహా పదానికి ఇక్కడే అనడానికి ఈచేరిస్తే యహీ, అవుతుందని, భోజపురీలో అలా కాక తెలుగులో చేరినట్లు ఏకారాన్ని భోజుపురీలో ఇక్కడే— ఇహవే అని చివరకు చేరుస్తారని ఉపాధ్యాయ తెలిపారు. ఈ సంబంధం కలిగించిన కుతూహలంతోఆయన యు.పి.ప్రభుత్వం నడిపించిన డిప్లొమో ఇన్ తెలుగు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఇంట్లో అందరూ తెలుగు మాట్లాడగలరు. ఈయన అలహాబాద్ ఆంధ్ర సంఘానికి అధ్యక్షులు. అలహాబాద్‌లోని 33 చర్చిలేన్‌లో ఆయన ఇల్లే ఆంధ్ర సంఘం కార్యాలయం. అలహాబాద్‌కు వెళ్ళిన తెలుగు వారెవరూ ఆయన ఇంటికి వెళ్ళకుండా ఉండడానికి లేదు. తెలుగు ఆగంతుకులకు ఉపన్యాసాల ఏర్పాటు చేస్తారు. ఇంట్లో— అదే ఆంధ్ర సంఘ కార్యాలయంలో తెలుగు గ్రంథాలయం ఉంది. దానిలో దాదాపు 1100 తెలుగు పుస్తకాలున్నాయి. ప్రతి ఆది, బుధవారాలలో తెలుగు వారంతా ఇక్కడ సమావేశమవుతారు. శ్రీ దక్షిణాంచల్ సాహితీ సమితి పక్షాన శ్రీ ఉపాధ్యాయకు స్వాగతోత్సవం జరిగింది. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మాజీ మంత్రి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాల్‌రావ్ ఎగ్బోటే ఈ స్వాగత సభకు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు డాక్టర్ భీమ్‌సేన్ నిర్మల్ ఉపాధ్యాయకు విందు చేశారు. విశ్వ విద్యాలయాచార్యులు శ్రీ పత్రికా రచయితలు ఈ సభకు వచ్చారు. సనత్ నగర్ సాంస్కృతిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఈరంకి సీతారామయ్యమరుసటిరోజు కళాభవన్‌లో శ్రీ ఉపాధ్యాయకు సన్మానం చేశారు. ఈ సభకు నృత్య అకాడెమీ అధ్యక్షుల శ్రీ నటరాజ రామకృష్ణ అధ్యక్షత వహించారు. సంగీత, నాటక, నృత్యం అకాడెమీల పలువురు ప్రముఖులు ఈ సన్మాన సభకు హాజరయ్యారు.



మండపేట 'కళా భారతి' వారు నిర్వహించిన కార్యక్రమాల్లో నృత్య కళానికేతన్ వారు కూచిపూడి, జానపద భరతనాట్యములను ప్రదర్శించిన సందర్భంగా కుమారి పుష్పమరాజు శేష విజయలక్ష్మి 'బాలగోపాల తరంగం' అభినయిస్తున్న దృశ్యం.

ప్లాస్టిక్ తెలుగు అక్షరాలు :

అక్షరం అంటే కరిగిపోనిది, నశించనిది అని అర్థం. ఈ పదాన్ని సార్థకంచేశారు యువమిత్రులు, జయలక్ష్మి ప్లాస్టిక్స్ (ఫలక్‌నుమా) యజమాని, యువమిత్రుడు శ్రీ కాళ్ళకూరి సత్యనారాయణ మూర్తి. ఈయన తెలుగు వర్ణమాలను 150 అక్షరాలకు కుదించి లోడెన్సిటీ పాలిథీన్ ప్లాస్టిక్‌లో తయారు చేశారు.

ఈ అక్షరాలను నరసాపురం ఎల్లూరు ఎలిమెంటరీ స్కూలుఉపాధ్యాయిని శ్రీమతి అరుణశ్రీ సిద్ధపరిచారు. వాటి దిమ్మలను సుప్రసిద్ధ లిపి నిర్మాణ నిపుణులు శ్రీ మద్దాలి రాఘవరామచంద్రరావు పోతపోశారు. ఆ దిమ్మల సహాయంతో ఏ రంగులో కావలిస్తే ఆ రంగులో చేసుకోవచ్చు. నేడు తెలుగు అధికార భాష అయింది గనక ప్రభుత్వ కార్యాలయాలలో ఈ అక్షరాల ఉపయోగం చాలి

(64 వ పేజీ చూడండి)

ఒక మనిషి కథ



అడ్డదిడ్డమైన తమ కుటుంబ పరిస్థితుల్ని చక్కదిద్దాలనుకునే
గృహిణులు, చక్కదిద్దుకోవాలనుకునే పురుషపుంగవులు
ఈ సీరియల్ నవలను తప్పక చదివి తీరుతారు!

శ్రీమతి శివశంకరిగారి
శివానందలహరి

కళ్లు మూసుకున్నాడు త్యాగరాజు. గొంతు తడి పూర్తిగా ఎండిపోయింది. నాలిక గుడ్డపీలికలాగా మడతపడిపోతోంది. తల లోపల వడ్రంగిపిట్ట కూచుని, ఆగకుండా ముక్కుతో పొడుస్తున్న బాధ.

రెండు చెవుల్లోనూ పక్షులు రెక్కలు ఆడిస్తున్నట్టు టపటప శబ్దం.

ఇంకా ఎన్ని గంటలసేపు ఈ అవస్థ పడాలి?

తల కదల్చకుండా, కళ్ళు ఎత్తి యిటూ అటూ దృష్టి సారించాడు. తనని ఎవరూ గమనించటంలేదు. ఆ చుట్టుపక్కల ఎవరూ లేరన్న ధైర్యంతో కుడిచేతిని నెమ్మదిగా ముందుకు చాచి, అరిచేతి వేళను పరిశీలిస్తున్నాడు. చాచిన వేళ్ళు గజ గజ కంపించిపోతున్నాయి. గబుక్కున వేళ్లుమడిచి గుప్పిటని కుర్చీకి-తొడకీ మధ్యగా దాచుకున్నాడు.

ఇంకా ఎన్నిగంటలసేపు ఈ అవస్థ పడాలి?

గప్‌చిప్‌గా మేడమీదికి వెళ్లి ఒక గుక్కెడు విస్కీ పట్టించేసి వెంటనే తిరిగివచ్చేస్తే, ఎవరికి తెలుస్తుంది? ఎవరు కని పెడతారు?

ఒకే ఒక్క పెగ్

ఒక్కటంటే ఒక్క గుక్కే.

ఎండి ఆరుకుపోయిన గొంతు తడుపుకోటానికి - ఒక్కచుక్క.

రెండు చుక్కలు గొంతులోకిపోతే చాలు— ఆ పైన యీ దాహం వుండదు. పిడచ కట్టుకు పోవడమూ వుండదు; వడ్రంగి పిట్ట తలలోకూచుని పొడిచి పొడిచి చంపే బాధా వుండదు.

ఒకే ఒక్క గుక్క.

కుర్చీలోంచిలేచిన త్యాగరాజు నెవరో బలవంతాన అణిచి పెట్టినట్టు మళ్లీ కూచుండిపోయాడు.

జన్మనిచ్చిన తండ్రి — ఆయన శవం ఎదురుగా పడివుండగా — యింతటి తుచ్ఛమైన కోరికా?

ఈ కాసేపు కూడా దాహం ఆపుకోలేని వాడిని—నేను ఎటువంటి మనిషిని? నిజంగా నేను మనిషినా?

రెండు చేతుల్తోనూ - కుర్చీ సీటుని బిగించి పట్టుకుని కూచున్నాడు.

నో-నాట్-నవ్—

ఇంక కాస్సేపట్లో పిన్నీ పిల్లలూ వచ్చేస్తారు. ఆ తరువాత శ్మశానానికివెళ్ళి—తిరిగి వచ్చాక, స్నానం చేశాక, గంగా పిన్నీ అందరూ కిందవున్న సమయంలో— ధైర్యంగా మధ్యలో ఎవరొచ్చి తలుపు కొడతారో అన్న భయం లేకుండా మేడమీద హాయిగా తాగవచ్చు.

తాగుడు గురించి తిరిగి తిరిగి ఆలోచిస్తూ, దాని రుచిని నెమరువేసుకుంటుంటే, ఈ ఊహాలని పై వాళ్ళు పసికడతారేమోనన్న భయంతో చుట్టూ పరిసరాలని ఒక్కసారి గమనించాడు.

వీధి వరండాలో— ఉత్తరాభిముఖంగా నేల మీద పడుకోబెట్టబడివుంది-స్వామినాథయ్య భౌతికకాయం.

కాలి రెండు బొటకనవేళ్ళూ కలిపి కట్టి, అంతకి ముందే తెప్పించిన నిడుపాటి మంచుగడ్డ దేహానికి యిరువైపులా పొడవుగా అమర్చబడి, ఆ మంచుగడ్డల నుంచి కారే నీటి మడుగుమీద గోనెపట్టా, ప్రాణంలేని ఆ శరీరం నుండి దుర్వాసన రాకుండా ధారాళంగా చల్లిన వుడికిలోన్, గుండెల మీద వున్న పూలదండలు

నట్-బట్ నిటాల్

ఈ మనిషి ప్రాణంతో వున్నప్పుడు ఒక గ్లాసెడు వేడి వేడి కాఫీ కలిపి ఇవ్వటానికి కూడా ముఖం మాడ్చుకునే గంగ ఈరోజు ప్రాణంలేని ఈ కట్టెకు వొంగి వొంగి శ్రద్ధగా చేస్తున్న సేవని చూస్తుంటే — దుఃఖాతిశయంతో బిగిసిన, ఆతని పెదిమిల వెనుక నుంచి, చిన్న నవ్వు తొంగి చూడటానికి ప్రయత్నిస్తోంది.

నవ్వా? ఈ సమయంలోనా?

ఛ. అసందర్భమైన ఆలోచన.

జన్మనిచ్చిన తండ్రి వసారాలో వుత్తర దిశగా తల పెట్టుకుని — విగతజీవియై పడివుండగా కొడుకుకి నవ్వు రావడం సబబా? అలా ఎవరికైనా నవ్వు వొస్తుందా?

నవ్వాలి అనిపిస్తోందే! అలాంటప్పుడు ఎవరైనా ఏంచేస్తారు!

దృష్టిని తండ్రి శవం మీంచి — వీధి వైపుగా మళ్ళించాడు.

బ్రాహ్మణులు ... ... పనువు వచ్చిన వెదురుబొంగులు ...కొబ్బరిఆకులు ... ఇంకా ఏవేవో సామాన్లు. అపక్కనే మల్లుని అందరి మీదా అజమాయిషీచేస్తూ, పెద్ద బాధ్యత వున్నట్టు పనులుచేయిస్తున్న గంగ తండ్రి శేషయ్య.

ఎత్తుగా, కుండబోర్లించినట్టుగా కిందికి జారివున్న పెద్ద బొజ్జ వేసుకుని, ఈ బాధ్యతంతా తనదే అన్నట్టు అందరిచేతా పనులు చేయిస్తున్న మామగార్ని చూస్తుంటే — త్యాగు మనసులోని కోపం భుగభుగమని పొగలుకక్కుతూ, నిప్పులా రాజుకుంటున్నది.

కొత్త సీరియల్ ప్రారంభం

Advt

ఈ మనిషి వల్లనే ఇన్ని అనర్థాలు జరిగాయి.

ఏమీ తెలియని గంగకి తిరి ఎక్కించి అందరి పైకీ వుసి కొలిపిన మనిషి యితను కాదా ?

నిన్నటిదాకా శుభ్రంగా అన్ని పనులూ చేసుకుంటూ పూర్లో తిరిగిన మనిషి యీనాడు ప్రాణంపోయి పడివున్నాడంటే అందుకు అసలు కారణం ఈ వ్యక్తే.

ఏమీలేని అతిచిన్న విషయానికి యీ తండ్రీ కూతుళ్ళు యిద్దరూ కలిసి గొడవచేసి, చివరికి మనిషి ప్రాణంపోయాక, పెద్ద గొప్పగా ఏడుపు మొహం పెట్టుకు పనులు చేయిస్తున్నారు. అది నిజమైన దుఃఖం కాదు – అంతా నటన

తొడకిందనున్న చేతివేళ్ళు వణకటం ఆరంభించాయి. వాటి వణుకు బయటకి కనిపించకుండా త్యాగూ రెండుకాళ్ళని బలంగా అదిమి పెట్టి కూమన్నాడు.

మళ్ళీ గొంతు ఆర్చుకుపోవటం ప్రారంభమయింది ఊపిరి పీల్చటానికి కూడా కష్టంగా వుంది గుటక పడటం లేదు. బలవంతాన నోట్లోకి వుమ్మితెచ్చుకుని మింగేందుకు ప్రయత్నిస్తున్నాడు.

ఊహూ, లాభంలేదు. నోట్లో ఎక్కడా తడిలేదు.

ఎవరికైనా వినిపిస్తుందేమోనన్నంత బిగ్గరగా తన చెవుల్లో హోరు.

ఒకే ఒక పెగ్.

ఒక్క చుక్క.

ఒక్క గుక్క. అంతే దట్సాల్.

ఇక భరించ సాధ్యం కాదనుకుని, త్యాగు కుర్చీలోంచి లేచాడు పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ, మేడమెట్లు రెండేసి చొప్పున దాటుకుని, పరుగులాంటి నడకతో మేడ మీదకు చేరుకుని, తన గదికి అనుకున్న బాత్‌రూమ్ లోపలికి వెళ్ళి లోన గడియ వేసుకున్నాడు.

గుండెలు ఎగపీపడుతున్నాయి: ఉచ్ఛ్వాస విశ్వాసాలు గలగల మంటున్నాయి. వూపిరి మిషన్‌శబ్దంలా బయటకొస్తోంది.

టాయిలెట్ ఫ్లష్‌కున్న టాంక్‌మూత తెరవటానికి కూడా వీలుకానంత బలహీనంగా చెయ్యి వణుకుతోంది.

అతి ప్రయత్నం మీద మూత తెరిచాడు. కుడిచెయ్యి టాంకులోకి దూర్చాడు. నీటి పైన తేలుతున్న ఫ్లడ్ బంతికిందుగా, సైఫన్ వంపుకి పక్కగా పడుకోబెట్టివున్న సీసా పైకి తీశాడు.

విపరీతమైన ఆత్రంతో, సీసామూతతీసి, ముక్కుకి ఎదురుగా ఆ సీసా ఎత్తిపట్టుకుని, వూపిరి తీసుకోకుండానే – ఒక్క గుక్కలో తాగాడు.

అమ్మా ...

ఇది ఎంత తీవ్రమైన కోర్కె.

ఇది ఎంత ప్రశాంతమైన హాయి:

పొంగుతున్న పాలు ఒక్క నీటిబొట్టు స్పర్శతో కిందికి అణగారి పోయినట్టుగా, చెవులలోని టప టప శబ్దం, గొంతులోని మంట అన్నీ క్షణంలోకి మాయమైపోయాయి మెదడులోని రక్తనాళాలని ముక్కుతో చీలుస్తున్న ఆ వడ్డంగి పిట్ట రెక్కలు చాచుకుని ఎగిరిపోయింది.

నాలుగైదు గంటలుగా కలగని స్థిమితం, సుఖం– యిప్పుడు దొరికిందిరా బాబూ– అనుకుని రెండు చేతుల్తోనూ సీసా గట్టిగా పట్టుకున్నాడు.

నిల్చుని ఆ ఆనందాన్ని సావకాశంగా అనుభవించటానికి అవకాశం లేకుండానే–తలుపు దడదడబాదుతున్న శబ్దం ఎవరో గది తలుపు తడుతున్నారు.

"ఎవరు" అడిగాడు.

"కన్నా"

"తన కొడుకు కన్నా"

"విశ్వం మామయ్య వచ్చారు. అమ్మ మిమ్మల్ని కిందికి రమ్మంటోంది."

"ఇదిగో వస్తున్నా..."

మరోసారి నోటి నిండుగా సేవించి, సీసా పూర్వంవున్న చోటున నీళ్ళటాంక్‌లోని ఫ్లడ్ బంతి కిందుగా పడుకోబెట్టి శబ్దం అవకుండా నెమ్మదిగా పైమూత మూశాడు.

ఈ బాత్‌రూం టాంకు–ఎన్ని సంవత్సరాలుగా. ఎన్ని రోజులుగా గంగని మోసగించటానికి వుపయోగపడిందో తల్చుకుంటే అతనికి సంతోషం వేసింది–తన ప్రయోజకత్వానికి కాస్త గర్వం కూడా కలిగింది.

గంగకి .వెస్టరన్ స్టయిల్ టాయిలెట్ వుపయోగించటం చేతకాదు–యిష్టంలేదు కూడాను.

"బల్లమీద కూచున్నట్లు నేను కూచోలేను బాబూ... ధూ... నాకివేమీ అక్కర్లేదు బాబూ..."

గంగకి కిందనున్న ఇండియన్–స్టయిల్ టాయిలెట్ మటుకే నచ్చుతుంది మేడ మీద నున్న టాయిలెట్ ఆమె వుపయోగించటం అంటే–అత్తిచెట్టుకు పువ్వులు పూసినంత అపూర్వం.

మొగుడికి తాగుడు అలవాటు బాగాముదిరిపోయిందని బయటపడ్డ తరువాత గంగ, మేడ మీద గదిని– మూల మూలా వెతికింది – ఆఖరికి గోడకున్న మేకు కన్నంలో కూడా సీసాలకోసం వేటాడి పట్టుకుంది. అయినా బాత్‌రూమ్‌లో – యీ స్థలం మటుకు కనుక్కోలేకపోయింది. ఈ టాంక్ గంగ కళ్ళబడకుండా దాక్కుంది.

బాత్‌రూమ్‌లోంచి బయటికి వచ్చేముందు ఒక సిగరెట్ ముట్టించి నాలుగుసార్లు పొగ పీల్చి బయటకి వదిలాడు. కాలుతున్న సిగరెట్ పీక అల్లాగే నేలమీద వదిలాడు. విస్కీ వాసనని యీ సిగరెట్ పొగ కప్పేస్తుందన్న వుద్దేశ్యంతో, నెమ్మదిగా తలుపు తెరిచి బయటకొచ్చాడు.

రూమ్‌లోకి వచ్చాక డ్రస్సింగ్ టేబుల్ ముందు నుల్చుని, సెంటు పూసుకోవాలా ? లేక ఆఫ్టర్‌షేవ్ లోషనా ? ఏది పూసుకోవాలి అని క్షణకాలం యోచించి తండ్రి శవం యింట్లో పడివుండగా యీ రెండూ రాసుకోటం బాగుండదని, వీసగిరి తైలం తీసుకుని రెండుబొట్లు చొక్కా కాలర్ మీద వేసుకు, నుదుటికి కూడా కాస్త పట్టించుకుని, నొసలు రుద్దుకుంటూ కిందికి దిగి వచ్చాడు.

విశ్వం మామయ్య మద్రాసులో తమకు వున్న కొద్దిమంది బంధువుల్లో ఒకడు, మామయ్యకి పక్కగా గంగ నుల్చునివుంది.

హైదరాబాదు నోట్ బుక్

(61 వ పేజీ తరువాయి)

ఉంటుంది. పని వేళలలో బోర్డులు, దుకాణాలలో సరకుల రేట్లు, దినదినానికి మారుతున్న హోటలు తినుబండారాల ధరవరలు మరెన్నిటికో ఈ అక్షరాలు వాడవచ్చు. వాడడం పద్ధతి కూడా చాల సులువు. ఒకపల్లనిక్రపలకకుదగ్గరదగ్గరగా ఒక క్రమంలో చిల్లులు ఉంటాయి. ఈ పలక చుట్టూ అందమైన చట్రం ఉంటుంది. ఈ పలకలను మనకిష్టమయిన కొలతలలో తయారు చేసుకోవచ్చు. ప్లాస్టిక్ అక్షరాల వెనుక ఉన్న పిన్నులను పలక మీది చిల్లులలో అమర్చాలి. అవిపూడిపోవు. ఎప్పటికీ ఆ అక్షరాలే ఉండాలంటే, క్విక్‌ఫిక్స్‌వంటి బంకతో అతికించవచ్చు. మార్పు కావాలంటే అక్కడ వూడదీసి వేరే అక్షరాలు పెట్టవచ్చు.

రాష్ట్రంలో ఇలాటి అక్షరాలు తయారు కావడం ఇదే తొలిసారి. ఈ ప్రథమ ప్రయత్నానికి ఆంధ్ర బ్యాంకువారు ఋణ సహాయం చేశారని, ఆంధ్రపత్రికవారు యంత్ర సహాయం చేశారని శ్రీ సత్యనారాయణమూర్తి కృతజ్ఞతతో తెలిపారు. తెలుగువారు ఈ లఘు పరిశ్రమను ప్రోత్సహిస్తేను తయారు చేసే కన్నడ తమిళ లిపులకు ప్రోత్సాహం లభించగలదని ఆయన విశ్వాసం. ఇది సైన్ బర్డులలో శాంత విప్లవం అంటాను నేను.

ఫిలింనగర్ కాలనీకి శంకుస్థాపన :

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య జూన్ 12వ తేదీన జూబిలీ హిల్స్ ప్రాంతంలో ఫిల్మ్‌నగర్ కాలనీకి శంకుస్థాపన చేస్తూ, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ప్రభుత్వానికి మధ్య సమన్వయం కుదిరినట్లయితే, చలనచిత్రరంగం అభివృద్ధి సాధించగలదన్నారు. ఈ శంకుస్థాపనోత్సవానికి జాతీయ చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. వి. ఎస్. నరసరాజు అధ్యక్షత వహించారు. చలనచిత్రాల సంఖ్య, సినిమాహాలుల సంఖ్య ఎక్కువవుతున్నా, రాష్ట్రానికి ఎలాటి ప్రయోజనమూ కనిపించదని, అంటూ దీనికి కారణమేమిటని ఆయన ప్రశ్నించారు. చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిశీలించి, చలనచిత్ర పరిశ్రమను హైదరాబాదుకుతరలించడానికి అవసరమయిన చర్యలన్నింటినీ తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

గుర్రపుడెక్క మొక్కతో ఆల్బం కాయితం

ఆర్. ఆర్. లేబరేటరీ డైరెక్టర్ డాక్టర్ త్యాగరాజన్ జూన్ 19వ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ హుస్సేన్‌సాగర్ సౌందర్యాన్ని ఖరాబు చేస్తున్న గుర్రపుడెక్క మొక్కలతో ఫోటో ఆల్బంలకు పనికివచ్చే కాయితం తయారుచేయవచ్చునని తమ ప్రయోగశాల కనుగొన్నదని తెలిపారు. ఈ మొక్క చాల మొండిది కనుక ఎప్పటికప్పుడు పీకివేస్తూ వుండాలని, ఈ కార్యక్రమాన్నియుద్ధ ప్రాతిపదికపై జరుపాలని ఆయన సూచించారు.



విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మే నెలలో నృత్యప్రదర్శన ఇచ్చిన జోశ్యుల రామకృష్ణ—రంగపూజ.

ఈ గుర్రపుడెక్క మొక్క బెడద మరో ఎనిమిది దేశాలకు కూడ ఉన్నదన్నారు. ఈ మొక్కలను తినే 'మెకంటి'అనే క్రిమి(?)దాలను గియానా నుండి దిగుమతి చేసుకోవాలన్నారు. అర్థశతాబ్ది క్రింద దేశమంతా నాగజెముడు వ్యాపించినపుడు ఒక తెల్ల పురుగును దిగుమతి చేసుకొని, నాగజెముడును నిర్మూలించారు. అలాగే దీనిని ఏదో కీటకాలతో నిర్మూలింప జేయాలని నా అభిప్రాయం.

ఉపశ్రుతి :

ఆయనకేమి ఆగర్భ శ్రీమంతుడు. ఏమయినా చేయగలరు— అని ఒక సిగిగల వానిని గురించి ఒకరు నాతో అన్నారు. ఆగర్భ శ్రీమంతులు కొందరైతే గర్భస్రావశ్రీమంతులు మరికొందరు— అన్నారు మంత్రులు శ్రీ విడుదవోలు సుందరేశ్వరావు. వారెవరుట ? — అని ప్రశ్నించారు ఇంకొకరువు. పడమంత్రపు సిరి వాళ్ళంతా గర్భస్రావ శ్రీమంతులే — అని వ్యాఖ్యానించారు వాలా సంభాషణ వింటున్న మరొకరు.

— తిరుమల రామచంద్ర

ఉత్తరాలు

[5వ పేజీ తరువాయి]

17.7.81 తో వెలువడిన కల్పనాఅయ్యర్ ముఖచిత్రం ఏమంత ఆకర్షణీయముగా లేదు. ఇంతకు ముందునుంచి ప్రచురితమవుతున్న చిట్టా రెడ్డి సూర్యకుమారి గారి "రాగిజ్వాల" సిరియల్ చాల ఆసక్తికరముగా నున్నది. రచయిత్రి గారికి మా ధన్యవాదములు. ఈ వారం ప్రారంభము అయిన 'నర్సింగ్‌హోం' సీరియల్ కూడ బాగున్నది. సినిమా బొమ్మలు ఆకర్షణీయమైన రంగులతో వేస్తారని ఆశిస్తున్నాము. ఈ వారం ప్రచురించిన "పెనుభూతం" కథ బాగున్నది. కార్టూన్లు కూడ చాల తమాషాగానే ఉన్నాయి. ఎప్పుడు తెలుగు నటులనే ముఖ చిత్రంగా వేస్తున్నారు. కనీసం రెండు మూడైనా హిందీ హీరోలను ముఖ చిత్రంగా వేస్తారని ఆశిస్తున్నాము.

వై. పార్వతి, కె. భానుమతి (పుత్తూరు)

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రిక అభిమాన పాఠకులలో నేను ఒక అభిమానిని. కాని నేను ఇంత వరకు పత్రికకు ఎన్నో ఉత్తరములు వ్రాసినాను. కాని ఒక్క ఉత్తరము కూడ వేసికోలేదు. అందుకు నేనెంతోబాధ పడుతున్నాను. ఈ ఉత్తరమైన వేసుకుంటారని ఆశిస్తున్నాను.

(17.7.81) ఈ వారం ఆంధ్రసచిత్ర వార పత్రిక ముఖ చిత్రం ఏమంత ఆకర్షణీయముగా లేదు. ఈ వారం కథలన్నీబాగున్నాయి. నర్సింగ్‌హోమ్ మొదటే మమ్మల్నెంతో ఆకర్షించినది. రచయితకు మా అభివందనములు.

డి. సరస్వతి (కొత్తగూడెం)

కథలు

అందానికి విలువనిచ్చే ఇంద్రమోహన్, ప్రేమ కన్నా గుణానికి ప్రాధాన్యత నిచ్చే సుందర్ అభిమానం మిన్న—అన్న విషయాన్ని సూటిగా చెప్పిన ఆశాశ్వతం కథ బన్నాకట్టుకుంది. రచయితకు ధన్యవాదాలు.

వంశీ, పారిజాతం, జయశ్రీ (శాళహస్తి)

★ వారఫలం ★

7-8 1981 శుక్రవారం మొదలు 13 8 1981 గురువారం వరకు

మేషం: గ్రహచారంలో మార్పులున్నాయి. అన్నివిధాలా అనుకూల దాయకమే. రాబడి విషయంలో కొందరకు, రాజకీయంగా కొందరకు, క్రీడావనిలో కొందరకు, కళాసాహిత్య రంగఖ్యాతి కొందరకు అనుకూల దాయకం. స్త్రీలకు: కళాసాహిత్య రంగాలలో, ధనలబ్ధికి అనుకూలత చేకూరే వారం.

వృషభం: దైనందిన కార్యాలలో అనుకూలత గలదు ద్రవ్యాదాయమున్నది. ఒకానొక భూసమస్య విషయంలో పరిష్కార మార్గమున్నది. బంధుమిత్రులను కలిసికోవటం, శుభకార్య ప్రస్తావన లుండటం గమనింపదగిన అంశం. స్త్రీలకు: సాహిత్య రంగంలో అవకాశమున్నది. ఉన్నత విద్యకు అనుకూలత గల వారం

మిథునం: ఉన్నత విద్యాభ్యాసానికి చాలమందికి అవకాశం గలదు. ఉన్నతోద్యోగాలకు కొందరి ప్రయత్నాలు సాగుతాయి. అవసరమైన విషయాలకు పోకుంటే, ఆదాయానికి లోపం లేదు. బాగా శ్రమిస్తారు. ఆరోగ్యం కూడా బాగుంటుంది. స్త్రీలకు: ఉద్యోగావకాశాలు, నూతన విషయాలు తెలిసికోవటం కూడా జరిగే వారమే.

కర్కాటకం: ఇంట శుభకార్య ప్రయత్నాలుంటాయి. చాలమంది దూరప్రాంతాలకు పోయే ప్రయత్నాలు సాగిరాగలవు. వెనుక ముందులాలోచించి చేసిన పనులకు ఏ విధమైన ఇబ్బంది రాదు. వస్తు వాహనాలు కొనే ప్రయత్నం చాలమంది చేయగలరు. స్త్రీలకు: ఉద్యోగంలో వృద్ధి, వృత్తిలో అభివృద్ధి, పెద్దలతో మైత్రి సంభవించేవారం.

సింహం: సులభంగా జరుగుతాయనుకొన్న పనులు చాల విలంబనం కావటం వార లక్షణం. వస్తువులు పోగొట్టుకోవటం, వాహన ప్రమాదం సంభవించటం ఈ వారంలో చెప్పదగిన విశేషం. ఎంత జాగ్రత్తగా ఉంటే అంతమంచిది. కొందరకు బదిలీలు సంభవించవచ్చు. స్త్రీలకు: శ్రద్ధాసక్తులతో కళాసాహిత్య రంగాలలో ఆదాయం, పత్రికా ప్రకటనలో ఆదాయం సంభవం.

కన్య: ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. అయినదానికి కానిదానికి ఇబ్బంది పడకండి బంధుత్వవిరోధం సంభవించేవారం. కుటుంబ కలహాలకు దారి తీసే సమయం. క్రొత్త చోట ఇబ్బందిపడటం కూడా గమనింపదగిన అంశమే. స్త్రీలకు: నూతన విషయాలు తెలిసికోవటం, కొందరకు ట్రాన్స్ఫరు రావటం కూడా సంభవమే.

తుల: రాశికి వ్యయంలో ఉన్న గ్రహాలు, ధనరాకడకు అడ్డుతగలటం, అధికాదాయానికి ఎన్నో విధాల ఇబ్బంది పెట్టటం, అనవసరంగా అధిక వ్యయం చేయుటకు దోహదం చేయగలవు. క్రయవిక్రయాలలో ఎన్నో ఇబ్బందులుండటం గమనింపదగిన అంశాలు. స్త్రీలకు: ఇబ్బందికరమైన వారమే.

వృశ్చికం: ధనాదాయమున్నది. క్రయ విక్రయాలలో లాభించే వారం. భూసంబంధమైన చిక్కులు నివృత్తి కాగలవు. సాహిత్య కళారంగాలలో అవకాశాలు చిక్కే అవకాశం కూడా ఉంటుంది. ఉద్యోగంలో ఉన్నత స్థితినందు కోవటం కొందర విషయంలో చెప్పవచ్చు. స్త్రీలకు: ఉద్యోగలాభం, ధనాదాయమున్నది. ఆరోగ్యలోపం లేదు.

ధనుస్సు: చుట్టపక్కాలవలన అధిక్య వ్యయం చేయనున్నారు. అనవసరమైన ఖర్చు కూడా చేయనున్నారు. ఉద్యోగంలో మార్పులు కూడా కొందర విషయంలో చెప్పవచ్చు. ఉత్తరాలమూలాన పలు విషయాలు తెలిసికోగలరు ఆరోగ్యం బాగున్న కారణాన విజృంభించి పనులు నెరవేర్చుకోవాలి. స్త్రీలకు: సుఖశాంతులుండ గలవు.


మకరం: ఉత్తర ప్రత్యుత్తరాల మూలాన అనేక విషయాలు తెలిసికొనే అవకాశముంటుంది. బంధుత్వ విరోధానికి, మిత్రులతో ఘర్షణ ప్రాప్తించుటకు దోహదం చేయగలవారం. ప్రయాసతో ఒకానొక కార్యాన్ని సుకరంగా నెరవేర్చుకోగలరు. స్త్రీలకు: సుఖ శాంతులుండటం, దూరప్రాంతానికి పోయే ప్రయత్నాలు చేయుటం, ఇత్యాది సత్ఫలితాలుంటాయి.

కుంభం: చిత్ర రంగ ప్రావీణ్యత చాలమంది విషయంలో అతిశయించ గలదని చెప్పవచ్చు. ఉత్తరాల మూలాన అనేక విషయాలు తెలిసి కొనే అవకాశమున్నది. అవకాశాలు జారిపోవటానికి కూడా గ్రహస్థితి దోహదం చేయగలదు. స్త్రీలకు: బంధువులతో చేరటం, మిత్రసమాగమం, పలువిషయాలు తెలిసికోవటానికి అవకాశం గల వారం.

మీనం: పరుల ఆగ్రహానికి గురికాకండి. మాటల్లో పొరపందులొచ్చే మార్గమున్నది. మీ వస్తువులను, వాహనాన్ని భద్రపరచుకోవటం ఎంతైనా న్యాయం. రోడ్డు ప్రమాదం ఏదైనా సంభవించవచ్చు. జాగరూకత వహించాల్సిన సమయం. స్త్రీలకు: విద్యార్థులకు ఉన్నత విద్యార్జనకు సదవకాశములుండగలవు. చుట్టుప్రక్కల వారితో, పరిచితులతో గొడవలు రాకుండా చూచుకోవాలి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



ఎదురు తిరిగిన గురి..!
సాక్షాత్తు అతని చెల్లెలు ఆమె! ఆమెకు
తుపాకీ పేల్చటం, గురి చూడటం అన్నీ
నేర్పింది అతనే! అలాంటిది ఆ తుపాకీని
ఆమె అతనికే ఎందువల్ల గురి పెట్టింది?
తనను అమితంగా ద్వేషించే ఆ చెల్లెల్నే
అతను ప్రేయసిగా ఎలా భావించ గలిగాడు?
ఆ తర్వాత ఆ చెల్లెలే అతని భార్యగా
మారటం ఎలా సంభవం అయింది?
ఆశ్చర్యకరమైన ఈ అంశాల్ని అద్భుతంగా
వర్ణించే గుల్షన్ నందా నవల "మరమనిషి"
ఆగస్టు నెల 'చతుర'తో మిమ్మల్ని విస్మయ
పరుస్తుంది.
నవలతో పాటు అదనంగా
అద్భుత 'చతుర ప్రపంచం'
నవ్వించి కవ్వించే చతుర
'మినీ కతలు' రంగుల ఆఫ్‌సెట్
ముద్రణలో కనువిందైన
చిత్రాలు 'చతుర' ప్రత్యేకతలు
నవ నవలా వేదిక
చతుర
132 పేజీలు-
రెండు రూపాయలే

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA